RNI No.TELTEL/2005/16755




Telugu Daily తెలుగు దినపత్రిక
Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake
Printing of
Daily News Papers



20.04.2024 శనివారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:19 | సంచిక:273

## బిఆర్ఎస్ లో ముగ్గురు, బజెపిలో ఇద్దరు మాత్రమే లీడర్లు

### కెసిఆర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి



హైదరాబాద్ ఏప్రిల్ 19 బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ తమతో 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారని చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి స్పందించారు. కెసిఆర్ బయటకు వస్తే మా అస్త్రాలు మేం బయటికి తీస్తామని జగ్గారెడ్డి అన్నారు. కెసిఆర్ ఏం చేసినా ఈ ప్రభుత్వానికి ఏమీ కాదన్నారు. బిఆర్ఎస్ లో ముగ్గురు, బజెపిలో ఇద్దరు మాత్రమే లీడర్లని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో లీడర్లకు కొదవ లేదన్నారు. బిజెపి గ్రాఫ్ పడిపోవడంతో ప్రధాని మోడీ, అమిత్ షాకు నిద్ర వస్తలేదన్నారు జగ్గారెడ్డి. కెసిఆర్ మాటలకు ఆగస్టులో సమాధానం చెప్తామని వెల్లడించారు. ఎవరి ఎమ్మెల్యేలు ఎవరితో టచ్ లో ఉన్నారో త్వరలో తెలుస్తోందన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి మరో షాక్... కాంగ్రెస్‌లో చేరుతున్న ఎంఎల్ఎ ప్రకాశ్ గౌడ్



హైదరాబాద్ ఏప్రిల్ 19 పార్లమెంట్ ఎన్నికల ముందు బిఆర్ఎస్ పార్టీకి దెబ్బ మీద దెబ్బలు తగులుతున్నాయి. బిఆర్ఎస్ పార్టీని వరసగా ఎంఎల్ఎలు, ఎంపిలు వీడుతున్నారు. తాజాగా బిఆర్ఎస్ పార్టీ చెందిన రాజేంద్రనగర్ ఎంఎల్ఎ ప్రకాశ్ గౌడ్ కాంగ్రెస్‌లో చేరుతున్నారు. శు క్రవారం తన అనుచరులతో కలిసి సిఎం రేవంత్ రెడ్డిని ప్రకాశ్ గౌడ్ కలిశారు. కాంగ్రెస్ పార్టీలో చేరుతానని సిఎంకు ఆయన తెలిపారు. రేవంత్ రెడ్డి సమక్షంలో తన అనుచరులతో అతి త్వరలో ఆయన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నారు. ఇప్పటికే బిఆర్ఎస్‌కు చెందిన ఎంఎల్ఎలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకటరావు కాంగ్రెస్ చేరిన విషయం తెలిసిందే. అనేక మంది ఎంపిలు, బిఆర్ఎస్ ముఖ్య నేతలు బిఆర్ఎస్ వీడి కాంగ్రెస్‌లో చేరిన విషయం విధితమే.

## ఆ ఏడు వేలకోట్లు ఎవరి అకౌంట్‌లోకి వెళ్లాయి

### బిఆర్ఎస్ చేసిన అప్పులకు వడ్డీలు కడుతున్నాం

### మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ను ప్రశ్నించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



హైదరాబాద్ ఏప్రిల్ 19 కరెంట్ కోతలంటూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మండిపడ్డారు. శు క్రవారం మీడియాతో మాట్లాడుతూ రైతు బంధు కోసం ఏడు వేల కోట్లు రెడీగా ఉంచామని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అబద్ధం చెప్పారని, ఆ ఏడు వేలకోట్లు ఎవరి అకౌంట్‌లోకి వెళ్లాయని భట్టి ప్రశ్నించారు. బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై అన్ని అబద్ధాలే చెప్పారని, ప్రస్తుతం బిఆర్ఎస్ చేసిన అప్పులకు వడ్డీలు కడుతున్నామని పేర్కొన్నారు. రైతులలో 93 శాతం మందికి రూ. 5500 కోట్లు రైతు బంధు విడుదల చేశామని భట్టి ప్రకటించారు. మహాలక్ష్మి స్కీం ద్వారా మహిళలకు ఫ్రీజర్నీ కల్పించామని, ఇప్పటికే ఫ్రీ టికెట్ల కింద ఆర్‌టిసి సంస్థకు రూ.1020 కోట్లు ఇచ్చామని, మధ్యాహ్న భోజనానికి మహిళా సంఘాలకు నిధులిచ్చామని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రతిపక్షాలకు భట్టి సవాల్ విసిరారు. ధనిక రాష్ట్రంలో కొందరే లాభపడ్డారని, ధనిఖ రాష్ట్రంలో ఏడు లక్షల కోట్లు అప్పులు ఎందుకు చేశారని ప్రశ్నించారు. కాంగ్రెస్ రాగానే కరువు వచ్చిందని బిఆర్ఎస్సోళ్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అధికారంలోకి రాగానే శ్వేతపత్రాల ద్వారా వాస్తవాలు వివరించామన్నారు.

## కంటోన్మెంట్ లో భారాస ప్రచారం

సికింద్రాబాద్.. కంటోన్మెంట్ ఉపఎన్నిక నేపథ్యంలో భారాసా ప్రచారాన్ని వేగవంతం చేసింది. కంటోన్మెంట్ నియోజకవర్గంలోని ఒకటి,రెండు వార్డులలోని పలు బస్తీలలో బారాసా అభ్యర్థి నివేదిత ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తూ భారాసా కు ఓటు వేయాల్సిన ఆవశ్యకత గురించి తెలియచేశారు. గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు కంటోన్మెంట్ నియోజకవర్గంలో గత కొన్ని సంవత్సరాలుగా సాయన్న ఆధ్వర్యంలో పేద మధ్యతరగతి ప్రజలకు జరిగిన లబ్ధి చేకూరిందన్నారు.

## అసదుద్దిన్ ఓవైసీ నామినేషన్ దాఖలు

హైదరాబాద్ సిట్టింగ్ ఎంపి అసదుద్దిన్ ఓవైసీ శుక్రవారం ఎంఐఎం అభ్యర్దిగా నామినేషన్ వేసారు. హైదరాబాద్ పాతబస్తీలోని మక్కా మసీదు నుండి ర్యాలీగా బయలుదేరి లక్డికాపూల్ లోని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసారు.

# ప్రజలతో మమేకం కావాలి

**కాంగ్రెస్ మోసాన్ని ఎండగట్టండి**

**నేనున్నా భయం వద్దు**

**కార్యకర్తలకు అండగా ఉంటా**

**తెలంగాణా ప్రయోజనాల కోసం గొంత్తెత్తి పోరాడుతా**

**నామ గెలుపు చరిత్రలో నిలిచిపోతుంది పువ్వాడ**

**నామ అద్భుతమైన మెజార్టీతో గెలుస్తారు పువ్వాడ**

**మార్పును అందిపుచ్చుకోవాలి తాతా మధు**

**నామ అజాత శత్రువు**

**ఖమ్మంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధు**







ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 19 (ప్రజాబలం) ఖమ్మం అధికారంలో లేమని అధైర్యపడొద్దు...నేను ఎవరికీ భయపడను.. నన్ను మంచి మెజార్టీతో గెలిపించండి...మీకు అన్ని విధాలా అండగా ఉంటా..ఎంతటి కష్టాన్నైనా ఎదుర్కొంటానని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పార్టీ కార్యకర్తలకు భరోసా కల్పించారు. ఖమ్మంలోని పార్టీ జిల్లా కార్యలయంలో శు క్రవారం పార్టీ పట్టణ అధ్యక్షుడు పగడాల నాగరాజు అధ్యక్షతన జరిగిన పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో నామ మాట్లాడారు. మంచి మెజార్టీతో గెలిపించి, పార్లమెంట్ పంపిస్తే తెలంగాణా ప్రయోజనాలు కోసం జిల్లా వాణిని గొంతెత్తి మరింత బలంగా వినిపిస్తానని అన్నారు .గతం లో మంచి మెజార్టీతో గెలిపించారని, ఏమిచ్చినా వారి రుణం తీర్చుకోలేనని అన్నారు. కార్యకర్తల కష్టం వల్లనే మాకీ పదవులు అన్నారు. ప్రతి ఓటరును ఇంటింటికి వెళ్లి కలిసి కేసీఆర్ పాలనలో జరిగిన అద్భుత ప్రగతిని వివరించి, ప్రజలతో మమేకం కావాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రతి వాగ్దానం వెనుక మోసం దాగి వుందని ప్రజలు గ్రహించారని, కసితో ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. ప్రజలకు వాస్తవాలు చెప్పి, అబద్ధపు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఎంపీ గా పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ ప్రయోజనాలు కోసం, ప్రాజెక్టులు, నిధులు, హక్కులు,రైతులు, బడుగు, బలహీన వర్గాల వారి కోసం మాట్లాడడం జరిగిందని చెప్పారు.అడ్డగోలుగా కృష్ణా నదీ నీటి ఒప్పందాలు చేసుకోవడం వల్ల రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతిన్నాయని, నీటి సమస్యకు రాష్ట్ర ప్రభుత్వమే కారణమన్నారు. తెలంగాణా ప్రయోజనాలు కాపాడాలంటే బీఆర్ఎస్ ఎంపీ లు గెలవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా నామ , పువ్వాడకు కేక్ తినిపించి, జన్మ దిన శుభాకాంక్షలు తెలిపి, శాలువా తో సన్మానించారుమాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ నామ గెలుపు చరిత్రాత్మక%శీ% అవుతుందని అన్నారు.నామ గెలుపు బీఆర్ఎస్ శిఖ లో మరో కల్కితరాయిగా మిగిలిపో తుందని అన్నారు. ప్రతి సారి నామకు ఖమ్మం నియోజకవర్గం నుంచి మంచి మెజార్టీనే వస్తుందని, ఈసారి కూడా గతాన్ని మించిన అద్భుతమైన మెజార్టీ వస్తుందని స్పష్టం చేశారు. కేసీఆర్ వాదాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసికెళ్లాలని తెలిపారు. పోరాట పటిమతో పని చేసి, నామను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇప్పుడు కష్టపడి పని చేసే వారికి భవిష్యత్ లో తప్పనిసరిగా అవకాశాలుంటాయని చెప్పారు

పార్టీ జిల్లా అధ్యక్షులు , ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ కాంగ్రెస్ మోసం నేపథ్యంలో ప్రజల్లో వచ్చిన మార్పు ను అందిపుచ్చుకుని విజయం వైపు పయనించాలని అన్నారు ప్రజలతో మమేకమై నామ గెలుపునకు కష్ట పడి పని చేయాలన్నారు. నామ అజాత శత్రువు అని అన్నారు. జిల్లాలో ని జాతీయ రహదారుల వెనుక నామ ఉన్నారని చెప్పారు. రైతుకు బాసటగా నిలిచి, కేంద్రం పై పోరాడి రైతు వ్యతిరేక నల్ల చట్టాలు వెనక్కి తీసుకొనేలా పోరాడారని తెలిపారు. మనం గెలవాలంటే నిత్యం ప్రజల్లోనే ఉండాలని , అప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని అన్నారు. రాష్ట్రంలో ఖమ్మం తో సహా 8 పార్లమెంట్ స్థానాలు గెలవబోతున్నట్లు సర్వేలు వెల్లడించాయని మధు చెప్పారు.ఈ సందర్భంగా నామను, పువ్వాడ అజయ్ కుమార్ ను సన్మానించారు ఈ సమావేశంలో మేయర్ నీరజ, కూరాకుల నాగభూషణం,తాళ్లూరి జీవన్, బచ్చు విజయ కుమార్, వీరూ నాయక్, మెంతుల శ్రీశైలం, బొమ్మెర రామ్మూర్తి, దోకుపర్తి సుబ్బారావు, మైనార్టీ నాయకులు తాజుద్దీన్, మక్బూల్, కర్నాటి కృష్ణ,వివిధ డివిజన్ల కార్పొరేటర్లు , నాయకులు, రఘునాధపాలెం మండల నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్ష, కార్యదర్సులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాబలం

20.04.2024 శనివారం


## విద్వేష ప్రసంగాలు

పదేళ్ళ పాటు కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ.. తాను ప్రజలకు చేసిన మేలు ఇదీ అని ఘనంగా చెప్పుకోలేకపోతోంది. అందుకనే మతాన్ని, దానికి సంబంధించిన ఉద్వేగ అంశాలను ఈ సార్వత్రిక ఎన్నికల్లో వాడుకోవటానికి బరి తెగిస్తోంది! ఈ ధోరణి మన రాజ్యాంగ స్ఫూర్తికి, ఎన్నికల నిబంధనావళికి, సుప్రీంకోర్టు మార్గదర్శకాలకూ పూర్తి విరుద్ధం. ఎన్నికల సమరాంగణంలో నిలబడి, ప్రజల మద్దతును ఆశిస్తున్న వేళ.. తాము గత ఎన్నికల్లో చెప్పిందేమిటో, పదేళ్ల పాలనలో చేసిందేమిటో వివరంగా చెప్పుకొని, తీర్పును కోరటం అధికార పక్షం నాగరిక లక్షణం. కానీ, బిజెపి ఏ ఎన్నికల్లోనూ ఈ తరహా ప్రజాస్వామిక తీరును ప్రదర్శించలేదు. ఎందుకంటే- ఆ పార్టీ చేసిన వాగ్దానాలకు, చేపట్టిన చర్యలకూ అసలు పొంతన కుదరదు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలూ, 2022 నాటికే రైతులకు రెట్టింపు ఆదాయం వంటి ఎన్నో వాగ్దానాలు ఏమాత్రమూ ఆచరణకు నోచుకోలేదు. పైగా ఆ లక్ష్యాలకు విరుద్ధమైన విధానాలను అవలంబించటంతో పరిస్థితి మరింత దారుణంగా దిగజారిపోయింది. పదేళ్ల ముందుకన్నా ఇప్పుడు నిరుద్యోగం పెచ్చు పెరిగింది. ప్రోత్సాహకాలకు మంగళం పాడి, నల్ల చట్టాలను రంగంలోకి తేవడంతో వ్యవసాయరంగం ఉన్న కొద్దిపాటి భరోసాను కూడా కోల్పోయింది. పెద్ద నోట్ల రద్దు, జిఎస్టీ విధింపూ వంటి చర్యలూ కోట్లాది మంది ప్రజల జీవన స్థితిగతులను దెబ్బ తీశాయి తప్ప, ఇసుమంతైనా ఉద్ధరించింది లేదు.

ఈ నేపథ్యంలో పదేళ్ల మోడీ ప్రభుత్వం చెప్పుకోవటానికి ఏ ఘనతా లేక, ప్రతిపక్షాల విమర్శలకు సమాధానం చెప్పలేక, ఎప్పటివలె ఎన్నికల్లోకి మతాన్ని లాక్కొస్తోంది. కనీస వివేచన, విచక్షణ లేకుండా అవాకులూ చెవాకులతో ప్రచారానికి దిగుతోంది. ”మతమనేది వ్యక్తిగతం. దానిని వీధుల్లోకి, విమర్శల్లోకి తీసుకురాకండి.” అని దేశ సర్వోన్నత న్యాయస్థానం గతంలో గట్టిగా నిర్దేశించినాబీ ఎన్నికల నిబంధనావళిలో స్పష్టంగా రాసుకున్నా బిజెపికి పట్టడం లేదు. సామరస్యాన్ని, సంయమనాన్ని పాటించాల్సిన ప్రధాని స్థాయి వ్యక్తి విద్వేష ప్రచారానికి ఆరంభం పలకటం మరింత దారుణం. మోడీ ఏ ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నా- రాముడిని రాజకీయ దినుసుగా వాడబూనటం గర్హనీయం. రాముడికి ఆలయం కట్టనీయకుండా కాంగ్రెస్, ఆర్జేడీ అడ్డుకున్నాయంటూ బీహారులో ఏప్రిల్ 7న జరిగిన సభలో అసత్యాలు వల్లించారు. అయోధ్య రామాలయంలో ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరైన తమ పార్టీ సభ్యులను కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలు బహిష్కరించాయంటూ ఉత్తర ప్రదేశ్ సభలో పచ్చి అబద్ధాలు వండి వార్చారు. ఆ పార్టీలు రాముడిని అవమానించాయంటూ ప్రజలను రెచ్చగొట్టే విద్వేష ప్రసంగం చేశారు. అనేక రాష్ట్రాల్లో మోడీ ఈ పద్ధతిలోనే ప్రచారం సాగించటం తీవ్ర అభ్యంతరకరం. ప్రజల దైనందిన సమస్యలను పక్కనపెట్టి, సెంటిమెంట్లతో మద్దతు కూడగట్టాలనుకోవడం క్షమార్హం కాని మోసకారితనం.

మోడీ దురుద్దేశపూర్వకంగా ఈ రెచ్చగొట్టుడు ధోరణిని కొనసాగిస్తున్నా ఎన్నికల సంఘం ఇప్పటివరకూ ఎలాంటి చర్యా తీసుకోలేదు. ఎన్నికల నియమావళిని గమనించినా, భారత శిక్షాస్మృతిని చూసినా మత సంబంధమైన అంశాలతో విద్వేష ప్రసంగాలు చేయటం శిక్షార్హమైన నేరం. పదే పదే ఎన్నికల కోడ్‌ని ఉల్లంఘిస్తున్న మోడీపై చర్యలు తీసుకోవాలని ప్రతిపక్ష పార్టీలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినా, ఇంతవరకూ అధికారుల నుంచి తగిన స్పందన లేదు. 2019 ఎన్నికల సమయంలోనూ మోడీ, కాషాయ పరివారపు విద్వేష ప్రచారంపై సిపిఎం ఫిర్యాదు చేసినా ఏ చర్యలూ తీసుకోలేదు. అప్పటి కమిషన్ ముగ్గురు సభ్యుల్లో ఒకరు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని అభిప్రాయపడ్డా, మిగతా ఇద్దరూ అధికార పక్షానికి దాసోహమైనట్టు తరువాతి కాలంలో వార్తలొచ్చాయి. పార్టీలకతీతంగా పనిచేయాల్సిన ఎన్నికల కమిషన్ అధికార పక్షానికి అనుకూలంగా వ్యవహరిస్తే అది ప్రజాస్వామ్యానికి తీవ్ర విఘాతం కలిగిస్తుంది. ప్రస్తుత కమిషన్ అధికారానికి దాసోహమవుతుందా? లేక ప్రజాస్వామ్యానికి పహారాగా నిలుస్తుందా? అన్నది దాని ఆచరణ బట్టే తేలుతుంది.

## కృష్ణా జలాల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వుంది

హుజుర్నగర్. కృష్ణా జలాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మరోసారి తేటతెల్లమైందని మాజీ మంత్రి సూర్యపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ఆరోపించారు. నల్లగొండ, సూర్యపేట జిల్లాల దాహార్తిని తీర్చడంతోపాటు.. ఆపత్కాలంలో విద్యుత్తు అవసరాన్ని తీర్చే “టెయిల్ పాండ్” నుంచి నీటిని పొరుగు రాష్ట్రం అడ్డదారుల్లో ఖాళీ చేస్తే.. ముఖ్యమంత్రి సహా జిల్లా మంత్రులకు సోయి లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకంతో.. నల్లగొండ జిల్లా మరోసారి ఫ్లోరైడ్ రక్కసికి బలయ్యే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. టెయిల్ పాండ్ నీటి చౌర్యానికి సీఎం రేవంత్, జిల్లా మంత్రులదే బాధ్యత వహించాలని జగదీష్ రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు ఎంపీ ఓట్ల కోసం వచ్చినప్పుడు.. కృష్ణా జలాల దోపిడిపై ఎక్కడికి అక్కడే నిలదీయాలంటూ ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. వెంటనే ప్రభుత్వం టెయిల్ పాండ్ విషయంలో స్పందించకపోతే.. ప్రజా ఉద్యమానికి శ్రీకారం చూద్దామని మాజీమంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి హెచ్చరించారు.

## కాంగ్రెస్ గెలుపుకు కార్యకర్తలు కృషి చేయాలి

హుస్నాబాద్ కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో లక్ష ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కార్యకర్తలందరూ కష్టపడి పని చెయ్యాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పోతారం (ఎస్) లోని శుభం గార్డెన్ లో హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డులు త్వరలో రాబోతున్నాయని, వచ్చే ఆగష్టు 15 లోపు తమ ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తుందన్నారు. వచ్చే వానాకాలం పంటకి 500 రూపాయల బోనస్ ఇస్తామన్నారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ నియోజకవర్గ అభివృద్ధికి ఏమైనా చేశాడా, ఏదైనా గ్రామంలో తిరిగాడా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వాళ్ళ పార్టీ నేతలకు కూడా చెయ్ కలుపరని ఎద్దేవా చేశారు. తాను ఎంపీగా అయిదు సంవత్సరాలు ఏం చేశానో, ఎంపీలు గా బండి సంజయ్, వినోద్ కుమార్ ఏం చేశారో చర్చకు సిద్ధమన్నారు. బండి సంజయ్ ఎంపీగా రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ తేలేదని, బిఆర్ఎస్ పార్టీ చేసింది ఏమీ లేదని, బిఆర్ఎస్ కు ఓటు వేసి వృధా చేసుకోకుండా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలన్నారు. కరీంనగర్ ఎంపీ అభ్యర్థి ఎంపిక పార్టీ అధిష్టానం చూసుకుంటుందని, హుస్నాబాద్ నియోజకవర్గంలోని 304 బూతులలో పార్టీ అభ్యర్థికి మెజారిటీ వచ్చేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు.

## టీడీపీలో చేరిన గుంజలపాడు వైసీపీ కార్యకర్తలు

బనగానపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన చేరికల కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ బీసీ జనార్ధన్ రెడ్డి సమక్షంలో, పొట్టిపాటి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ కండువా కప్పుకున్న కోవెలకుంట్ల మండలం, గుంజలపాడు గ్రామానికి చెందిన వెంకట రాముడు, సుబ్బయ్య, తిరుపతి, మాసూం, భాష, టైలర్ రంగడు, పెద్ద పుల్లయ్య, రవి, వెంకీ, చిన్న రంగడు, శ్రీను, రంగడు, రవీంద్ర, నాగేంద్ర, గబ్బర్, నరసింహ తదితర 25 కుటుంబాలు వైస్సార్సీపీ ని వీడి టీడీపీ లో చేరారు.. ఈ సందర్బంగా బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ, త్వరలో రాష్ట్రంలో మన ప్రజా ప్రభుత్వం ఏర్పడబోతుంది, అందరం కలిసి చంద్రబాబు ని ముఖ్యమంత్రిగా చేసుకుందాము అని పిలుపునిచ్చారు. టీడీపీ లో చేరిన ప్రతీ ఒక్కరికి సముచిత స్థానం ఉంటుంది అన్నారు. చేరిన నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు వలెనే రాష్ట్రం మరియు బీసీ జనార్దన్ రెడ్డి వలెనే బనగానపల్లె నియోజకవర్గం అభివృద్ధి చెందుతాయని, మరియు చంద్రబాబు ప్రకటించిన సూపర్ 6 పథకాలతోనే ఆంధ్ర రాష్ట్రానికి నిజమైన సంక్షేమం వస్తుందని వైసీపీ ని వీడి టీడీపీలో చేరడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల టిడిపి నాయకులు గ్రామ టిడిపి శ్రేణులు, బీసీ అభిమానులు పాల్గొన్నారు...

## పవన్ కళ్యాణ్ మాటే మా బాట... పొత్తు ధర్మాన్ని పాటించడమే మా నిర్ణయం...

### కూటమి గెలుపే మా లక్ష్యం.!

### టీడీపీ ఇంచార్జి బి వి జయనాగేశ్వర రెడ్డి

ఎమ్మిగనూరు ఏప్రిల్ 19పట్టణంలో తాలుకా జనసేన పార్టీ సీనియర్ నాయకులు బి సి నాగరాజు, కె దామోదర్ రెడ్డి ల అధ్యక్షతన తాలుకా పరిధిలోని పలు ప్రాంతాల్లో ఉన్న జనసైనికులతో నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్, ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న బి వి జయనాగేశ్వర రెడ్డి ని ఆయన నివాసంలో కలవడం జరిగింది, ఈ సమావేశంలో ఈ మధ్య కాలంలో టిడిపి మరియు జనసేన పార్టీల క్యాడర్ మధ్య చోటు చేసుకున్న భిన్నాభిప్రాయాలు, ఒకే వేదికపై కలిసి నిర్వహించవలసి కార్యక్రమాల పట్ల నెలకొన్న గ్యాప్ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు, నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో కేవలం కొద్ది రోజులులోనే ఎన్నికలు ఉండడంతో ఎటువంటి భిన్నాభిప్రాయాలు, ఇరు పార్టీల కార్యకర్తల మధ్య గ్యాప్ కు చోటు చేసుకుండా సమన్వయ పరచుకుని, అనవసరమైన వ్యాఖ్యలతో వైసిపి/వైచీపి పేటీఎం డాగ్స్ బ్యాచ్ మన జనసేన ఉ టిడిపి ల కూటమి పొత్తు మధ్య పెడుతున్న చిచ్చు లకు తావు ఇవ్వకుండా, వారి మాయ మాటలు నమ్మకుండా ఎన్డీఏ కూటమి లోని భాగస్వాములైన జనసేన, టిడిపి, బిజెపి పార్టీల నాయకులను గెలిపించుకోవాలని పేర్కొనడమైనదని తెలిపారు, ఇకపై కూటమి ధర్మాన్ని సంపూర్ణంగా అమలు చేయాలని నిర్ణయించుకోవడం జరిగిందని తెలిపారు, ఈ సందర్భంగా ఎమ్మిగనూరు లో టిడిపి ఇంచార్జ్, ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న బి వి జయనాగేశ్వర రెడ్డి తప్పకుండా గెలుపించుకునేందుకు తప్పకుండా క్రుషి చేస్తామని ఈ సమావేశంలో పాల్గొన్న జనసేన పార్టీ నాయకులు పేర్కొన్నారు, అలాగే టిడిపి ఇంచార్జ్, ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న బి వి జయనాగేశ్వర రెడ్డి తప్పకుండా నియోజకవర్గంలోని ప్రతి జనసైనికుడి కలుపుకుని ముందుకు సాగుతానని, సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపిన ప్రతి జనసేన కార్యకర్తకు నా భరోసా ఉంటుందని హామీ ఇస్తున్నానని తెలిపారు,ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు తాలుకా సీనియర్ నాయకులు పవర్ స్టార్ రాజు, ఉరుకుందు, జంబన్న, గోనెగండ్ల మండల నాయకులు రవి, నందవరం మండల నాయకులు జాని తదితరులు పాల్గొన్నారు,

## బాలికల గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్

సూర్యాపేట నేరేడుచర్ల మండలం చిల్లపల్లి మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్...నలుగురి పిల్లలకు అస్వస్థత( వాంతులు) నేరేడుచెర్ల ప్రభుత్వ హాస్పిటల్ కి తరలింపు ఉదయం అల్పాహారంలో భాగంగా భాగంగా ఇడ్లీ తీసుకోవడం వల్ల సంజన,ప్రణీత,లావణ్య,వసంత రాశి అనే బాలికలకు వాంతులు కావడం జరిగింది వీరందరూ 5వ తరగతి చదువుతున్న బాలికలు తల్లిదండ్రులు కు సమాచారం ఇవ్వడంతో ఇద్దరు బాలికను తల్లిదండ్రులు వచ్చి ఇంటికి తీసుక వెళ్లడం జరిగింది మిగిలిన బాలికలు నేరేడుచెర్ల ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు బాలికలు చికిత్స నిమిత్తం కొలుకున్నారని డాక్టర్లు తెలిపారు మిగిలిన ఇద్దరను తల్లిదండ్రులు వచ్చి ఇంటికి తీసుకొని వెళ్లడం జరిగింది..

## ఐపిఎల్ టికెట్లను బ్లాక్ అమ్ముతున్న ఇద్దరు సాఫ్ట్వేర్ ఉద్యోగ యువకులు అరెస్టు

హైదరాబాద్ కొండపూర్ ప్రాంతంలో ఐపీఎల్ టికెట్ లను బ్లాక్ లో విక్రైస్తున్నార నే సమాచారం తో ముగ్గురు సాఫ్ట్వేర్ ఉద్యోగులను పోలీసులు అరెస్టు చేసారు. వారి నుండి 15 ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ సన్ రైజర్స్ ఎ/బ రాయల్ ఛాలెంజర్ టిక్కెట్లను స్వాధీనం చేసుకున్నారు వీరు ఒక్కో టిక్కెట్కు ×రూ.10,000/- నుండి రూ.15,000/ - బ్లాక్లో అక్రమంగా విక్రయిస్తున్నారు. నిందితులు ఇస్నాపూర్ కు చెందిన సొంతూరి మధుబాబు, సైనిక్ పూరికి చెందిన మాథ్యూ రోడ్రిక్స్,కొండాపూర్ లో వుంటున్న నిజంతన్ ఎలంగోవన్. మాదాపూర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు

## పిఎంఆర్ గ్రాండ్ హోటల్ లో తనిఖీలు పురుగులు పట్టిన ఆహార పదార్థాలు స్వాధీనం

జగిత్యాల జిల్లా కేంద్రంలోని పిఎంఆర్ గ్రాండ్ హోటల్ లో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ తనిఖీలు జరిపారు. స్టోర్ రూం లో పురుగులతో నిండిన ఉన్న బియ్యం, నువ్వులు, పప్పులు మరియు ఇతర సామాని గుర్తించారు. ఎక్స్పైర్ అయిన ఫుడ్ రా మెటీరియల్స్ వాడుతున్నట్లు గుర్తించారు. తనిఖీ చేసి స్టోర్ రూమ్, కిచెన్ ను సీజ్ చేసారు

## కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్ హెలికాప్టర్ లో తనిఖీలు

హైదరాబాద్ లోకసభ ఎన్నికల ప్రచార నిమిత్తం ఖమ్మం జిల్లాకు వచ్చిన కేంద్ర రక్షణ శాఖామంత్రి రాజ్ నాథ్ సింగ్ ప్రయాణించిన హెలికాప్టర్ ను ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ నేతృత్వంలో తనిఖీలు చేసింది. ఈ సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ వున్నారు.

## ఒంటిమిట్ట శ్రీసీతా రాముల కల్యాణానికి తిరుమల లడ్డూ సిద్ధం






తిరుమలఒంటిమిట్ట శ్రీ సీతా రాముల కల్యాణానికి విచ్చేసే భక్తులకు అందించేందుకు తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాలు సిద్ధమయ్యాయి. తిరుమలలోని శ్రీవారి సేవా సదన్ - 1లో శ్రీవారి సేవకుల సహకారంతో మినీ (25 గ్రాముల) లడ్డూల ప్యాకింగ్‌ను శుక్రవారం నిర్వహించారు.

డెప్యూటీ ఈవో (జనరల్) శివప్రసాద్, పోటు ఏఈవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో దాదాపు 250 మంది మహిళా, పురుష శ్రీవారి సేవకులు 1.20 లక్షల లడ్డూలను 60 వేల జిప్‌లాక్ ప్యాకెట్లలో ఒక్కో ప్యాక్‌లో రెండు లడ్డూలు ఉంచారు. కడపజిల్లా ఒంటిమిట్టలో జరుగుతున్న శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 22వ తేదీ సాయంత్రం 6:30 నుంచి 8:30 గంటల మధ్య అత్యంత వైభవంగా జరిగే రాష్ట్ర పండుగ శ్రీ సీతా రాముల కల్యాణంలో పాల్గొనే భక్తులకు ఈ లడ్డూలను ప్రసాదంగా అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి సేవా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత చదువులకు వెళ్లి మృత్యువాత

హైదరాబాద్, ఏప్రిల్ 19 ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లిన ఇద్దరు తెలుగు విద్యార్థులు అక్కడ ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయారు. స్కాట్లాండ్ లో ఉన్నత చదువుల కోసం వెళ్లిన ఇద్దరు విద్యార్థులు స్నేహితులతో కలిసి ట్రెక్కింగ్ కు వెళ్లారు. అలా చేస్తుండగా ప్రమాదవశాత్తు నీటిలో జారిపడి కొట్టుకుపోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తెలుగు రాష్ట్రాలకు చెందిన జితేంద్రనాథ్ కరుటూరి (26), చాణక్య బొలిశెట్టి (22) స్కాట్లాండ్ లోని డూండీ యూనివర్శిటీలో మాస్టర్స్ చదువుతున్నారు. బుధవారం సాయంత్రం ఇద్దరు స్నేహితులతో కలిసి పెర్త్ షైర్ లోని ‘లిన్ ఆఫ్ తమ్మెల్’కు వెళ్లారు. రెండు నదులు కలిసే ఈ ప్రాంతంలో వీరు ట్రెక్కింగ్ చేస్తుండగా.. ప్రమాదవశాత్తు నీటిలో జారి పడి కొట్టుకుపోయారు. సమాచారం అందుకున్న అక్కడి పోలీసులు, సహాయక సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని గాలింపు చేపట్టారు. అనంతరం కొద్ది దూరంలో వీరి మృతదేహాలను గుర్తించారు. వీరి మృతి విషయంలో ఎలాంటి అనుమానాస్పద పరిస్థితులు లేవని పోలీసులు తెలిపారు.

# ప్రథమ నేపథ్య గాయకుడు ఎమ్మెస్

"శ్రీ హనుమాన్ గురుదేవులు నా యెద పలికిన సీతా రామ కథ....నే పలికెద సీతా రామ కథ"... ఎమ్మెస్ రామారావు సుమధుర కంఠం నుండి జాలువారిన సుందరాకాండ వినని తెలుగు వారు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. హనుమాన్ జయంతి, శ్రీ రామ నవమి నేపథ్యం లో, హనుమాన్ మండల దీక్షలు, రామ నవరాత్రుల సందర్భంగా ఎక్కడ విన్నా సుందరాకాండ వినిపించడం సర్వ సాధారణమే. అంతేకాక, ఆంజనేయ, రామాల యాలలో నిరంతరం మైకుల ద్వారా రామారావు గానం చేసిన సుందరా కాండ ప్రతిధ్వనించడం కద్దు. మోపర్తి సీతారామారావు అంటే ఎవరో చాలామందికి వెంటనే స్ఫురించక పోవచ్చును. కాని ఎం.ఎస్.రామారావు అనగానే తెలుగు సినిమాల తొలి నేపథ్య గాయకునిగా సంగీతాభిమానులకు, పాత తరం సినీ ప్రేక్షకులకూ ఆయన గుర్తుంటారు. సుందరదాసు' అన గానే ఆయన యావత్ తెలుగు ప్రజలందరికీ సుపరిచితులు, సుప్రసిద్ధులు. ఆయన రచించి, సంగీతం సమకూర్చి గానం చేసిన 'సుందరకాండ' గీతాలు యావ దాంధ్ర దేశంలోనూ మారు మ్రోగాయి. మారు మ్రోగుతు న్నాయి. ఇంకా మారు మ్రోగుతూనే ఉంటాయి. రామాయణంలోని మధురమైన 'సుందరకాండ' కథను, తేట తెలుగులో, మృదు మధుర మైన శైలిలో ఆయన పాడిన తీరు అసమానం, అపూర్వం, అద్వితీ యం. ఇలా మూడు విధాలుగా స్వీయ రచన గావించి, సంగీతం సమకూర్చి, స్వయంగా గానం చేసిన అసమాన ప్రతిభాశాలి ఎమ్మెస్ రామారావుకు ముందు మరొక లేరనడం అతిశయోక్తి కాదు.

ఆయనకు "సుందర దాసు" అనే బిరుదు ఉంది. గేయ రూపంలో రచించి గానం చేసిన రామయణ భాగం సుందరకాండము "ఎమ్మెస్ రామారావు సుందరకాండ" గా సుప్రసిద్ధం. తులసీదాసు రచించిన హనుమాన్ చాలీసాను తెలుగులోకి అనువదించి ఆకాశవాణిలో పాడారు. ఆ రెండూ ఆయనకు మంచి గుర్తింపును, ఖ్యాతిని తెచ్చిపెట్టాయి. ఎమ్మెస్ రామారావు (మోపర్తి సీతారామారావు) 1921 మార్చి 7 న గుంటూరు జిల్లా అమృతలూరు మండలానికి చెందిన మోపర్రు గ్రామలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు మోపర్తి రంగయ్య, మంగమ్మ గార్లు సీతారామ భక్తులు. చిన్నతనం నుండే రామారావు గారు పాటలు పాడుతుండేవారు. ఆయన విద్యాభ్యాసము నిడుబ్రోలు ఉన్నత పాఠశాలలో, గుంటూరు హిందూ కళాశాలలో జరిగింది. ఇంటర్మీడియేట్ రెండవ సంవత్సరం చదువుతున్న రోజుల్లో (1941 లో) అంతర్ కళాశాలల లలిత సంగీత పోటీలో మొదటి బహుమతి గెలుచు కున్నారు. న్యాయనిర్ణేతల్లో ఒకరైన అడవి బాపిరాజు చలన చిత్ర రంగంలో ప్రవేశించమని ఆయనను చాలా ప్రోత్సహించారు. 1944 లో ప్రఖ్యాత సినీ దర్శక నిర్మాత వై.వి.రావు తన తహసీల్దార్ చిత్రంలో ఎమ్మెస్ చేత మొదటి సారిగా "ఈ రేయి నన్నొల్ల నేరవా రాజా" అనే ఎంకి పాట పాడిం చారు.

ఆ చిత్రంలో కథా నాయకుని పాత్ర పోషించిన సి.హెచ్. నారాయణరావుకు పాడారు. తెలుగు చలన చిత్ర చరిత్రలో ఇది మొట్ట మొదటి నేపథ్య గానం. అలా తెలుగు చలనచిత్ర చరిత్రలో మొట్టమొదటి నేపథ్య గాయకు లుగా గుర్తింపు పొందారు.తరువాత ఎమ్మెస్ దీక్ష, ద్రోహి, మొదటిరాత్రి, పాండురంగ మహాత్యం, నా యిల్లు, సీతారామ కల్యాణము, శ్రీరామాంజనేయ యుద్ధము మొదలైన సినిమాలలో పాడారు. 1944 నుంచి 64 వరకు తెలుగు చలన చిత్రాలలో నేపథ్య గాయకునిగా మద్రాసులో నివసిం చిన ఆయన 5 సంవత్సరాల పాటు కర్ణాటక శాస్త్రీయ సంగీతం నేర్చు కున్నారు. కొన్ని పాటలు రాసి నల్లపిల్ల, తాజ్ మహల్, హంపి, కనీసం, హిమాలయాలకు రాలేనయ్యా, మొదలైన గ్రామఫోన్ రికార్డులు ఇచ్చారు. నీరాజనం చిత్రంలో "ఈ విశాల ప్రశాంత ఏకాంత సౌధములో నిదురించు జహాపనా" పాటలో ఎమ్మెస్ గొంతు వినిపించింది.

1963 సంవత్సరాంతంలో మద్రాసు వదిలి వెళ్లి, రాజమండ్రి చేరుకుని 1974వరకు అక్కడే నివసించారు. అక్కడ నవభారతి గురుకులంలో పది సంవత్సరాలు ఉద్యోగం చేసా రు. 1970 లో పెద్ద కుమారుడు బాబూరావు భారతీయ వాయుసేన ఇండియన్ ఏర్ ఫోర్స్ లో పైలట్ ఆఫీసరుగా నియమితుడైనారు. 1971లో పాకిస్థానుతో జరిగిన యుద్ధ కాలంలో అతని ఆచూకీ తెలియ లేదు. తల్లి తండ్రులిద్దరూ భయం చెంది కుమారుని క్షేమం కోసం వాయు కుమారుడైన హను మంతుని ఆరాధించడం మొదలు పెట్టారు. తర్వాత కొంత కాలానికి అబ్బాయి క్షేమంగా ఇల్లు చేరడంతో శ్రీ హనుమానుడే వారి ఇష్ట దైవమై నాడు. ఆయన హనుమాన్ చాలీసా, సుందరకాండ వ్రాయ డానికి అదే ప్రేరణ. 1972 నుండి 74 వరకు తులసీదాసు హనుమాన్ చాలీసాను హిందీ నుంచి తెలుగు లోనికి అనువదించారు, తన పేరుతో అవినాభావ సంబంధ మేర్పడ్డ సుందరకాండ గేయ రచన చేశాడు. 1975 నుంచి హైదరా బాదులోని చిక్కడపల్లిలో నివసించారు. రామారావుకు 1977 సంవత్సరంలో సుందరదాసు అనే బిరుదాన్ని ఇచ్చారు. ఈయన ఏప్రిల్ 20, 1992న హైదరా బాదులో తుది శ్వాస విడిచారు.

## సుస్థిరాభివృద్ధికి సివిల్ సర్వెంట్స్

భారత ప్రభుత్వంలో ప్రధాన విధులు నిర్వహిస్తున్న పౌర సేవకులు లేదా సివిల్ సర్వెంట్స్ "స్టీల్ ఫ్రేమ్ ఆఫ్ ఇండియా" అంటూ 21 ఏప్రిల్ 1947న స్వతంత్ర భారతంలో తొలిసారి పౌర సేవకులను ఉద్దేశించి భారత ప్రథమ హోమ్ మినిస్టర్ సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ అభివర్ణించారు. నైతికతను పెంచి పోషించడం, నిస్వార్థ ప్రజా సేవకులుగా పని చేయడం, జాతీయ సమైక్యతకు ఊతం ఇవ్వడం, ప్రభుత్వ పథకాల అమలులో తర తమ భేదాలను విస్మరించి సరైన అర్హులకు ప్రభుత్వ పథకాలు/సేవలు/సహాయాలను అందజేయడం లాంటి విధులను నిర్వహించడంలో సివిల్ సర్వెంట్స్ సఫలం కావడం అనాదిగా జరుగుతోంది. నాటి సర్దార్ పటేల్ ప్రసంగానికి గుర్తుగా ప్రతి ఏట 21 ఏప్రిల్ రోజున దేశవ్యాప్తంగా "జాతీయ పౌర సేవకుల దినోత్సవం లేదా నేషనల్ సివిల్ సర్వీసెస్ డే"ను నిర్వహించుకోవాలని 2006లో తీర్మానించడం జరిగింది.

దేశ పాలన వ్యవస్థలో పౌర సేవకులు వెన్నెముకగా నిలుస్తున్నారు. భారతీయ సివిల్ సర్వీసెస్‌లో ఐఏఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్, సెంట్రల్ సర్వీసెస్ ఏ అండ్ బి విభాగాలు ఉన్నాయి. దేశ సివిల్ సర్వెంట్లను ప్రతి ఏట జాతీయ స్థాయి పోటీ పరీక్షను నిర్వహిస్తున్న యూపిఎస్‌సి నిబద్ధత అమూల్యమైనది. నేటి సివిల్ సర్వెంట్స్ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో రెడ్–టేపిజమ్, నియమ నిబంధనల్లో లొసుగులు, ప్రజల హక్కులు/భాధ్యతల్లో అవగాహన లేమి, అపరిమిత రాజకీయ జోక్యం, పారదర్శక పాలన లోపాలు, జవాబుదారీతనం లేకపోవడం, విలువల పతనం, రాజకీయ కక్షపూరిత బదిలీలు, అవినీతిమయ ఆలోచనల వరదలు, నిజాయితీ పాలనకు అడ్డుగా నిలుస్తున్న బలమైన అక్రమ వ్యవస్థలు, అశ్రిత పక్షపాత పాలకులు లాంటి అంశాలు ప్రస్తుత సివిల్ సర్వెంట్లను వెంటాడుతున్నాయి. వీటికి లొంగిన కొందరు అధికారులు సివిల్ సర్వెంట్స్ వర్గానికే చెడ్డ పేరు తెస్తున్నారని గమనిస్తున్నాం. ఆధునిక శాస్త్రసాంకేతిక విప్లవం, సామాజిక మార్పులు, ప్రజా అవసరాలను ఆకళింపు చేసుకుంటూ కాలానుగుణంగా సివిల్ సర్వెంట్స్ సేవలు మారుతూ పలు సందర్భాల్లో సవాళుగా కూడా నిలుస్తున్నాయి. నైతిక విలువలకు పట్టం కట్టడంతో పాటు పారదర్శక పాలనకు మారు పేరుగా పౌర సేవకులు తమ విధులను నిర్వహించాలి. ప్రజా సమస్యలకు పరిష్కారాలు, ప్రజలతో మమేకమై సేవలను విస్తరించడం, సివిల్ సర్వెంట్స్ ప్రజా శ్రేయస్సుకు ప్రాధాన్యం ఇవ్వడం గమనిస్తున్నాం. సమ్మిళిత సుస్థిరాభివృద్ధి సాధనలో సివిల్ సర్వెంట్స్ భూమిక వెలకట్టలేనిది. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ విలువలు వేగంగా పతనమవుతున్న సంధి కాలంలో నేటి సివిల్ సర్వెంట్స్ "అడకత్తెరలో పోక చెక్క" వలె అమాయక ప్రజలు, అవినీతి రాజకీయ నాయకుల నడుమ నలిగి పోవడం చూస్తున్నాం. భరత జాతి నిర్మాణంలో పాలకులు, అధికార యంత్రాంగం, న్యాయ వ్యవస్థ, నిష్పాక్షిక వార్త పత్రికలు తమ తమ విధులను సక్రమంగా నిర్వహించిన నాడు దేశ సమగ్రాభివృద్ధి వేగంగా జరుగుతుందని నమ్ముతున్నాం. రాజకీయ అవినీతిచెదలు సివిల్ సర్వెంట్స్‌ను కూడా విడిచి పెట్టడం లేదు. సివిల్ సర్వెంట్స్‌లో కూడా అవినీతి తిమింగలాలు తిష్ట వేయడంతో ప్రజలకు తీరని నష్టం జరుగుతున్నది. పాలకుల పదవి తాత్కాలికమని, అధికారుల పదవి దీర్ఘకాలికమని గమనించి సివిల్ సర్వెంట్స్ ప్రజా సేవలో మునిగి ఆత్మ సంతృప్తిని పొందుతూ మంచి ఉన్నతాధికారులుగా ప్రజల గుండెల్లో నిలవాలి.

సివిల్ సర్వెంట్స్ ధ్యేయం ప్రజా శ్రేయస్సు కావాలి. పౌరుల ప్రయోజనాల కోసమే వారు అంకితం కావాలి. పనిలో శ్రేష్టత, నిబద్ధతలను పునరుద్ధరించడానికి 'నేషనల్ సివిల్ సర్వెంట్స్ డే' మరో సందర్భం కావాలి. 'భారత పౌర సేవల పితామహుడు'గా 'చార్లెస్ కార్న్‌వాలిస్' పేర్కొందారు. 1864లో భారతీయ సివిల్ సర్వీస్‌లో చేరిన తొలి భారతీయుడు 'సత్యేంద్ర నాథ్ ఠాగూర్', 1951లో తొలి మహిళా సివిల్ సర్వెంట్ ఐఏఎస్ అధికారిణి 'అన్నా రాజ్యం మల్హోత్రా'లు చూపిన బహుముఖీన ప్రతిభ నేటి పౌర సేవకులకు ప్రేరణ కావాలి. 1922 నుండి ఇండియన్ సివిల్ సర్వీస్ పరీక్షలను భారత్‌లో నిర్వహించడం ప్రారంభమైంది. ప్రజల అవసరాలకు, ప్రభుత్వ నియమ నిబంధనలకు మధ్య నిరంతర ఘర్షణ వాతావరణం నెలకొని ఉంటుంది. నిబద్ధత కలిగిన సివిల్ సర్వెంట్స్ దురాలోచన కలిగిన రాజకీయ నాయకులను విస్మరిస్తూ తమ విధులను నిక్కచ్చిగా నిర్వహిస్తూ ప్రజల మనస్సుల్లో దేవుడిగా నిలవాలని కోరుకుందాం, పౌర సేవకుల శ్రమకు కృతజ్ఞతలు తెలియజేద్దాం.

# ఇంకా పాలితులమేనా..?

భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడుస్తున్నా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు గానీ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు గానీ ఒక బీసీ కూడా ముఖ్యమంత్రి కాలేదంటే అతిశయోక్తి కాదు.అటు దేశంలో ఇటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో 52% ఉన్న బీసీ జనాభా నుండి ఒక ముఖ్యమంత్రి పదవి చేపడుత లేదు అంటే కారణం ఏమై ఉంటుంది? అగ్రవర్ణ పాలకులకు జెండాలు మోయాలన్నా, జై కొట్టాలన్నా, వారికి ఓట్లు వేయాలన్నా అత్యధిక జనాభా ఉన్న బీసీ వాళ్లను ఓటు బ్యాంకుగా మాత్రమే పరిగణిస్తున్నారు. ఎందుకంటే వారిలో ఐక్యత లోపించడమే కారణం అనేది స్పష్టంగా అర్థమవుతుంది. బీసీలకు అంగ బలం, అర్ధ బలం, మీడియా సహకారం లేకపోవడం కూడా ఒక లోపమే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ దాదాపు 50 సంవత్సరాలు పరిపాలన చేయడం జరిగింది కానీ ఏ ఒక్క సారి కూడా బీసీలకు అవకాశం ఇవ్వలేదు. వాస్తవానికి కాంగ్రెస్ పార్టీలో బలమైన బీసీ వర్గానికి చెందిన కొండా లక్ష్మణ్ బాపూజీ, గౌతు లచ్చన్న, పి శివశంకర్ సర్దార్, మల్లికార్జున్ గౌడ్ ఇలాంటి సమర్థవంతమైన నాయకులు ఉన్నప్పటికీ, వీరిని ఓటు బ్యాంకుగా మాత్రమే చూసి ముఖ్యమంత్రి పదవికి దూరం చేయడం జరిగింది. అదేవిధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దేశంలోనే రెండో అతిపెద్ద జనాభా కలిగిన రాష్ట్రం అయినా, ఎస్సీ నుండి ఒకరికి అవకాశం ఇవ్వడం జరిగింది. అది కూడా రెండు సంవత్సరాలు మాత్రమే.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 50% పైగా ఉన్న బీసీ జనాభాను కాదని, ఏడు శాతం ఉన్న రెడ్డిలు 32 సంవత్సరాలు, ఐదు శాతం ఉన్న కమ్మవారు 21 సంవత్సరాలు అదే విధంగా మూడు శాతం ఉన్న వెలమలు 9 సంవత్సరాలు పరిపాలన చేయడం జరిగింది అంటే అన్ని రాజకీయ పార్టీలు బీసీలను అణగదొక్కే ప్రయత్నం చేశాయి అనడానికి ఇది నిదర్శనం. బీసీలను జాతీయ పార్టీలే కాకుండా ప్రాంతీయ పార్టీలు కూడా మోసం చేశాయనడానికి టీడీపీ, టీఆర్ఎస్, వైఎస్ఆర్సీపీలు ఉదాహరణలు. ఇవి కూడా వారి పార్టీలలో బీసీలను అణగదొక్కి ఓటు బ్యాంకు గానే చూడడం జరిగింది.

భారతదేశంలో మెజార్టీ రాష్ట్రాల్లో బీసీ ముఖ్యమంత్రులను చూడడం జరిగింది కానీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో మాత్రమే ఇప్పటికీ కూడా బీసీ ముఖ్యమంత్రి కాలేదు.. ఈ రెండు రాష్ట్రాలలో ముఖ్యమంత్రి పదవి చేపట్టాలంటే జనాభాలో అధికంగా ఉన్న బీసీలు ఐక్యంగా ఉండి సొంత పార్టీలను ఏర్పాటు చేసుకొని మన ఓట్లు మనమే వేసుకుని రాజ్యాధికారం వైపు మళ్లినప్పుడే సాధ్యమవుతుంది. ఇందుకు ఉదాహరణగా బీహార్లో నితీష్ కుమార్, లాలూ ప్రసాద్ యాదవ్ తమిళనాడులో కరుణానిధి, ఉత్తరప్రదేశ్‌లో ములాయం సింగ్ యాదవ్ వీరు ఆయా రాష్ట్రాల్లో సొంత పార్టీలను ఏకం చేసి, వారి జనాభాకు అనుకూలంగా వారి ఓట్లు వారే వేసుకొని రాజ్యాధికారం చేపట్టడం జరిగింది. ఇక్కడ కూడా ఎస్సీలను, ఎస్టీలను, మైనార్టీలను కలుపుకొని వారి జనాభా దామాషా ప్రకారంగా వారికి సీట్లు కేటాయించి ముందుకు సాగితేనే ఇది సాధ్యమవుతుంది. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు వీరందరూ కలిపితే తెలుగు రాష్ట్రాల జనాభాలో 90 శాతానికి పైగా ఉన్నారు. వీరందరూ కలిసి ఒక పార్టీగా ఏర్పడి మన ఓట్లు మనమే వేసుకుని అధికారం వైపు పయనిస్తే తప్ప రాజ్యాధికారం అంత సులువు కాదు. అలా కాకుండా ఆయా పార్టీలలో ఉండి రాజ్యాధికారం చేపట్టాలంటే ఆ ముఖ్యమంత్రి పదవి అనేది కలగానే మిగులుతుందేమో. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన విధంగా పొలిటికల్ పవర్ ఇస్ ద మాస్టర్ కీ. దీనిని అనువయించుకొని ముందుకు సాగాలని రాబోయే రోజుల్లో దళిత బహుజన రాజ్యాధికారం రావాలని ఆశిస్తున్నాను.

## ఓటర్లే ఆత్మపరిశీలన చేసుకోవాలి!

ఓటు అనేది హక్కు అని పేర్కొన్నప్పటికీ అది ఒక బాధ్యత. మన బతుకులు ఎలా ఉండాలో నిర్ణయించే ప్రక్రియ. అటువంటి విలువైన ప్రక్రియ నేటికీ డొల్లతనం గానే సాగుతుండటం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన మనకి గొడ్డలిపెట్టు లాంటిది. ఎన్నికల సమరం సమీపిస్తున్న తరుణంలో ఓటు ప్రగతి వైపు పడేలా చూసుకోవాల్సిన బాధ్యత సగటు ఓటరు పై ఉన్నది. ఎన్నికల సమయంలోనే ఉచితాల మీద ఓటర్ల మధ్య చర్చ జరగాల్సిన అవసరం ఉంది. ఇది ప్రస్తుతం మన దేశంలో, మరీ ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రాల్లో హద్దు మిరింది. సంపద సృష్టిస్తా, ఉద్యోగాలు పుట్టిస్తా అని మొన్నటి వరకు మాట్లాడిన నాయకులు సైతం ఇప్పుడు సంక్షేమం, ఉచితాల బాట పట్టడం గమనార్హం. ఎన్నికల హామీలు కార్పొరేట్ కంపెనీలు పండగ సీజన్లో అందించే ఆఫర్లు లాగా రూపాంతరం చెందడం గర్హనీయం. ఒక కంపెనీ ఆఫర్ ఇస్తుంది అంటే దాని అంతిమ లక్ష్యం లాభాలను,రాబడులను పెంచుకోవడం కోసమే, కానీ రాజకీయ నాయకులు ఇచ్చే హామీల వలన రాష్ట్రానికి వచ్చే లాభం గురించి ఆలోచిస్తున్నారా లేదు. వారు ఆలోచిస్తున్నది కేవలం అధికారం కోసమే,వారి లాభాల కోసమే గాని రాష్ట్రం కోసమో, రాష్ట్ర ప్రజల కోసమో కాదు.

పొరుగు రాష్ట్రాలతో పోల్చుకుంటే తెలుగు రాష్ట్రాల్లో సామాజిక భద్రత పింఛన్లు దాదాపు రెండు, మూడు రెట్లు ఉంటున్నాయి. 2050 నాటికి మన దేశంలో వృద్ధుల జనాభా రెట్టింపు అవ్వనుంది. తద్వారా వారికి ఇచ్చే ఫించన్ల భారం రాష్ట్రం ఖజానాపై ఇప్పటికంటే ఐదు రెట్లు ఉండే అవకాశం ఉంది. ప్రతీ ఎన్నికకు వేలంపాటను తలపించేలా ప్రధాన రాజకీయ పార్టీలు పింఛన్లు పెంచుకుంటూ పోతున్నారు. ఇదిలా ఉండగా ఈ మధ్య ఫించనుకు అర్థం మారేలా 40 ఏళ్ళు నిండి, పలానా కులంలో పుడితే చాలు మీ ఖాతాలో డబ్బులేస్తాం అనే దాకా ప్రస్తుత పరిస్థితి వచ్చింది. వృద్ధాప్యం వలనో, శారీరక వైకల్యం వలనో సొంత కాళ్ళ మీద నిలబడలేరు కాబట్టి ప్రభుత్వ సహాయం అవసరం. కానీ ఈ సహజ సూత్రాన్ని మరిచి కేవలం ఓటర్లను ఆకర్షించడానికి ఇమ్మడి ముబ్బడిగా రాజకీయ పార్టీలు హామీలు గుప్పిస్తుంటే, అవి విని సగటు ఓటరు చప్పట్లు కొట్టి శభాష్ అనడం తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుత పరిస్థితికి అద్దం పడుతుంది.

చెప్పేటోడు ఎన్నైనా చెప్తడు...ఇనేటోడికి ఉండాలి కదా అని అన్నట్లు రాజకీయ పార్టీలు వాటి మనుగడ కోసం హామీలు ఇవ్వడం సహజం. కానీ అంతిమంగా వాటిపై నిర్ణయం తీసుకునేది రహస్య ఓటింగ్ పద్దతిలో ఓటరు మాత్రమే. ఉదాహరణకు రోడ్డు వేసిన నాయకులకు ఓటు వేయకుండా, మద్యాన్ని పంచి రోడ్డున పడేసిన వారికి ఓటు వేస్తుంటే, తదుపరి ఎన్నికల్లో రోడ్డు వేసిన నాయకులు సైతం ప్రజల్ని రోడ్డున పడేసే విధానాలే అవలంబిస్తారు. వ్యవస్థలని, పార్టీలని నిందించే బదులు ఓటర్లే ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన తరుణం ఆసన్నమైంది. తాత్కాలిక తాయిలాల ప్రభావం నుంచి బయటకు వచ్చి తార్కికంగా నిర్ణయం తీసుకోవాల్సిన సమయం ఇది. ఉచితాలతో పాటు ఎన్నిక వ్యవస్థని పట్టి పీడిస్తున్న సమస్య చట్ట సభల్లో నేరగాళ్ల ప్రవేశం మొదలగు దీర్ఘకాలిక జాడ్యాలకి పరిష్కారం సగటు ఓటరుకి అవగాహన కల్పించడమే.మన దేశం అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం అయినప్పటికీ కేవలం ఓటింగ్ రోజు మాత్రమే ఆ ప్రజాస్వామ్య భావనను అనుభవించగలం. ఇతర దేశాల్లోలాగా ఒకసారి ఎన్నికైన ప్రజా ప్రతినిధిని ఓటర్లే తొలగించే రీకాల్, రెఫరెండం లాంటి ప్రజాస్వామ్య సాధనాలు లేవు. కాబట్టి ఐదేళ్లలో ఒక్కసారి వచ్చే అవకాశాన్ని భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని నిర్ణయించుకోవాలి. మాకు నీళ్లు రావట్లేదు, మాకు రోడ్డు వేయట్లేదు, మమ్మల్ని పట్టించుకున్న నాథుడే లేడు అని మీడియా వారితో గోడు వెళ్లబోసుకోవాల్సిన దుస్థితి సగటు ఓటరు తెచ్చుకోవద్దు. చివరిగా....కులం, మతం, డబ్బు ఇతరత్రా ప్రభావాల నుంచి బయటకు వచ్చి మీ బిడ్డల భవిష్యత్తు, మీ ఇంటి ఆడవారు బయటకు వెళ్తే క్షేమంగా ఇంటికి తిరిగి వస్తున్నారా ఏదైనా సమస్య వస్తే పోలీసు వారు పక్షపాతం లేకుండా మన ఫిర్యాదు తీసుకుని న్యాయం చేస్తున్నారా, జబ్బు వచ్చి ఆసుపత్రికి వెళ్తే కొద్ది పాటి ఖర్చుతో క్షేమంగా ఇంటికి తిరిగి వస్తున్నారా మొదలగు ప్రశ్నలు వేసుకుని ప్రతీ ఓటరు మహాశయుడు నిర్ణయం తీసుకుని మన రాష్ట్రాన్ని, దేశాన్ని అభివృద్ధి పథంలో దూసుకువెళ్లేలా తమ ఓటు హక్కును వినియోగిస్తారు అని ఆశిస్తూ...

## మద్య నిషేధం పై నోరు విప్పని జగన్

రాజమండ్రి, ఏప్రిల్ 19 జగన్ చేసింది చెబుతారు.. చెప్పింది చేస్తారు'? తమ అధినేత గురించి వైసిపి నేతలు చెప్పుకునే మాట ఇది. కానీ గత ఎన్నికల్లో ప్రజలకు చాలా హామీలు ఇచ్చారని.. వాటిని అమలు చేయలేకపోయారని ఒప్పుకునేందుకు మాత్రం ఇష్టపడరు. పచ్చని కాపురాల్లో మద్యం చిచ్చు పెడుతోంది. మానవ సంబంధాలు మంట కలిసిపోతున్నాయి. అందుకే తాను అధికారంలోకి వచ్చిన మరుక్షణం మద్య నిషేధం చేస్తామని జగన్ విపక్షనేతగా హామీ ఇచ్చారు. కానీ గత ఐదేళ్లుగా మద్య నిషేధం మాట అటు ఉంచితే.. చిత్ర విచిత్రమైన మద్యం పాలసీలను ప్రవేశపెట్టి.. మద్యం ధరను పెంచి.. నాసిరకం బ్రాండ్లు అమ్మించి.. ప్రజారోగ్యంతో చెలగాటం ఆడి..ప్రజల విలువైన ప్రాణాలు కోల్పోవడానికి కారణమయ్యారు. ఇప్పుడు ఆ మద్య నిషేధం మాటనే మరిచిపోయారు. ఎన్నికల్లో కూడా అదే రకమైన హామీలు ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు.వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సారీ చెప్పారు. ఇప్పటికిప్పుడు మద్య నిషేధం అమలు చేయలేనని చేతులెత్తేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని.. ఏటా 25 శాతం షాపులను తగ్గించి.. నాలుగు సంవత్సరాల్లో సంపూర్ణ మద్య నిషేధం దిశగా అడుగులు వేస్తానని ప్రకటించారు. నాసిరకం మద్యంతోపాటు ధరలను పెంచితే మందుబాబులు అటువైపు రావడం మానేస్తారని ఏవేవో కల్లబొల్లి మాటలు చెప్పారు. కానీ ఏటా 25 శాతం షాపుల తగ్గింపు మాటను పక్కన పెట్టారు. పర్యాటకం మాటున బార్లు ఏర్పాటు చేశారు. మరిన్ని అవుట్లెట్ దుకాణాలను నెలకొల్పారు. పచ్చి పచ్చిగా చెప్పాలంటే.. ప్రతి గ్రామానికి మద్యాన్ని అందుబాటులోకి తెచ్చారు.వైసిపి మద్యం పాలసీ ఆ పార్టీ నేతలకు కాసులు కురిపించింది. అప్పటి వరకు ఉన్న ప్రైవేటు మద్యం పాలసీని జగన్ రద్దు చేశారు. ప్రభుత్వమే నేరుగా దుకాణాలను నడిపేందుకు నిర్ణయించారు. దేశంలో ఎక్కడా లేని బ్రాండ్లను అందుబాటులోకి తెచ్చారు. ఆ బ్రాండ్లన్నీ వైసిపి బడానేతలవి కాగా.. షాపుల నిర్వహణ, వాటికి అద్దె నిర్ణయం, సిబ్బంది నియామకం వంటి వాటితో మరికొందరు చోటా నేతలు లబ్ది పొందారు. ఇక దొంగ సారా, మద్యం తయారుచేసి కింది స్థాయి నేతలు బాగుపడ్డారు. బాగుపడని వారి జాబితాలో ప్రజలే ఉన్నారు. అత్యధిక ధర చెల్లించి, నాసిరకం మద్యం తాగి, ఎన్ని రకాల రుగ్మతలు తెచ్చుకోవాలో.. అన్నీ తెచ్చుకున్నారు. వేలాదిమంది నకిలీ మద్యం తాగి చనిపోయారు. కానీ అవన్నీ అనారోగ్య జాబితాలోకి వెళ్లిపోయాయి. ఇప్పుడు అదే జగన్ మరోసారి ఓట్లు అడగడానికి ప్రజల మధ్యకు వస్తున్నారు. మద్య నిషేధం గురించి ఆయన ఒక్క మాట కూడా చెప్పడం లేదు. ప్రజలకు పంచడం ద్వారా రాజకీయాలు చేస్తున్న ఆయన.. తాను ఒక హామీ ఇచ్చాను అన్న విషయం పూర్తిగా మరిచిపోయారు.

# పొలిటికల్ కాంట్రావర్సీతో ఎచ్చెర్ల

శ్రీకాకుళం, ఏప్రిల్ 19 పొలిటికల్ ట్విస్టులకు కేరాఫ్ ఎచ్చెర్ల నియోజకవర్గం. పొలిటికల్ కాంట్రవర్సీకి లోటు లేదక్కడ. అధికార, ప్రతిపక్షాల్లో గ్రూపులతో నిత్యం హాట్ హాట్ పాలిటిక్స్ నడిచే ఎచ్చెర్లలో రెండు పార్టీలూ ఊహించలేని ట్విస్టులతో రాజకీయాన్ని మలుపు తిప్పేశాయి. తాము ఒకటి తలస్తే అధినేతలు మరోలా నిర్ణయాలు తీసుకోవడంతో రెండు ప్రధాన పార్టీల్లో కేడర్ గప్ చుప్ అయిపోయారు. ఇంతకీ ఎచ్చెర్లలో ఏం జరిగింది? శ్రీకాకుళం జిల్లాకు ఆర్థికంగా ఆయువు పట్టు లాంటి ఆ నియోజకవర్గంలో రాజకీయం ఎలా ఉంది?శ్రీకాకుళం జిల్లాకు గేట్ వేగా చెప్పే ఎచ్చెర్ల నియోజకవర్గం పొలిటికల్‌గా చాలా ఇంట్రస్టింగ్‌గా మారుతోంది. పరిశ్రమలు, విద్యా కేంద్రాలు ఉన్న ఎచ్చెర్లలో ఒకవైపు సుదీర్ఘ సముద్ర తీరం.. మరోవైపు పొడవైన జాతీయ రహదారితో జిల్లాలో ఆర్థిక కేంద్రంగా మారింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ, రాజీవ్ గాంధీ ట్రిపుల్ ఐటీతోపాటు ఇంజనీరింగ్ కళాశాలలు ఉన్న ఎచ్చెర్ల నియోజకవర్గం జిల్లా కేంద్రం శ్రీకాకుళం పక్కనే ఉంటుంది. అంతేకాకుండా నియోజకవర్గం పరిధిలోని రణస్థలం పారిశ్రామిక వాడలో ఎన్నో ఫార్మా పరిశ్రమల వల్ల ఉపాధి కోసం ఇతర ప్రాంతాల వారు వచ్చి స్థిరపడ్డారు. ఒకవైపు ప్రకృతి వనరులు, మరోవైపు విద్యా, వ్యాపార సంస్థలు, పరిశ్రమలు ఉన్న ఎచ్చెర్ల నియోజకవర్గానికి రాజకీయంగా ఎంతో ప్రాధాన్యం ఉండటంతో పట్టుకోసం ప్రధాన పార్టీలు శతవిధాల ప్రయత్నిస్తుంటాయి.1967లో ఏర్పడిన ఎచ్చెర్ల నియోజకవర్గం టీడీపీకి కంచుకోట. 1983 నుంచి 1999 వరకు జరిగిన ఐదు ఎన్నికల్లో ఎచ్చెర్ల ఎమ్మెల్యేగా వరుస విజయాలు సాధించారు సీనియర్ మహిళా నేత ప్రతిభా భారతి. మంత్రిగా, అసెంబ్లీ స్పీకర్‌గా సుదీర్ఘ రాజకీయ అనుభవం గడించిన ప్రతిభా భారతి 2004లో ఓడిపోయారు. ఆ ఎన్నికల్లో ఎచ్చెర్ల నుంచి కోండ్రు మురళీమోహన్ గెలుపొందారు. అంతవరకు ఎస్సీ రిజర్వు నియోజకవర్గంగా ఉన్న ఎచ్చెర్ల 2009లో జనరల్‌గా మారింది. దీంతో 2004లో ఎమ్మెల్యేగా గెలిచిన కోండ్రు మురళీమోహన్? రాజాం నియోజకవర్గానికి మారారు. ఇక 2009లో కాంగ్రెస్ గెలవగా, 2014లో టీడీపీ, 2019లో వైసీపీ గెలిచాయి. ఇప్పుడు సిట్టింగ్ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ మరోసారి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తుండగా, ఆయన ప్రత్యర్థిగా బీజేపీ నుంచి నడికుదిటి ఈశ్వరరావు పోటీ పడుతున్నారు.ఎచ్చెర్ల నియోజకవర్గంలో ఎచ్చెర్ల, రణస్థలం, లావేరు, జి.సిగడాం మండలాలు ఉన్నాయి. మొత్తం 2 లక్షల 42 వేల 918 ఓట్లు ఉన్నాయి. నియోజకవర్గంలో తూర్పుకాపు సామాజిక వర్గం ఓటర్లు మొదటి స్థానంలో ఉండగా రెడ్డిక, కళింగ, మత్స్యకారుల సామాజిక వర్గాలు తరువాతి స్థానాల్లో ఉన్నాయి.

గత రెండు ఎన్నికల్లో వైసీపీ, టీడీపీ మధ్య విజయం దోబూచలాడగా, ఈసారి టీడీపీ తప్పుకుని బీజేపీకి ఈ నియోజకవర్గం కేటాయించడంతో ఉత్కంఠ రేపుతోంది.వాస్తవానికి ఈ నియోజకవర్గంలో ప్రధాన పార్టీలైన వైసీపీ, టీడీపీల్లో నిన్నమొన్నటి వరకు గ్రూప్‌వార్ తీవ్ర స్థాయిలో ఉండేది. సిట్టింగ్ ఎమ్మెల్యే కిరణ్‌కుమార్‌కి వ్యతిరేకంగా ద్వితీయశ్రేణి క్యాడర్ అంతా రోడ్డెక్కి ఆందోళనలు చేసిన సందర్భాలు ఉన్నాయి. అదే సమయంలో టీడీపీలోనూ సీనియర్ నేత కళా వెంకటరావు, ప్రస్తుత విజయనగరం ఎంపీ అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు వర్గాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేది. అయినే అనూహ్యంగా ఇప్పుడు రెండు పార్టీల్లోనూ అసమ్మతులు, అసంతృప్తులు టీ కప్పులో తుఫాన్‌లా చల్లారిపోయాయి. ఎన్నికల్లో ఎవరు ఎలాంటి పాత్ర పోషిస్తారోగాని.. ప్రస్తుతానికి అయితే ఇరుపార్టీల్లో తిరుగుబాటుదారులు శాంతించినట్లే కనిపిస్తున్నారు.గత ఎన్నికల్లో వైసీపీ తొలిసారి గెలిచిన ఎచ్చెర్ల నియోజకవర్గంలో.. ఎమ్మెల్యే కిరణ్‌కుమార్ తొలుత తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొన్నారు. తొలి నుంచి పార్టీని నమ్ముకున్న వారికి ఎమ్మెల్యే ప్రాధాన్యం ఇవ్వడం లేదని నియోజకవర్గంలోని దాదాపు అన్ని మండలాల్లోనూ ద్వితీయ శ్రేణి నేతలు, చాలామంది ఎంపీటీసీలు, సర్పంచ్‌లు బహిరంగ విమర్శలు చేసేవారు. ఎమ్మెల్యే కూడా వారిని శాంతపరిచేందుకు ఎన్ని విధాల ప్రయత్నించినా.. ఎవరూ వెనక్కి తగ్గేవారు కాదు. మంత్రి బొత్సకు ప్రధాన అనుచరుడైన ఎమ్మెల్యే కిరణ్‌కుమార్ అధిష్టానం అండదండలతో మరోమారు టికెట్ తెచ్చుకున్నారు. ఐతే ఇటీవల వైసీపీలో కీలక నేత అయిన ఎచ్చెర్ల మండలానికి చెందిన జరుగుళ్ల శంకర్‌పై హత్యాయత్నం జరగడం, ఈ కేసులో నిందితుడిగా ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి అరెస్టు కావడం.. ఎమ్మెల్యేకు మైనస్‌గా మారిందని చెబుతున్నారు.పార్టీలో చాలా మంది నేతలు వ్యతిరేకిస్తున్నా? అవన్నీ చిన్నచిన్న సమస్యలని? ప్రతి పార్టీలో అలాంటి సమస్యలు ఉంటూనే ఉంటాయని లైట్‌గా తీసుకుంటున్నారు ఎమ్మెల్యే.

సీఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో తనదే గెలపని? తన విజయాన్ని ఆపడానికి ఎన్ని పార్టీలు కూటమి కట్టినా ఉపయోగం లేదని ధీమా వ్యక్తం చేస్తున్నారు ఎమ్మెల్యే.గ్రూపులు, ఎమ్మెల్యేపై తిరుగుబాట్లతో వైసీపీ సతమతమవుతుండగా, టీడీపీలోనూ ఇదే పరిస్థితి ఉండటం?. టికెట్ కోసం పోటీ పడుతున్న ఇద్దరు నేతలకు సర్దిచెప్పలేని పరిస్థితుల్లో ఎచ్చెర్లను బీజేపీకి వదిలేసింది టీడీపీ. వాస్తవానికి ఈ నియోజకవర్గం నుంచి సీనియర్ నేత కళా వెంకటరావుతోపాటు టీడీపీ శిక్షణ శిబిరాల కోఆర్డినేటర్ కలిశెట్టి అప్పలనాయుడు పోటీ చేయాలని భావించారు. సీనియర్ నేత కళా వెంకటరావు 2014లో ఎచ్చెర్ల నుంచి గెలిచి రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. 2019లో మరోమారు పోటీ చేసి ఓడిపోయారు. ఐతే ఈ ఎన్నికల్లో తనకు అవకాశం ఇవ్వాలంటే కలిశెట్టి పార్టీపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తెచ్చారు.2019 నుంచి నిరంతరం పార్టీ కార్యక్రమాలు చేపట్టారు. దీంతో జిల్లా పార్టీ ఆయనను సస్పెండ్ చేసినా.. రాష్ట్ర పార్టీ అధ్యక్షులు అచ్చెన్నాయుడు, యువనేత లోకేశ్ అండదండలతో యథేచ్ఛగా నియోజకవర్గంలో పసుపు జెండా పట్టుకునే ప్రచారం చేసేవారు. ఇలా ఇద్దరూ పార్టీపై ఒత్తిడి చేయడం.. ఎవరికి టికెట్ కాదంటే ఏమవుతుందో అనే టెన్షన్‌తో ఎచ్చెర్ల నియోజకవర్గాన్ని బీజేపీకి కేటాయించింది టీడీపీ. అంతేకాకుండా టీడీపీ టికెట్ కోసం కొట్లాడిన కళావెంకటరావుకు పక్కనే ఉన్న చీపురుపల్లి అసెంబ్లీ టికెట్, కలిశెట్టి అప్పలనాయుడికి విజయనగరం పార్లమెంట్ టికెట్ ఇచ్చేంది. మరోవైపు కళా శిష్యుడైన నడికుదిటి ఈశ్వరరావును బీజేపీ అభ్యర్థిగా తెరపైకి తెచ్చింది. దీంతో రెండు వర్గాల వారు ఇప్పుడు బీజేపీ జెండాను పట్టుకుని కూటమి అభ్యర్థిని గెలిపించాల్సిన పరిస్థితి తలెత్తిందిఇక బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నడికుదిటి ఈశ్వరరావు 2019 వరకు టీడీపీలోనే ఉండేవారు. వృత్తిరీత్యా కాంట్రాక్టర్ అయిన ఈశ్వరరావు 2013లో జరిగిన పంచాయితీ ఎన్నికల్లో తన స్వగ్రామం బంటుపల్లి సర్పంచ్‌గా తన తల్లిని గెలిపించుకున్నారు.

అంతవరకు రాజకీయాలతో సంబంధంలేని ఈశ్వరరావు? తల్లిని సర్పంచ్ చేశాక? రణస్థలం మండలంలో రాజకీయంగా క్రియాశీలంగా తిరిగేవారు. ఆ క్రమంలోనే టీడీపీ నేత కళావెంకటరావుకు దగ్గరై 2014లో ఆయన విజయానికి కృషి చేశారు. 2019 తర్వాత బీజేపీలో చేరి అనూహ్యంగా ఈ ఎన్నికల్లో టికెట్ కైవసం చేసుకున్నారు.కమ్మ సామాజికవర్గానికి చెందిన ఈశ్వరరావు?

బీసీలు ఎక్కువగా ఉండే నియోజకవర్గంలో పోటీ చేస్తుండటం ఆసక్తికరంగా మారింది. ఐతే తమ ప్రాంతంలో కులం అనేది ఎవరూ చూడరని? సేవ చేస్తామా? లేదా? అన్నదే ప్రాతిపదికగా ఉంటుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు బీజేపీ అభ్యర్థి ఈశ్వరరావు. తనను గెలిపిస్తే ఈ ప్రాంతంలో ఉండే పరిశ్రమల్లో స్థానికులకే ఉద్యోగాలు దక్కేలా చూస్తానంటున్నారు.మొత్తానికి టీడీపీలో విభేదాలు బీజేపీ అభ్యర్థికి కలిసివచ్చే పరిస్థితి కనిపిస్తోంది. ఎచ్చెర్ల టికెట్ కోసం ప్రయత్నించిన ఇద్దరు నేతలకు అధిష్టానం న్యాయం చేయడంతో ఎచ్చెర్లలో బీజేపీ వెంట నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు తాము ఎంత వ్యతిరేకించినా అధిష్టానం ఎమ్మెల్యే కిరణ్‌కుమార్‌కే రెండోసారి టికెట్ ఇవ్వడంతో వైసీపీ నేతలు సైలెంట్ అయిపోయారు. దీంతో నియోజకవర్గంలో రాజకీయాలు ఎలాంటి మలుపులు తిరుగుతాయనే ఉత్కంఠ రానురాను ఎక్కువవుతోంది.

# ఏపీలో వారసులొస్తున్నారు...

తిరుపతి, ఏప్రిల్ 19 ఎన్నికల్లో రాజకీయ వారసులు హాట్ టాపిక్. అన్ని పార్టీల నుంచి చాలామంది వారసులు బరిలో దిగారు. ప్రధానంగా వైసీపీ నుంచి చాలామంది వారసులకు టికెట్లు లభించాయి. తాము యాక్టివ్ గా ఉన్న సమయంలోనే వారసులకు లైన్ క్లియర్ చేయాలని చాలామంది నేతలు భావించారు. తమ పలుకుబడిని ఉపయోగించుకుని టిక్కెట్లు దక్కేలా చేశారు. అయితే ఇలా బరిలో దిగిన వారసులు గెలుపొందుతారా? లేదా? అన్న బలమైన చర్చ నడుస్తోంది.అధికారపక్షం వైసిపి తో పాటు టిడిపి నుంచి పెద్ద ఎత్తున వారసులు బరిలో దిగారు. అధికార వైసీపీ నుంచి తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి కుమారుడు అభినయ్ రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు మోహిత్ రెడ్డి, బందరు ఎమ్మెల్యే పేర్ని నాని కుమారుడు కృష్ణమూర్తి, రామచంద్రపురం ఎమ్మెల్యే పిల్లి సుభాష్ కుమారుడు సూర్యప్రకాష్, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే ముస్తఫా కుమార్తె ఫాతిమాకు వైసిపి హై కమాండ్ అవకాశం ఇచ్చింది. అయితే ఇందులో గుంటూరు, బందరు వరకు పరవాలేకున్నా.. చంద్రగిరి,తిరుపతి, రామచంద్రపురంలో ఇబ్బందికరంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇక్కడ వారు టఫ్ ఫైట్ ఎదుర్కొంటున్నట్లు సమాచారం.తెలుగుదేశం పార్టీకి సంబంధించి కోవూరు నుంచి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సతీమణి ప్రశాంతి రెడ్డి, ప్రత్తిపాడు నుంచి ఇటీవల మృతి చెందిన పరుపుల రాజా సతీమణి సత్యప్రభ, వెంకటగిరి నుంచి మహిళా కోటాలో మాజీ ఎమ్మెల్యే కోరుగొండ్ల రామకృష్ణ కుమార్తె లక్ష్మి ప్రియ, శ్రీకాళహస్తి నుంచి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కుమారుడు సుధీర్ రెడ్డి, కమలాపురం నుంచి పుత్తా నరసింహారెడ్డి కుమారుడు చైతన్య రెడ్డి, పుట్టపర్తి నుంచి పల్లె రఘునాథ్ రెడ్డి కోడలు సింధూర రెడ్డి, కదిరి నుంచి మాజీ ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ సతీమణి యశోదాదేవి పోటీ చేస్తున్నారు. వీరు సైతం వైసీపీ అభ్యర్థుల నుంచి గట్టి ఫైట్ ఎదుర్కొంటున్నారు. ప్రచార పర్వంలో బిజీగా ఉన్నారు. గెలుపు కోసం సర్వశక్తులు ఒడ్డుతున్నారు. మరి ఎంత వరకు సక్సెస్ అవుతారో చూడాలి.

# అవినీతి నిరోధక శాఖ వలలో ఖాకీలు..

భద్రాచలం రక్షించాల్సిన కాకిలే భక్షకులుగా మారి పేదవాడి మీద జూలు ప్రదర్శిస్తుంటే ఎలా, తాజాగా భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్లో అవినీతి నిరోధక శాఖ అధికారులు ఒక ఎస్ఐ, కానిస్టేబుల్ లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న సంఘటన చోటుచేసుకుంది.

ఈనెల 13వ తారీఖున తేజా అనే వ్యక్తిని ఆటోని దొంగతనం కేసులో పట్టుకున్న బ్లూ కోర్టు సిబ్బంది వారిని స్టేషన్ కి తరలించారు .వారితో 30 వేల రూపాయలు కావాలని ఎస్సై శ్రీనివాస్ కానిస్టేబుల్స్ శంకర్ డిమాండ్ చేశారు ఈ క్రమంలో నవీన్ అనే వ్యక్తి పోలీసులకు మధ్యవర్తిత్వం చేసి పోలీసులతో సాయి తేజ అనే వ్యక్తిని బెదిరింపులకు గురి చేశాడు, బెదిరింపులకు గురి అయిన బాధితుడు ఖమ్మంలో ఉన్న ఏసీబీ అధికారులు సంప్రదించగా ఈరోజు వలపన్ని ఎస్ఐ శ్రీనివాసులు, కానిస్టేబుల్ శంకరును, మధ్యవర్తిగా వ్యవహరించిన నవీన్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి ఖమ్మం తరలించారు.

## తెలంగాణలో బీఆర్ఎస్ గెలిచే మొదటి సీటు సికింద్రాబాదే కేటీఆర్

హైదరాబాద్ తెలంగాణలో బీఆర్ఎస్ గెలిచే మొదటి సీటు సికింద్రాబాదే అని కేటీఆర్ అన్నారు. పద్మారావు మంచి నాయకుడు అని తెలిపారు. ఆనాడు హైదరాబాద్లో గులాబీ కండువా కప్పుకోవడానికి కొంతమంది సిగ్గుపడుతున్నప్పుడు.. మొట్టమొదటిసారి ముందుకొచ్చి 2001లోనే కార్పొరేటర్ ఎన్నికల్లో పోటీ చేసి గులాబీ జెండా ఎగురవేసిన నాయకుడని గుర్తు చేశారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు కేసీఆర్ కష్టసుఖాల్లో పద్మారావు ఉన్నారని తెలిపారు. కేసీఆర్ వెంట నడిచిన సైనికుడు పద్మారావు అని అన్నారు. యూసుఫ్గూడలో ఏర్పాటు చేసిన జూబ్లీహిల్స్ నియోజకవర్గ పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పద్మారావు పోటీలో ఉండటంతో కిషన్ రెడ్డి కూడా భయపడుతున్నాడని తెలిపారు. అంటే ఇక్కడ మన గెలుపు ఖరారైనట్లే అని స్పష్టం చేశారు.

# పాలకొల్లు నియోజకవర్గానికి ఎవరిది

ఏలూరు, ఏప్రిల్ 19 ఏపీలో వీఐపీ నియోజకవర్గం పాలకొల్లు. మెగాస్టార్ చిరంజీవి, దర్శకరత్న దాసరి నారాయణరావు ఇక్కడి వారే.. రాష్ట్రంలో ప్రధాన సామాజిక వర్గమైన కాపులకు పాలకొల్లు కేరాఫ్ అడ్రస్.. జనసేనాని పవన్ కల్యాణ్‌కు గట్టి పట్టున్న ప్రాంతం. కాపుల ఖిల్లాగా చెప్పే పాలకొల్లులో ఈ సారి పోటీ ఎలా ఉండబోతోందనేది అందరిలోనూ ఆసక్తిరేపుతోంది. రెండు ఎన్నికల్లోనూ వరుసగా గెలిచిన టీడీఎల్పీ ఉప నేత నిమ్మల రామానాయుడు పోటీ చేస్తున్న ఈ నియోజకవర్గంలో ప్రస్తుతం రాజకీయం దుమ్మురేపుతోంది. రెండు సార్లు గెలిచిన జోష్‌లో రామానాయుడు, ఈ సారి ఆయనకు ఎలాగైనా చెక్ చెప్పాలనే ఉద్దేశంతో వైసీపీ పావులు కదుపుతోంది. రామానాయుడిని కట్టడి చేయాలనే ఉద్దేశంతో బీసీల్లో బలమైన సామాజికవర్గమైన శెట్టిబలిజ కులానికి చెందిన గుడాల గోపికి టికెట్ ఇచ్చింది వైసీపీ.విస్తారమైన కొబ్బరి తోటలు, ఆక్వా సాగుతో ప్రపంచవ్యాప్తంగా పాలకొల్లు ఫేమస్. అంతేకాదు ఇదే ప్రాంతానికి చెందిన మెగాస్టార్ చిరంజీవి, దాసరి నారాయణరావు, అల్లు రామలింగయ్య, కోడి రామకృష్ణ, చలం, పినిశెట్టి రవిరాజా, రేలంగి నరసింహారావు, బన్నీ వాసు, అడ్డాల చంటి ఇలా ఎందరో ప్రముఖులు సినీ రంగంలో రాణించారు. ఇంకా రాణిస్తున్నారు.చిరంజీవి, దాసరి రాజ్యసభ సభ్యులుగా, కేంద్ర మంత్రులుగా పనిచేశారు. కళారంగంలో రాణిస్తున్న ప్రముఖులపై ఎంతో గౌరవభావం చూపిన ఇక్కడి ఓటర్లు? రాజకీయాల వరకు వేరేగా ఆలోచించడం విశేషం. 2009లో ప్రజారాజ్యం పార్టీ స్థాపించిన చిరంజీవికి స్వస్థలం పాలకొల్లులో చేదు ఫలితమే ఎదురైంది. స్వయంగా చిరంజీవి పోటీ చేసిన? స్థానికంగా అందుబాటులో ఉండే నాయకులను ఎన్నుకోడానికి ప్రాధాన్యం ఇచ్చిన పాలకొల్లు ఓటర్లు తమ రూటే సెపరేటు అన్నట్లు తీర్పు నిచ్చారు.ఇక గత ఎన్నికల్లో సైతం రాష్ట్రవ్యాప్తంగా ఫ్యాన్ సునామీతో టీడీపీ కొట్టుకుపోగా, పాలకొల్లులో మాత్రం వైసీపీ హవాను తట్టుకుని నిలబడ్డారు స్థానిక ఎమ్మెల్యే రామానాయడు. గత ఐదేళ్లుగా ప్రజల మధ్యే ఉంటూ సేవ చేస్తున్న ఎమ్మెల్యే మూడోసారి గెలుపుపై గురిపెట్టారు. ఇక నియోజకవర్గంలో కాపు సామాజికవర్గం ఓట్లు ఎక్కువ కావడంతో ఏ పార్టీ అయినా కాపులకే ప్రాధాన్యం ఇస్తుంటుంది.కానీ, అధికార వైసీపీ మాత్రం వ్యూహం మార్చి బీసీలకు చాన్స్ ఇచ్చింది. నియోజకవర్గంలో మొత్తం లక్షా 90 వేల ఓట్లు ఉండగా, ఇందులో కాపు సామాజికవర్గం ఓట్లు 52 వేలు ఉండగా, బీసీ ఉప కులాలు ఓట్లన్నీ కలిపితే దాదాపు 80 వేల వరకు ఉంటాయి. దీంతో వైసీపీ బీసీలపై ఫోకస్ పెంచింది.ఒకవైపు టీడీపీ నేత, సిట్టింగ్ ఎమ్మెల్యే రామానాయుడు, మరోవైపు బీసీ నేత, వైసీపీ అభ్యర్థి గుడాల గోపి మధ్య పోరు ఆసక్తికరంగా మారింది. ఎలాగైనా రామానాయుడిని కట్టడి చేయాలనే ఉద్దేశంతో అధికార పార్టీ అభ్యర్థిని ఎంపిక చేయడంలో వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. ఇన్‌చార్జిగా ఉన్న ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాస్‌ను కాదని, ఎవరూ ఊహించిన రీతిలో గుడాల శ్రీహరిరావు అలియాస్ గోపికి టికెట్ ఇచ్చింది. టికెట్ ప్రకటన తర్వాత అధికార పార్టీ కేడర్ అండతో ప్రచార కార్యక్రమంలో దూసుకుపోతున్నారు గోపి. ఎమ్మెల్యే రామానాయుడికి ప్రత్యర్థులుగా పోటీ చేసిన గుణ్ణం నాగబాబు, మేకా శేషుబాబులు పార్టీ అభ్యర్థి విజయం కోసం పనిచేయాలని పార్టీ ఆదేశించింది. అదేసమయంలో ఆ ఇద్దరికి పదవులు ఇస్తామని హామీ ఇచ్చింది. శేషుబాబుకు టీటీడీ సభ్యత్వం, నాగబాబుకు మున్సిపల్ చైర్మన్ పదవులు ఆశచూపినట్లు చెబుతున్నారు. దీంతో ఈ ఇద్దరూ పార్టీ అభ్యర్థి గోపికి సహకరిస్తారని అధిష్టానం భావిస్తోంది. కానీ, ప్రస్తుతానికి వారెవరూ ప్రచారంలో కనిపించడం లేదు. కానీ, అందరినీ కలుపుకుని వెళ్తానని, ఎన్నికల్లో విజయం తనదేనంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు గోపి.అనూహ్యంగా టికెట్ దక్కించుకున్న గోపి?. ఎమ్మెల్యే రామానాయుడికి గట్టిపోటీ ఇస్తున్నారు. ఐతే కూటమితో తమ బలం మరింత పెరిగిందని? ఈ సారి కూడా తనదే విజయం అంటూ ధీమా కనబరుస్తున్నారు ఎమ్మెల్యే రామానాయుడు. టీడీపీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయనంటున్నారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రచారంలో దూసుకుపోతున్న రామానాయుడు టీడీపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం, పాలకొల్లు నియోజకవర్గం అభివృద్ధి చెందుతాయంటున్నారు.మొత్తానికి పాలకొల్లులో రెండు పార్టీలు నువ్వా-నేనా అన్నట్లు తలపడుతున్నాయి. ముఖ్యంగా అధికార పార్టీలో సమన్వయం సాధిస్తే సానుకూల ఫలితాలు సాధించే వీలుందనే విశ్లేషిస్తున్నారు పరిశీలకులు. ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాస్ అంటీ ముట్టనట్టు ఉండటం, మిగిలిన ప్రధాన నేతలు కూడా ప్రచారానికి దూరంగా ఉండటం వల్ల రాంగ్ సిగ్నల్స్ వెళ్తాయని హెచ్చరిస్తున్నారు.ఇక తెలుగుదేశం పార్టీ కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలను తట్టుకుని నిలబడటం అంత ఈజీ కాదంటున్నారు పరిశీలకులు. ఏదిఏమైనా పాలకొల్లు రాజకీయం హీట్ పుట్టిస్తోంది. వరుసగా మూడోసారి గెలిచి రామానాయుడు హ్యాట్రిక్ సాధిస్తారా? లేక వైసీపీ సంచలన విజయం నమోదు చేస్తుందా? అనేది ఉత్కంఠ రేపుతోంది.

# బొండా ఉమా చుట్టూ రాయి...రాజకీయం

విజయవాడ, ఏప్రిల్ 19 ఏపీలో ఇప్పుడు రాళ్ల రాజకీయం నడుస్తోంది. సీఎం జగన్ పై గులకరాయితో దాడి జరిగిన తర్వాత.. ఇదో రాజకీయ అంశంగా మారిపోయింది. అధికార విపక్షాల మధ్య పెద్ద ఫైట్ నడుస్తోంది. అయితే ఈ గులకరాయి దాడి అటు తిరిగి ఇటు తిరిగి.. టిడిపి సీనియర్ నేత బొండా ఉమాపై పడింది. ఈ ఘటనకు పాల్పడింది ఐదుగురు యువకులని.. వారంతా మైనర్ లేనని ప్రచారం జరుగుతోంది. అయితే ఇప్పుడు బోండా ఉమా అనుచరుడిని పోలీసుల అదుపులోకి తీసుకున్నారు. వాళ్ల నుంచి స్టేట్మెంట్లు తీసుకొని ఉమా పై కేసుల నమోదుకు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. సకల శాఖ మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి డైరెక్షన్లో పోలీసులు ప్లాన్ చేస్తున్నట్లు టిడిపి నేతలు అనుమానిస్తున్నారు.వాస్తవానికి బోండా ఉమాను ఏనాడో టార్గెట్ చేశారు. పల్నాడులో ఆయనపై దాడి కూడా జరిగింది. పోలీస్ కేసులకు సంబంధించి చిక్కలేదు. ఇప్పుడు ఈ గులకరాయి దాడి ఎపిసోడ్ ని తీసుకుని అరెస్టు చేయాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే ఇప్పుడు వడ్డేర బస్తీలో పిల్లలను పావులుగా వాడుకుంటున్నారు. వారిచ్చిన స్టేట్మెంట్తో బోండా ఉమా అనుచరుడిపై పడ్డారు. ఆయన ఇచ్చిన స్టేట్మెంట్ ప్రకారం ఇప్పుడు బోండా ఉమా పై చర్యలకు ఉపక్రమించనున్నారు. అయితే ఈ బలవంతపు స్టేట్మెంట్లు న్యాయస్థానంలో పనిచేయవు. కానీ ఎన్నికల ముంగిట ఇబ్బంది పెట్టాలనుకుంటున్న తరుణంలో.. ఉమాను అరెస్ట్ చేసే చాన్స్ కనిపిస్తోంది. అయితే ఇది కోర్టులో నిలబడే అవకాశం లేదు కానీ.. అరెస్టు చేసి జైల్లో ఉంచడం ద్వారా బోండా ఉమా ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయాలని చూస్తున్నారు.అయితే ప్రస్తుతం ఏపీలో యంత్రాంగం ఎలక్షన్ కమిషన్ పరిధిలో ఉంది. కానీ ఇక్కడ ప్రభుత్వం మాటే చెల్లుబాటు అవుతోంది. ఇప్పటికీ ప్రభుత్వ పెద్దల ఆదేశాలతో చాలామంది అధికారులు విపక్షాలపై ఉక్కు పాదం మోపుతున్నారు. పొరుగున ఉన్న తెలంగాణలో జరుగుతున్న పరిణామాలు వారికి కనిపించడం లేదు. కెసిఆర్ కూడా ఇదే మాదిరిగా వ్యవహరించారు. ఆయనకు చాలామంది అధికారులు సహకరించారు. ఇప్పుడు వారంతా బాధపడుతున్నారు. ఏపీలో కూడా అటువంటి పరిస్థితి తలెత్తే అవకాశం ఉంది. అధికారులు జాగ్రత్త పడుకుంటే మూల్యం తప్పదు.

# గన్నవరం ..ఎవరికి వరం

విజయవాడ, ఏప్రిల్ 19 ఏపీలో అత్యంత కీలక నియోజకవర్గాల్లో గన్నవరం ఒకటి. అక్కడ వల్లభనేని వంశీ మోహన్ ప్రాతినిధ్యం వహించడమే అందుకు కారణం. గత ఎన్నికల్లో టిడిపి ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన వైసీపీలోకి ఫిరాయించారు. వైసీపీ నుంచి ఎన్నికైన ఎమ్మెల్యేల కంటే ఘోరంగా తెలుగుదేశం నాయకత్వంపై మాట్లాడడంలో వంశీ ముందుండేవారు. అందుకే ఈసారి ఎలాగైనా వంశీని ఓడించాలని టిడిపి ప్రయత్నిస్తోంది. బలమైన అభ్యర్థిని బరిలో దించుతోంది. ఎట్టి పరిస్థితుల్లో వంశీ గెలవకూడదు అన్న కృత నిశ్చయంతో టిడిపి ఉంది.గన్నవరం తెలుగుదేశం పార్టీకి కంచుకోట. 2009, 2014, 2019 ఎన్నికల్లో వరుసగా ఆ పార్టీయే గెలుస్తోంది. అయితే ఇందులో రెండుసార్లు వంశి ఎమ్మెల్యేగా గెలవగా.. గత ఎన్నికల్లో గెలిచిన తర్వాత వైసీపీలోకి ఫిరాయించారు. ఈ ఎన్నికల్లో వల్లభనేని వంశీ వైసీపీ అభ్యర్థి అయ్యారు. గత ఎన్నికల్లో ఆయనపై పోటీ చేసిన వైసీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ఇప్పుడు టిడిపి అభ్యర్థిగా మారారు. వంశీ వైసీపీలోకి ఫిరాయించడంతో.. వైసీపీలో ఉన్న యార్లగడ్డ వెంకట్రావును టిడిపిలోకి రప్పించి టికెట్ కట్టబెట్టారు. ప్రస్తుతం ఈ ఇద్దరూ పోటా పోటీగా ప్రచారం చేసుకుంటున్నారు. గెలుపు పై గట్టి ధీమాతో ఉన్నారు.యార్లగడ్డ వెంకట్రావు బలమైన అభ్యర్థి. ఈ నియోజకవర్గ టిడిపికి కంచుకోట కావడంతో కలిసి వచ్చే అంశం. పైగా వల్లభనేని వంశీ మోహన్ చంద్రబాబు భార్యపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో.. నియోజకవర్గంలోని కమ్మ సామాజిక వర్గం ఏకతాటి పైకి వచ్చింది. తెలుగుదేశం పార్టీకి అండగా నిలుస్తోంది. మరోవైపు ప్రభుత్వ వ్యతిరేకత స్పష్టంగా ఉంది. గత ఎన్నికల్లో తక్కువ మెజారిటీతో యార్లగడ్డ వెంకట్రావు ఓడిపోయారు. ఆయనపై ప్రజల్లో సానుభూతి వ్యక్తం అవుతోంది. మరోవైపు వల్లభనేని వంశీ మోహన్ కు వ్యక్తిగత ఇమేజ్ ఉంది. వైసిపి ప్రభుత్వం పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తుండడంతో కలిసి వస్తుందని వంశీ భావిస్తున్నారు. అయితే ఇరుపాక్షాల్లో కూడా విజయంపై ధీమా కనిపిస్తోంది. అందుకే ఇక్కడ గెలుపోటములను అంచనా వేయడం కష్టతరంగా మారుతోంది.

# సంక్షేమ పథకాలు ముంచుతాయా...తేలుస్తాయా

నెల్లూరు, ఏప్రిల్ 19 గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఎదురైన పరిణామాలే.. ఇప్పుడు వైసీపీకి దాపురించాయి. కేంద్రంలోని బిజెపి టిడిపి తో చేతులు కలిపింది. తెలంగాణలో తనకు వ్యతిరేకమైన కాంగ్రెస్ సర్కారు ఉంది. సొంత కుటుంబంలోనే వ్యతిరేకులు ఎక్కువయ్యారు.విపక్షాలన్నీ ఏకమయ్యాయి. ఇన్ని పరిణామాల నడుమ జగన్ ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. దాదాపు ఒంటరి అయ్యారు. గత ఎన్నికలకు ముందు కూడా చంద్రబాబు సేమ్ ఇదే పరిస్థితిని ఎదుర్కొన్నారు. చంద్రబాబు రెక్కలు విరిచి మరి జగన్ ప్రయోజనాల కోసం కేంద్ర పెద్దలతో పాటు కెసిఆర్ పాటుపడ్డారు. కానీ ఈసారి ఒక్క అంశం కూడా జగన్కు కలిసి రావడం లేదు. అందుకే ఆయన కేవలం సంక్షేమ పథకాలపైనే ఆధారపడుతున్నారు. సంక్షేమం పొందిన ప్రతి కుటుంబం తనకు అండగా ఉంటుందని భావిస్తున్నారు. అయితే ఈ క్రమంలో కొన్ని తప్పటడుగులు వేస్తున్నారు. ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగా చాలా సర్వేలు వచ్చాయి. వైసిపి భారీ విక్టరీ సాధిస్తుందని అంచనాలు వెల్లడించాయి. కానీ తెలుగుదేశం పార్టీ లైట్ తీసుకుంది. అవన్నీ పెయిడ్ సర్వేలని కొట్టి పారేసింది. లోటు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని అద్భుతంగా పాలించామని.. మంచి సంక్షేమాన్ని అందించామని.. రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశామని చంద్రబాబు భావించారు. రాజధాని, పోలవరం, విద్యుత్ విషయాల్లో ప్రజలను మెప్పించామని సంతృప్తి పడ్డారు. తామే కొన్ని రకాల సర్వేలు చేపట్టి అనుకూల ప్రకటనలు ఇప్పించుకున్నారు. కానీ ఫలితాలు వచ్చాక తేలింది తన అభిప్రాయం తప్పు అని. తమకంటే ముందు వైసీపీ విష ప్రచారానికి దిగిందని గుర్తించారు. ఇప్పుడు కూడా వైసీపీ చేస్తున్న తప్పిదం అదే.గత ఐదు సంవత్సరాలుగా సంక్షేమ పథకాలను రాజకీయాలకు అతీతంగా అమలు చేశామని.. నేరుగా ప్రజల అకౌంట్లో డబ్బులు వేశామని.. అందుకే అంత తమకే ఓట్లు వేస్తారని వైసీపీ నేతలు ఆశపడుతున్నారు. జాతీయ సర్వేలను తప్పుపడుతున్నారు. కూటమికి అనుకూలంగా వచ్చే సర్వేలను ఫేక్ గా తేల్చుతున్నారు. వాస్తవానికి సర్వే సంస్థలను వైసీపీయే కొనుగోలు చేస్తోందని.. ఆ పార్టీకే అటువంటి ఆలోచన, ఆర్థిక పరిస్థితి ఉందన్నది సగటు ప్రజల్లో ఉన్న అభిప్రాయం. అయితే ప్రభుత్వంపై విపరీతమైన వ్యతిరేకత ఉందని తెలిసి కూడా వైసిపి అనుకూల సర్వే సంస్థలు.. ఏకపక్షంగా ఫలితాలను కట్టబెడుతున్నాయి. ఇక్కడే అనుమానాలకు బలం చేకూరుతోంది. అనుకూలంగా వస్తే ఒకలా..ప్రతికూలంగా వస్తే వైసీపీ వ్యవహరిస్తుండడం కూడా ప్రజల్లోకి బలంగా వెళుతోంది. అంతిమంగా అది వైసీపీకి నష్టం చేకూరుస్తుంది.

## ఇంద్రవెల్లి గాయానికి నేటితో 43 ఏళ్ళు

## -1981 ఏప్రిల్ 20 న జరిగిన యధార్థ ఘటన....

-నేడు ఇంద్రాదేవికి పూజలు చేసి అనంతరం ఇంద్రవెల్లి అమరవీరుల స్మారక స్తూపం వద్ద ఆదివాసీ సాంప్రదయాలతో నివాళులర్పించనున్న ఆదివాసీలు ఇంద్రవెల్లి గాయానికి నేటితో 43ఏళ్ళు .. 1981 ఏప్రిల్ 20 న జరిగిన యధార్థ ఘటన..నేడు ఇంద్రాదేవికి పూజలు చేసి అనంతరం ఇంద్రవెల్లి అమరవీరుల స్మారక స్తూపం వద్ద ఆదివాసీ సాంప్రదయాలతో ఆదివాసీలు నివాళులుఅర్పిస్తారు.

అసలు ఈ ఘటన ఎందుకు జరిగింది.?

1981ఏప్రిల్ 20 ఆరోజు సోమవారం ఇంద్రవెల్లిలో వారసంత.... తమ భూములను అక్రమంగా ధనికులు బాడ బాబులు దోచుకుంటున్నారు, ఎలాగైనా తమ భూములను రక్షించుకోవాలాని రైతుకూలి సంఘంతో సభ ఏర్పాటు చెయటంతో ఈ సభను 144 సెక్షన్ పెట్టి పోలిసులు అనుమతించక పోవటంతో పోలిసులకు ఆదివాసీలకు జరిగిన తోపులాటలో ఓ పోలీసు ఆదివాసీ మహిళపై చేయివేయడంతో తనపై చేయివేసాడని తన మానాన్ని రక్షించుకోవలనుకున్న ఆ మహిళ పోలీసు పై చెయి చేసుకుంది. దీంతో అక్కడ ఉన్న వారంతా తమ ఆదివాసీ మహిళపై చేయివేస్తారా అని కేకలు వేయడంతో వారిద్దరి మధ్య ఘర్షణ నెలకొల్పడంపై పోలీసులు లాటి చార్జ్ చేసారు. దీంతో భాయాందోళనకు గురైన ఆదివాసీలు తమ వ్యవసాయ పనిముట్లతో పోలీసులపై తిరగబడ్డారు ఈ కోణంలోనే ఆ పోలీసు మహిళ ఒంటి పై చేయి వేయడంతో ఆమె తన మానాన్ని రక్షించుకునేందుకు పొలం నుండి తన వెంట తెచ్చుకున్న కోడవలితో ఆ పోలీసును కొట్టడంతో పోలీసులు కాల్పులు జరిపారు ఇలా ఈ ఘటనలో వందలాది మంది అక్కడిక్కడే పోలిసుల కాల్పుల్లో అసువులు బాసారు..కొందరు తీవ్ర గాయాలతో బయటపడి ప్రాణాలను దక్కించుకున్నారు.... ఇందుకు నిదర్శనంగా ఈ అమరవీరుల స్తూపం నిర్మించారు....కానీ నేటికీ వారికి స్వేచ్ఛగా నివాళులర్పించటానికి అనుమతి ఇవ్వకుండా 144 సెక్షన్ పెట్టి షరతులతో కూడిన అనుమతివ్వడం సమంజసం కాదని అంటున్నారు..నేటికి భూముల సమస్యల వలయంలోనే ఉన్నారు ఆదివాసులు.

# మావోయిస్టుల భారీ డంపు స్వాధీనం






కలిమెల ఒడిషా రాష్ట్రం కలిమెల జిల్లా మల్కన్గిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలకనూర్ గ్రామం కూర్మనూర్ సమీపంలోని సనా టేక్గూడ-బెజంగివాడ గ్రామం అడవి ప్రాంతంలో రహదారికి సుమారు 1.8 కిలోమీటర్ల దూరంలో డంపు గుర్తించారు. రెండు మావోయిస్టుల డంప్ నుండి 7ఎస్బిఎంఎల్ గన్నులు, మూడు లీటర్ల టిఫిన్ బాక్సులు రెండు,36 నెంబర్ గల గ్రానైట్లు నాలుగు,2 సోలార్ ఎలక్ట్రిక్ ప్యానెల్స్,ఒక సిలెండర్,7 సీడీలు,స్టీల్ బల్ 500, విద్యుత్ వైరు 20 మీటర్లు స్వాధీనం చేసుకన్నారు. గతంలో ఈ ప్రాంతాలు మావోయిస్టులు, వారి సానుభూతిపరుల ప్రభావం ఎక్కువగా ఈ ప్రాంతంలో పనిచేస్తున్న ఎస్ఎఫ్లు/పోలీసులకు హాని కలిగించేందుకు మావోయిస్టులు ఐఇడిలు, ఐఇడి తయారీ సామగ్రి మరియు ఆయుధాలను ఏకాంత ప్రదేశాల్లో భద్రపరిచారు. సరిహద్దు భద్రతా దళాల కూంబింగ్ లో ఈ డంపులు బయటపడ్డాయి

# ఓటు ఫర్ హోమ్... ఎవరికి ఎలా

విజయవాడ, ఏప్రిల్ 19, ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ అవకాశం ఉంటుంది. రాష్ట్రంలో మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఇంటి వద్ద నుంచి ఓటు వేసే అవకాశం కల్పించింది.ఇంటి వద్ద నుంచి ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ కొందరికే అవకాశం కల్పించింది. పోలింగ్ బూత్ కు రాలేని ప్రత్యేక ప్రతిభావంతులు, వృద్ధులకు మాత్రమే ఈ అవకాశం ఇచ్చింది. పోలింగ్ బూత్ కు వచ్చే వారికి ఈ పోస్టల్ బ్యాలెట్ అవకాశం లేదు. నడవలేని స్థితిలో తీసుకెళ్లలేని వారికి మాత్రమే ఈ సదుపాయం కల్పించింది. పోలింగ్ కేంద్రాల వద్ద కూడా ప్రత్యేక ప్రతిభావంతులకు కావాల్సిన ర్యాంప్ లు, వీల్ చైర్స్ అందుబాటులో ఉంటాయి.ఇంటి నుంచి ఓటు వేసే వారిని ఇప్పటికే ఆయా ఆర్వోల పరిధిలో గుర్తించారు. సంబంధిత ఎన్నికల అధికారులు వారి ఇంటికి వెళ్లి ఫారం 12డి ని అందజేస్తారు. ఈ ఫారం నింపి తమ బీఎల్వో లకు అందజేయాల్సి ఉంటుంది. దరఖాస్తు ను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం అర్హులైతే తప్పకుండా పోస్టల్ బ్యాలెట్ ను వారికి అందజేస్తారు. దరఖాస్తు సమయంలో పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేస్తామని చెబితే అలాంటి వారికి ఫారం 12డి ఇవ్వరు.ఇంటి నుంచి ఓటు వేసే అవకాశం పొందిన అర్హులు నుంచి రహస్య పద్ధతిలో ఓటింగ్ నిర్వహించేందుకు నోడల్ అధికారులను ఆయా జిల్లా ఎన్నికల అధికారులు నియమించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనం లో ఓటర్ నివాసానికి పోలింగ్ సిబ్బంది చేరుకుంటారు. ఈ సిబ్బందిలో ఇద్దరు పోలింగ్ అధికారులు, ఒక పోలీస్ శాఖ సిబ్బంది, ఒక వీడియో గ్రాఫర్ ఉంటారు. ముద్రించిన పోస్టల్ బ్యాలెట్ ను వారికి అందించి రహస్యంగా ఓటు వేయిస్తారు. దానిని ఓటర్ బ్యాలెట్ బాక్స్ లో వేసేంత వరకు అంత రహస్యంగా ఉంటుంది. ఓటింగ్ ముందస్తుగా జరుగుతుంది. దీనికి సంబంధించిన వివరాల కోసం మీ పరిధిలోని బీఎల్వోను సంప్రదించగలరు.

# 97 కోట్ల శిల్పాశెట్టి ఆస్తులు ఫ్రీజ్

ముంబై, ఏప్రిల్ 19,ఆర్థిక నేరాలకు పాల్పడే వారి పట్ల ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు ఉక్కు పాదం మోపుతున్నారు. ఏమాత్రం చిన్న లొసుగు దొరికినా వదిలిపెట్టడం లేదు. ఇటీవల ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దగ్గర నుంచి మొదలుపెడితే భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వరకు ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు ఎవరినీ వదిలిపెట్టడం లేదు. అయితే తాజాగా ఈ జాబితాలో బాలీవుడ్ నటి శిల్పా శెట్టి, ఆమె భర్త రాజ్ కుంద్రా చేరారు. బిట్ కాయిన్స్ కు సంబంధించి చేసిన మోసంలో గతంలోనే ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో దర్యాప్తును ప్రారంభించారు. అంతేకాకుండా శిల్పా శెట్టి దంపతులపై చర్యలు ప్రారంభించారు. శిల్ప భర్త రాజ్ కుంద్రా కు చెందిన 97.79 కోట్ల స్థిర, చరాస్తులను అటాచ్ చేశారు. అందులో ముంబై మహానగరంలోని జుహు ప్రాంతంలో ఓ నివాస ఫ్లాట్ శిల్ప పేరు మీద ఉంది. దాంతోపాటు పూణేలో ఓ బంగ్లా, రాజ్ పేరు మీద ఉన్న ఈక్విటీ షేర్లను అటాచ్ చేసినట్టు ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు ప్రకటించారు.ముంబై నగరానికి చెందిన వేరియబుల్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ 2017 లో గెయిన్ బిట్ కాయిన్ పేరుతో మోసపూరిత పథకాన్ని నిర్వహించింది. బిట్ కాయిన్ లో పెట్టుబడులు పెడితే నెలకు పది శాతం లాభాలు వస్తాయని ఆశపెట్టింది. మల్టీ లెవెల్ పద్ధతిలో ఏజెంట్లను నియమించుకొని ముంబై, ఢిల్లీ మహానగరంలోని అమాయకుల నుంచి 6,600 కోట్లు వసూలు చేసింది. ఈ వ్యవహారం బయటకి రావడంతో.. ఆ సంస్థకు సంబంధించిన ప్రమోటర్లపై ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు కేసు నమోదు చేశారు.ఈ వ్యవహారంలో అమిత్ భరద్వాజ్ కీలకంగా వ్యవహరించారు. అమిత్ నుంచి శిల్ప భర్త రాజ్ 285 బిట్ కాయిన్లు తీసుకున్నట్టు ఎన్ ఫోర్స్ మెంట్ అధికారుల విచారణలో తేలింది. ఈ బిట్ కాయిన్ల ద్వారా రాజ్ ఉక్రెయిన్ లో మైనింగ్ ఫామ్ ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రూపొందించుకున్నట్టు సమాచారం. అయితే ఇప్పటికీ ఈ కాయిన్లు అతడి వద్ద ఉన్నాయని, ప్రస్తుత మార్కెట్ అంచనా ప్రకారం వాటి విలువ 150 కోట్ల వరకు ఉంటుందని సమాచారం. ఈ క్రమంలోనే కేసు దర్యాప్తులో భాగంగా రాజ్ ఆస్తులను ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు అటాచ్ చేశారు. దీంతో బాలీవుడ్ లో ఒక్కసారిగా కలకలం నెలకొంది.

# బూడిద లారీలను నియంత్రించండి
# ఇల్లంద గ్రామస్థుల అందోళన

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో డస్ట్ లారీలతో స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఖమ్మం రహదారిపై గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. బూడిద రవాణా లారీలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై గ్రామస్తులు ఆందోళనకు దిగారు. గత కొన్ని రోజులుగా వందలాది లారీలలో రామగుండం నుండి ఖమ్మం వైపు బొగ్గు బూడిద తరలిస్తున్నారు. ఈ క్రమంలో సరైన జాగ్రత్త చర్యలు తీసుకోకపవడం వల్ల ఆ బూడిద జాతీయ రహదారిపై పడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వర్ధన్నపేట మండలం ఇల్లంద జాతీయ రహదారిపై గ్రామస్తులు ఆందోళన చేశారు బొగ్గు బూడిద కారణంగా వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరుగుతున్నాయని.. వాహనాలు వేగానికి బూడిద కళ్ళల్లో పడి అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి బొగ్గు బూడిద రవాణాను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. గ్రామస్తుల ఆందోళనలతో సుమారు గంటన్నర పాటు వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఆందోళనకారులకు సర్దు చెప్పి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు.

# సవాళ్లుగా మారుతున్న వాతావరణ మార్పులు

వాతావరణ మార్పులతో ఇప్పటికే భూమి అట్టుడుకుతోంది. అకాల వర్షాలు, కరవు పరిస్థితులు అల్లాడిస్తున్నాయి. వాతావరణ మార్పులు ఇప్పుడు భూ ప్రపంచానికి అనేక సవాళ్లను విసురుతున్నాయి. ఇటు భూమి పైన, అటు సముద్రాలపైనా కూడా దీని ప్రభావం పడే అవకాశం ఉంది. ఈ మార్పులు వల్ల వాతావరణంలో వేడిమి పెరిగి ప్రకృతి వైపరీత్యాలు జరిగే ఆస్కారం ఉంది. గ్రీన్హౌస్ వాయువుల వల్ల సమయాభావం లేకుండా కాలక్రమం మారే పరిస్థితి తలెత్తవచ్చు.అటు హిమాలయ పర్వతాలు కూడా కరిగిపోతున్నాయంటే భూతాపం ఎంతగా పెరుగుతోందో అర్థం చేసుకోవచ్చు. హిమాలయాల కారణంగానే ఇండో గంగాటిక్ ఏర్పడ్డాయి. పంజాబ్, హరియాణా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బిహార్, ఝార్ఖండ్, వెస్ట్ బెంగాల్, అసోం రాష్ట్రాలు ఈ మైదానాల్లోనే ఉన్నాయి. అయితే...ఇప్పుడీ ప్రాంతాలన్నింటిపైనా వాతావరణ మార్పుల ప్రభావం పడుతోంది.ఐఐటీ కి చెందిన కొందరు సైంటిస్ట్లు ఈ హెచ్చరికలు చేశారు. ఇండస్, గంగా నదీ పరివాహక ప్రాంతాల్లో త్వరలోనే పరిస్థితులు దారుణంగా మారే ప్రమాదముందని చెబుతున్నారు. విపరీతమైన ఉష్ణోగ్రతలు ఇప్పటికే ఇబ్బంది పెడుతున్నాయని, ఇది పోనుపోను అతి పెద్ద సమస్యగా మారుతుందని అంటున్నారు. అనుకోని కరవు, వడగాలులు, ఉన్నట్టుండి భారీ వర్షాలు, విపరీతమైన ఉష్ణోగ్రతలు...ఇలా ఆ ప్రభావాలు కనిపిస్తాయని వాళ్ల అధ్యయనం చెబుతోంది. జనాభా పెరుగుదల, వాతావరణంలోకి కర్బన ఉద్గారాలు భారీ విడుదలవుతుండడం లాంటి పరిణామాలతో ఇది మరింత సంక్లిష్టంగా మారే అవకాశాలున్నాయి. క్రమంగా ఇండస్-గంగా నదీ మైదానాల్లోని ప్రాంతాలన్నీ హాట్స్పాట్లుగా మారొచ్చని హెచ్చరిస్తున్నారు సైంటిస్ట్లు. ఇప్పటికే ని హాట్స్పాట్గా గుర్తించారు. ప్రపంచంలోనే అత్యధిక జనాభాలో ఉన్న ఈ ప్రాంతంలో ఇలాంటి సవాళ్లు ఎదురైతే కష్టమే అంటున్నారు. ఈ ప్రాంతాల్లో బియ్యం, గోధుమలు ఎక్కువగా పండుతాయి.

వాతావరణ మార్పులు తీవ్రమైతే ఈ పంటల దిగుబడిపై ప్రభావం పడే ప్రమాదముంది. అయితే...ఈ సమస్యల్ని ఎదుర్కోడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో కూడా సైంటిస్ట్లు కొన్ని సూచనలు చేస్తున్నారు. గ్రీన్ హౌస్ ఉద్గారాలు అనేవి సమస్త భూ మండలాన్ని నాశనం చేస్తాయి. ఎందుకంటే ఈ వాయువులు వాతావరణంలో వేడిని పెంచేసి వాతావరణ మార్పులను కారణమవుతున్నాయి. అందుకే ఈ మధ్యకాలంలో సాధారణం కన్నా ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి.ముఖ్యంగా వీటి దెబ్బకు దక్షిణాది రాష్ట్రాల్లో వేడిమి పెరిగి జంతుజీవాలు విలవిలలాడుతున్నాయి. అయితే ఈ వాతావరణంలో విపరీతమైన వేడికి గల కారణాలేంటి? అధిక ఉష్ణోగ్రతలతో వాతావరణంలో మార్పులు ఎలా ఉంటాయి? ఎల్నినో ప్రభావం ఎంతవరకు ఉండొచ్చు? వ్యవసాయ ఉత్పత్తిపై వాతావరణ మార్పుల ప్రభావం ఏ మేరకు ఉంటాయి? అనే అంశాలపై ప్రముఖ వాతావరణ శాస్త్రవేత్త, ముంబయి ఐఐటీ ప్రొఫెసర్ రఘు మాట్లాడారు. కాలాలకు అనుగుణంగా వాతావరణంలో వేడి పెరగడం సాధారణ ప్రక్రియే. మార్చి, ఏప్రిల్, మే మాసాలలో కొన్నిసార్లు జూన్లో అధిక ఉష్ణోగ్రతలు ఉంటాయి. వర్షాకాలం వాటిని చల్లబరుస్తుంది. కానీ సాధారణ కంటే వర్షాలు తక్కువగా కురిసినప్పుడు మాత్రం వాతావరణం వేడిగా ఉంటుంది. ఎడారి ప్రాంతాలు, వెచ్చటి వాతావరణం ఉండే సముద్రాలు, కొన్నిసార్లు స్థానిక పరిస్థితులతో వాటిల్లే మార్పుల ఫలితంగా అధిక ఉష్ణోగ్రతలకు అవకాశాలు ఉంటాయి. దేశంలో పలుచోట్ల ఇప్పుడు అలాంటి పరిస్థితుల్ని చూస్తున్నాం. 10 సంవత్సరాలకు ఓసారి జరిగే వాతావరణ మార్పులు కొన్నిసార్లు మూడు సంవత్సరాలకే వస్తున్నాయి.అధిక ఉష్ణోగ్రతలతో వాతావరణంలో మార్పులు ఎలా ఉంటాయి?: గ్రీన్హౌస్ వాయువులు పెరగడం కూడా వాతావరణ మార్పులకు దారితీస్తుంది. ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. నీటి ఆవిరి అధికం అవుతుంది. వాతావరణంలో తేమ కూడా పెరుగుతుంది. గాలులు సైతం అధిక ఉష్ణోగ్రతలకు కారణం అవుతాయి. మధ్య తూర్పు దేశాల్లో వాతావరణం వేడిగా ఉంటుంది. దాంతో అరేబియా సముద్రం వెచ్చగా ఉంటుంది. ఆ కారణాలతో మనదేశంలోని చాలా ప్రాంతాల్లో వేడి పెరుగుతోంది. అటవీ ప్రాంతాల్లో చెట్లు నరికివేస్తుండటం కూడా ఉష్ణోగ్రతలు పెరగడానికి కారణమే. చెట్లను కాపాడుకోవాలి. పెద్ద సంఖ్యలో మొక్కలను నాటాలిదానివల్లే దేశంలో చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. హిందూ మహాసముద్రంలో ఇది వేడిని పెంచుతుంది. ఎల్ నినోతో వడగాలులకూ అవకాశం ఉంది. ఈ అంశంపై పూర్తిస్థాయిలో దృష్టి సారించాలి. అధిక ఉష్ణోగ్రతలు, వడగాలుల వంటి వాటిపై యంత్రాంగం ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలి. విస్తృత ప్రచారమూ అవసరం. పాఠశాలలు, ఆసుపత్రులు, పంచాయతీలకు ముందే సమాచారం ఇవ్వాలి.సీజన్ల వారీగా వచ్చే వాతావరణ మార్పులు, వడగాలుల హెచ్చరికల గురించి ప్రజలకు అవగాహన కలిగించాలి. వాటిని తెలుసుకొని ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలి. అధిక ఉష్ణోగ్రతలు, వడగాలుల హెచ్చరికల సమయంలో వృద్ధులను, పిల్లలను బయటకు వెళ్లకుండా చూసుకోవాలి. బహిరంగ ప్రదేశాల్లో పనిచేసేవారు తీవ్ర ఎండల ప్రభావానికి గురికాకుండా జాగ్రత్తపడాలి. వడగాలుల ప్రభావానికి గురైతే ఆసుపత్రికి సకాలంలో చేర్చడం చాలా ముఖ్యం. అందుకు తగిన ఏర్పాట్లు అవసరం. అధిక వర్షాలు లేదంటే వర్షాభావ పరిస్థితులతో పంటల నష్టం జరుగుతుంది. అయితే వానాకాలంలో కురిసే వర్షం నీటిని నిల్వ చేసుకోవాలి.

తద్వారా వర్షాభావ పరిస్థితులు వచ్చినా ఇబ్బంది లేకుండా నీటిని వాడుకోవచ్చని" ప్రొఫెసర్ రఘు ముర్తుగుద్దె చెప్పారు.ఉష్ణోగ్రతలు, కరవులనూ తట్టుకుని నిలబడగలిగే విత్తనాలనే చల్లడం, వరదల్ని తట్టుకునేలా డ్యామ్లు నిర్మించడం, వర్షాకాలంలో ఆ నీటికి పెద్ద ఎత్తున నిల్వ చేసుకోవడం లాంటివి చేయాలని సూచిస్తున్నారు. గ్లోబల్ వార్మింగ్ పెరుగుతున్న ఈ సమయంలో ఇలాంటి చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేస్తున్నారు.

# బంగారం కొంటే... లక్షాధికారి కావొచ్చు

ముంబై, ఏప్రిల్ 19,మిడిల్ ఈస్ట్లో ఏర్పడిన ఉద్రిక్తతలు మన ఇంట్లో వేడి పుట్టిస్తున్నాయి. ముఖ్యంగా పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలకు సిద్ధమవుతున్న వాళ్లకు ఇదో బ్యాడ్ న్యూస్ అని చెప్పవచ్చు. కొన్ని నెలల నుంచి పెరుగుతూ వస్తున్న బంగారం పరుగు ఇప్పట్లో ఆగబోదంటున్నారు నిపుణులు. ఇప్పుడున్న ఔన్స్ రేటుపై మరో 25 శాతం పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. మిడిల్ ఈస్ట్లో ఉన్న పరిస్థితులు, బలహీనమైన మానిటరీ పాలసీ కారణంగా పసుపు లోహం పట్టు చిక్కడం లేదు. ఇప్పుడు అది మరింతగా పెరిగిపోతుందని సిటీ స్ట్రటజీసంస్థ అంచనా వేస్తోంది. గత వారం 2400 డాలర్ల మేర పెరిగిన ఔన్స్ బంగారం ధర 3000 దాటే సూచనలు స్పష్టంగా ఉన్నాయని అంటున్నారు ఆర్థిక నిపుణులు. ఆరు నుంచి 18 నెలల్లో ఔన్స్ బంగారం ధర 3000డాలర్లకు చేరుతుందని సిటీ స్ట్రాటజీ సంస్థ చీఫ్ ఆకాష్ పేర్కొన్నారు. ఈ అంచనాతోనే తాము పెట్టుకున్న లక్ష్యాలను కూడా సవరించుకుందీ సంస్థ. 2024లో చేసిన అంచనాను 2350 డాలర్లకు 2025 నాటి ప్రైస్ను 2500కు సవరించుకుంది. ప్రస్తుత పరిస్థితులు చూస్తే 2024 ఏడాది చివరి నాటికి ఔన్స్ ధర 2500 డాలర్లుకు చేరుకుంటుందని అంటున్నారు. ఇప్పుడు పసిడి పరుగుకు ఈ మధ్య అంతర్జాతీయంగా చోటు చేసుకున్న పరిణామాలు ఆజ్యం పోశాయి అంటున్నారు. రికార్డ్ ఈక్విటీ ఇండెక్స్ స్థాయిలతో సమానంగా పెరుగుతోంది. వీటన్నింటి ఫలితంగానే భవిష్యత్లో కూడా బంగారం రేట్ రాకెట్ మాదిరి దూసుకెళ్తుందని అంటున్నారు.ఇజ్రాయెల్పై ఇరాన్ దాడితో ప్రపంచంలో ఒక్కసారిగా భయం మొదలైంది. నిత్యవసరాల ముఖ్యంగా ఆయిల్ వంటి ధరలపై అనేక అనమానాలు నెలకొన్నాయి. ఈ పరిస్థితుల్లో సురక్షితమైన బంగారం లాంటి ఆస్తుల కొనుగోలు ఎక్కువైంది. అందుకే బంగారం ధరలకు ఒక్కసారిగా రెక్కలు వచ్చాయి. అంత కంటే ముందు నుంచే బంగారం ధరల్లో స్వల్ప పెరుగుదల కనిపించింది. మిడిల్ ఈస్టులో రాజకీయ పరిస్థితులతో ఆ పెరుగుదలో భారీ మార్పు కనిపిస్తోంది. అమెరికా ఫదరల్ బ్యాంక్ వడ్డీ రేట్లను తగ్గిస్తుందనే అంచనాలు కూడా బంగారం రేట్ పెరుగుదలకు ఆజ్యం పోశాయి. ఇవాళ ఔన్ బంగారం ధర 2,379.49 డాలర్లు ఉంది. నిన్నటితో పోల్చుకుంటే 11.52 డాలర్ల పెరుగుదల కనిపించింది. కానీ ఇండియాలో మాత్రం బంగారం ధర మూడు వందల రూపాయలకుపైగా తగ్గింది. ప్రస్తుతం 22 క్యారెట్ల పది గ్రాముల బంగారం 67వేల 650 ఉంది. 24 క్యారెట్ల బంగారం ధర 330 రూపాయలు తగ్గింది. ప్రస్తుతం 73,800 రూపాయలు ఉంది.

# కుక్కల దాడిలో జింక మృతి

రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం మక్తగూడ గ్రామం పరిధిలో కుక్కల దాడికి అడవి జింక మృతి చెందింది.. గ్రామ శివారు లోని పొలాల లోకి జింక రావడం తో జింక పై కుక్కలు దాడి చేశాయి..దాడి చేస్తుండడంతో అక్కడే పొలం లో పని చేస్తున్న రైతులు బెదిరించడం తో కుక్కలు పారిపోయాయి. కాని అప్పటికే కుక్కల దాడి లో తీవ్ర గాయాలు అయిన జింక అక్కడే మృతి చెందింది. అటవీ శాఖ అధికారుల కు సమాచారం తెలియజేయడం తో వారు మృతి చెందిన జింకను పరిశీలన చేసి వారి వెంట తీసుకొని వెళ్లారు

# సమ్మర్ స్విమ్మింగ్ ఫూల్స్ కు
# చాలా డిమాండ్

హైదరాబాద్, ఏప్రిల్ 19 హైదరాబాద్ స్విమ్మింగ్ ఫూల్స్?లో చిన్న, పెద్ద అనే వయసు తేడా లేకుండా ఈత నేర్చుకోవడానికి ఇంట్రెస్ట్ చూపుతున్నారు నగరవాసులు. దీనితో స్విమ్మింగ్ పూల్స్ అన్నీ ఈతగాళ్లతో కలకలాడుతున్నాయి. ఈత నేర్పించాలని ఉద్దేశంతో తల్లిదండ్రులు పిల్లలను స్విమ్మింగ్ పూల్?కు తీసుకొస్తారు. సిమ్మింగ్ నేర్చుకోవాలనుకునే వారికి ఎండాకాలం ఓ చక్కని అవకాశం. ముఖ్యంగా వేసవి సెలవుల్లో స్విమ్మింగ్?పై విద్యార్థులు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. దీంతో సిటీలోని స్విమ్మింగ్ పూల్ అన్ని ఉదయం, సాయంత్రం వేళలో ఫుల్ రద్దీగా కనిపిస్తున్నాయి. చిన్న, పెద్ద తేడా లేకుండా స్విమ్మింగ్ పూల్స్?లో ఈత నేర్చుకుంటున్నారు నగరవాసులు. సిమ్మింగ్ చేయడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి అంటున్నారు పబ్లిక్. ఈత కొట్టడం వల్ల శరీరానికి మంచి వ్యాయామం, దొరుకుతుంది. బాడీ ఫిట్?గా, మంచి ఆకృతిలో ఉంటుందని చెబుతున్నారు. దినచర్యలో భాగంగా డైలీ ఒకసారి స్విమ్మింగ్ చేయాలంటున్నారు ఈతగాళ్లు. స్విమ్మింగ్ చేయడం వల్ల కొన్ని జబ్బులకు, మెంటల్ టెన్షన్?లకు దూరంగా ఉండవచ్చని చెబుతున్నారు నిర్వాహకులు. స్విమ్మింగ్ పూల్స్?లో ఈత నేర్చుకోవడం ఎంతో హ్యాపీగా ఉందంటున్నారు చిన్నారులు.సిటీలో ఎండలు ఎక్కువ కావడంతో ఇప్పుడిప్పుడే స్విమ్మింగ్ పూల్స్?కు క్యూ కడుతున్నారు నగరవాసులు. మరికొన్ని రోజులు అయితే పిల్లలకి ఎగ్జామ్స్ అయిపోయి వేసవి సెలవులు రావడంతో పిల్లలు భారీగా పెరిగే అవకాశం ఉందంటున్నారు నిర్వాహకులు. గంటకు రూ.200 రూపాయాలు ఫీజు ఉంటుందని.. మంత్లీ కార్డు తీసుకుంటే రూ.3500 నుండి రూ.4000 రూపాయలు ఫీజు తీసుకుంటున్నామని చెప్పుకొచ్చారు ఆర్గనైజర్స్. ప్రస్తుతం అయితే డైలీ స్విమ్మింగ్?కు 100 మంది వరకు వస్తున్నారన్నారు. డైలీ 10% స్విమ్మింగ్ పూల్ వాటర్?ను చేంజ్ చేస్తున్నామని తెలిపారు. చిన్నపిల్లలకు ఈత నేర్పడానికి స్విమ్మింగ్ పూల్?లో ప్రత్యేకంగా కోచ్?లు ఉంటారని చెబుతున్నారు. ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 3 నుండి రాత్రి 8 గంటల వరకు స్విమ్మింగ్ పూల్ అందుబాటులో ఉంచుతున్నామంటున్నారు. కొందరు ఈతను నేర్చుకుందామని స్విమ్మింగ్ పూల్?కు వెళ్తే మరి కొందరు వేసవి నుండి ఉపశమనం పొందడానికి చిన్న, పెద్ద తేడా లేకుండా స్మిమ్మింగ్ పూల్ వైపు చూస్తున్నారు. దీంతో హైదరాబాద్ సిటీ స్విమ్మింగ్ ఫూల్స్?కు పెద్ద ఎత్తున డిమాండ్ పెరిగింది

# నేరగాళ్లపై ఈడీ ఉక్కుపాదం


## 10 ఏళ్ల కాలంలో లక్ష కోట్ల ఆస్తులు జప్తు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19,ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు జోరు చూపిస్తున్నారు. సోదాలు, అరెస్టులు, తనిఖీల పేరుతో అడ్డన్నదే లేకుండా ఆర్థిక నేరగాళ్లపై ఉక్కు పాదం మోపుతున్నారు. ఇటీవల ఢిల్లీ మద్యం కుంభకోణంలో భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం ద్వారా సంచలనం సృష్టించిన ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు.. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ను చెరసాలకు పంపి పెను ప్రకంపనలకు నాంది పలికారు. స్వతంత్ర భారత చరిత్రలోనే ఒక ముఖ్యమంత్రిని జైల్లో వేసిన ఘనతను ఎన్ఫోర్స్మెంట్ అధికారులు లిఖించారుఎన్ ఫోర్స్ మెంట్ అధికారుల జోరు గత పది సంవత్సరాల నుంచి పెరిగింది. సోదాలు, అరెస్టుల సంఖ్య తారాస్థాయికి చేరింది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పోల్చి చూస్తే భారతీయ జనతా పార్టీ పరిపాలనలోనే దేశవ్యాప్తంగా 86 రెట్లు ఎక్కువగా ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు సోదాలు జరిపారు. అరెస్టులు కూడా 24 రేట్లు అధికంగా చోటుచేసుకున్నాయి.

ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2024 వరకు గణాంకాలను పరిశీలిస్తే.. మనీ లాండరింగ్ కేసులను కట్టడి చేసేందుకు తాము ఈ చర్యలు తీసుకున్నామని ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు వెల్లడించారు. ప్రతిపక్షాలు ఎన్ ఫోర్స్ మెంట్ అధికారుల పై విమర్శలు చేస్తున్నప్పటికీ.. వారు చట్టం ప్రకారం నడుచుకుంటున్నారని భారతీయ జనతా పార్టీ సమర్థిస్తోంది.కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో 1, 797 కేసులను ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు నమోదు చేశారు.. భారతీయ జనతా పార్టీ పరిపాలనా కాలంలో ఆ సంఖ్య 5,155 కు చేరుకుంది. అంటే దాదాపు కేసుల నమోదులో మూడు రెట్ల వృద్ధి నమోదయింది.సోదాల విషయంలో ఏకంగా 86 రెట్ల వృద్ధి నమోదయింది. 2014 నుంచి 24 మధ్యకాలంలో దేశవ్యాప్తంగా 7,264 సోదాలను ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు నిర్వహించారు. అంతకుముందు సోదాల సంఖ్య 84 మాత్రమే ఉండడం విశేషం.2005లో ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ యాక్ట్ అమల్లోకి వచ్చినప్పటికీ.. 2014 నుంచి శిక్ష పడటం మొదలైంది. ఇప్పటివరకు 63 మంది దోషులుగా తేలారు.నరేంద్ర మోడీ పరిపాలన కాలంలో 755 మందిని ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు అరెస్టు చేశారు. 1,21,618 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేశారు. యూపీఏ హయాంలో 29 అరెస్టులు జరిగాయి. జప్తు చేసిన ఆస్తుల మొత్తం 5,086.43 కోట్లు మాత్రమే. అంటే బిజెపి హయాంలో అరెస్టులు 26 రెట్లు, ఆస్తుల జప్తులు 24 రెట్లు పెరిగాయి.ఇక స్థిర, చర ఆస్తుల జప్తునకు సంబంధించి 10 సంవత్సరాలలో 1971 ఉత్తర్వులను ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు జారీ చేశారు. యూపీఏ హయాంలో ఆ సంఖ్య కేవలం 311 గా ఉంది. గత పదేళ్లలో చార్జ్ షీట్ల సంఖ్య 12 రెట్లు పెరిగింది.. యూపీఏ హయాంలో 102 చార్జ్ షీట్లు మాత్రమే దాఖలయ్యాయి. బిజెపి హయాంలో ఏకంగా 1,281 చార్జ్ షీట్లు నమోదయ్యాయి.ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ నేరాల కింద 15,710.96 కోట్ల విలువైన ఆస్తులు జప్తు చేసేందుకు న్యాయస్థానం నుంచి ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు అనుమతి పొందారు. మొత్తం జప్తు చేసిన ఆస్తుల్లో తిరిగి 16,404.19 కోట్ల ఆస్తులను ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు తిరిగి వెనక్కి ఇచ్చేశారు.ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ యాక్ట్ కింద నగదును జప్తు చేసే అధికారం ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులకు ఉంది.

10 సంవత్సరాలలో 2,310 కోట్ల విలువైన భారత, విదేశీ కరెన్సీని ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ పరిపాలన కాలంలో కేవలం 43 లక్షలు మాత్రమే నగదు జప్తు చేశారు.2014 నుంచి 24 మధ్యకాలంలో మన దేశాన్ని వదిలి వెళ్లిపోయిన నిందితులను పట్టుకునేందుకు ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు 24 ఇంటర్ పోల్ సంస్థ ద్వారా రెడ్ నోటీసులు జారీ చేశారు. 43 మంది నిందితులను అప్పగించాలని కోరుతూ వివిధ దేశాలకు లేఖలు రాశారు. అయితే ఇటువంటి చర్యలు కాంగ్రెస్ పార్టీ పరిపాలన సమయంలో తీసుకోలేదు.ఆర్థిక నేరాలకు సంబంధించి అభియోగాలు ఎదుర్కొంటున్న నలుగురు నిందితులను మన దేశానికి రప్పించడంలో ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు విజయవంతమయ్యారు. విజయ్ మాల్యా, నీరవ్ మోడీ, సంజయ్ బండారి కి వ్యతిరేకంగా ఇలాంటి ఉత్తర్వులను సాధించడంలో ఎన్ ఫోర్స్ మెంట్ విభాగం విజయం సాధించింది.

# రంగంలో దిగిన అమిత్ షా



హైదరాబాద్, ఏప్రిల్ 19 సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేసింది. ఏప్రిల్ 18 నుంచి 25వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. బీజేపీ నుంచి కొందరు ఎంపీ అభ్యర్థులు తొలిరోజే నామినేషన్ వేయబోతున్నారు. తర్వాత ప్రచారం జోరు పెరగనుంది. అన్ని పార్టీలు కూడా ఇక ప్రచార జోరు పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణలో మరోసారి బీజేపీ?బీఆర్ఎస్ పొత్తు అంశాన్ని ప్రచారాస్త్రంగా వాడుకోవాలని చూస్తున్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఈ ప్రచారం కాంగ్రెస్‌కు బాగా కలిసి వచ్చింది. బీజేపీ?బీఆర్ఎస్ మధ్య రహస్య ఒప్పందం ఉన్నట్లు ప్రజలను నమ్మించడంలో కాంగ్రెస్ సక్సెస్ అయింది. ఫలితంగా బీజేపీకి నాలుగైదు సీట్లు తగ్గాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. బీఆర్ఎస్ ప్రతిపక్షానికి పరిమితమైంది.తెలంగాణలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చిన అస్త్రాన్నే మళ్లీ లోక్‌సభ ఎన్నికల్లో ప్రయోగించాలని సీఎం రేవంత్‌రెడ్డి చూస్తున్నారు. బీఆర్ఎస్?బీజేపీ మధ్య రహస్య ఒప్పందం కొనసాగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి మరోమారు ఆరోపించారు. ఇందులో భాగంగానే బీఆర్ఎస్ మల్కాజిగిరి, భువనగిరి, జహీరాబాద్, చేవెళ్ల, మహబూబ్‌నగర్ నియోజకవర్గాల్లో బలహీనమైన అభ్యర్థులను బరిలో దింపారని ఆరోపించారు. మరోవైపు ఆ పార్టీ కీలక నేతలు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులు ఆ నియోజకవర్గాల్లో ప్రచారం కూడా చేయడం లేదని పేర్కొన్నారు. బీజేపీకి పరోక్షంగా సహకరిస్తున్నారని తెలిపారు.ఇక కేసీఆర్ కూతురు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్ట్ అయింది. ప్రస్తుతం తిహార్‌జైల్లో ఉంది. తన కూతురుకు బెయిల్ ఇప్పించుకునేందుకు కేసీఆర బీజేపీతో డీల్ కుదుర్చుకున్నారని కూడా సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్‌ను లోక్‌సభ ఎన్నిల్లో ఓడించాలని కోరుతున్నారు.

ఇదిలా ఉంటే.. సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ఆరోపణలను ఇటు బీజేపీ, అటు బీఆర్ఎస్ ముఖ్యనేతలెవరూ ఖండించకపోవడంతో మరోమారు ఈ ఆరోపణలతో రెండు పార్టీలకు నష్టం జరుగుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పార్టీ కేడర్‌లోనూ రేవంత్ ఆరోపణలపై ఆందోళన వ్యక్తమవుతోంది. రేవంత్‌రెడ్డి ఆరోపణల్లో నిజం ఉందా అన్న చర్చ జరుగుతోంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇలాంటి ఆరోపణలను తెలంగాణ ప్రజలు విశ్వసించారని, బీజేపీకి తీవ్ర నష్టం చేసిందని ఆ పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు. రేవంత్‌రెడ్డి మరోసారి వ్యూహాత్మకంగానే ఈ ఆరోపణలు చేస్తున్నారని కొందమంది పేర్కొంటున్నారు.రేవంత్‌రెడ్డి ఆరోపణల నేపథ్యం.. గత అనుభవం దృష్టా బీజపీ నాయకత్వం అలర్ట్ అయింది. లోక్‌సభ ఎన్నికల వేళ రేవంత్ ఆరోపణలు తిప్పికొట్టేందుకు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా స్వయంగా రంగంలోకి దిగారు. తెలంగాణలో బీజేపీ ప్రచారం తీరుతోపాటు, కాంగ్రెస్, బీఆర్ఎస్ చేస్తున్న తప్పుడుప్రచారాన్ని పరిశీలిస్తున్నారు. స్థానిక నేతలు తాజాగా రేవంత్ చేసిన ఆరోపణలను షా దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్థానిక పరిస్థితులకు అనుగుణంగా అభ్యర్థులకు ఆయన సూచనలు, సలహాలు ఇస్తున్నారు.వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా 370 సీట్లు గెలవాలని లక్ష్యంగా పెట్టుకున్న బీజేపీ తెలంగాణలో 10 స్థానాలపై కన్నేసింది. కచ్చితంగా గెలుస్తామని లెక్కలు వేసుకుంటోంది. ఈ క్రమంలో అమిత్‌షా ప్రత్యేక వ్యూహాలు సిద్ధం చేస్తున్నారు. రేవంత్ ఆరోపణల ప్రభావం ఈసారి పెద్దగా ఉండబోదని అంచనా వేస్తున్నారు. బీజేపీపై ప్రజలు నమ్మకంతో ఉన్నారని ఆ నమ్మకాన్ని మరింత పెంచేలా పనిచేయాలని సూచిస్తున్నారు. పార్టీలో చేరికలపైనా దృష్టి పెట్టాలంటున్నారు. మారుతున్న రాజకీయాలపై అప్రమత్తంగా ఉండాలని పేర్కొంటున్నారు. ఈమేరకు ఎప్పటికప్పుడు సూచనలు చేస్తున్నారు.ఇదిలా ఉండగా మహబూబ్‌నగర్, మెదక్, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గాలకు చెందిన బీఆర్ఎస్ నేతలు గత పదిరోజులుగా కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఇందులో గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసిన 9 మంది ఉన్నారు. దీంతో ఈ విషయాన్ని బీజేపీ నేతలు అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు. బీజేపీ నేతలకు కూడా కాంగ్రెస్ గాలం వేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో బీజేపీ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది అన్నది ఆసక్తికరంగా మారింది.

## మేడిగడ్డకు రిపేర్లు.. బ్యారేజీ పునరుద్ధరణకు ఎల్అండ్‌టీ ఓకే?

కరీంనగర్, ఏప్రిల్ 19 కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డలోని మూడు పిల్లర్లు కుంగిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కాఫర్ డ్యాం కట్టేందుకు నిర్మాణ సంస్థ ముందుకొచ్చినట్లు తెలిసింది. మేడిగడ్డ బ్యారేజీలోని 7వ బ్లాక్ దగ్గర మూడు పిల్లర్లపై కాఫర్ డ్యామ్‌ను ఎల్అండ్‌టీ సంస్థ నిర్మించబోతున్నది. మరమ్మతులకు అయ్యే ఖర్చు అంతా తామే భరిస్తామని నిర్మాణ సంస్థ ముందుకువచ్చినట్లు సమాచారం. ప్రస్తుతం వరదలు వచ్చేలోపు మేడిగడ్డ బ్యారేజీ 7వ బ్లాక్‌లోని 19, 20, 21 పిల్లర్ల దగ్గర కాఫర్ డ్యామ్‌ను సైతం ఎల్అండ్‌టీ సంస్థ నిర్మించనున్నట్లు తెలుస్తున్నది. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించిన విషయం తెలిసిందే. గతేడాది అక్టోబర్‌లో మూడు పిల్లర్లు కుంగిపోయాయి. అయితే, మేడిగడ్డ పిల్లర్ల కుంగుబాటుపై అప్పటి ప్రతిపక్షం, ప్రస్తుత అధికార కాంగ్రెస్ ప్రభుత్వం అనేక ఆరోపణలు చేసింది. దీనిపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు నేతలంతా కౌంటరిచ్చారు. పిల్లర్ల కుంగుబాటును రెండునెలల్లో సరి చేసి నీళ్లివ్వొచ్చని స్పష్టం చేశారు. పిల్లర్లు కుంగినా.. కాఫర్ డ్యామ్ నిర్మించి.. నీటిని ఇచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. అయితే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం మేడిగడ్డ విషయంలో పూర్తిస్థాయి దర్యాప్తు అనంతరమే నిర్మాణంపై దృష్టి సారిస్తామని స్పష్టం చేసింది. ప్రస్తుతం మేడిగడ్డ వద్ద పంపింగ్‌ను నిలిపివేయడంతో ఎండకాలంలో నీటి కొరత తీవ్రమైంది. పంటలు ఎండిపోవడంతో పాటు మంచినీటికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ క్రమంలోనే ఎల్అండ్‌టీ పునరుద్ధరణకు ముందుకు రావడంతో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయిమేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణ, కాఫర్ డ్యామ్ నిర్మాణానికి అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరించాలని అంతకు ముందు ఎల్అండ్‌టీ సంస్థ పేర్కొంది. ప్రభుత్వం ఇచ్చిన డిజైన్‌తోనే బ్యారేజీని నిర్మించామని.. అందులో లోపాలకు తాము బాధ్యులం కామని సంస్థ చెప్పింది. అయితే, మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణ పనులు చేపట్టాల్సింది

# కాంగ్రెస్ లో కనిపించని సోషల్ ఇంజనీరింగ్

హైదరాబాద్, ఏప్రిల్ 19 తెలంగాణ కాంగ్రెస్‌లో లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక అనేక సామాజికవర్గాలకు ఆగ్రహం తెప్పిస్తోంది. రిజర్వుడు సీట్లలోనూ సరైన వర్గాలకు ప్రాధాన్యం ఇవ్వలేదు. ఇక జనరల్ కేటగిరిలో రెడ్డి వర్గానికి దక్కినంత ప్రాధాన్యం ఇతర వర్గాలకు దక్కలేదు. ఫలితంగా దాదాపుగా అన్ని వర్గాల్లోనూ అసంతృప్తి పెరుగుతోంది. మాదిగలకూ ఒక్క సీటు కూడా ఇవ్వలేదని.. మోత్కుపల్లి నరసింహులు దీక్షకు సిద్ధమవుతున్నారు. తెలంగాణలో మొత్తం 17 లోక్‌సభ సీట్లు ఉన్నాయి. ఇందులో మూడు ఎస్సీ రిజర్వుడు, రెండు ఎస్టీ రిజర్వుడు నియోజకవర్గాలు. మిగతా పన్నెండు జనరల్ నియోజకవర్గాలు. ఇప్పటి వరకూ జనరల్ నియోజకవర్గాల్లో ప్రకటించిన అభ్యర్థుల్లో మహబూబ్ నగర్ నుంచి వంశీచంద్ రెడ్డి, భువనగిరి నుంచి సామ కిరణ్ కుమార్ రెడ్డి, మల్కాజిగిరి నుంచి సునీతా మహేందర్ రెడ్డి, చేవెళ్ల నుంచి రంజిత్ రెడ్డి, నల్లగొండ నుంచి కుందూరు రఘువీర్ రెడ్డి, నిజామాబాద్ నుంచి తాటిపర్తి జీవన్ రెడ్డికి టిక్కెట్లు ప్రకటించారు. ఇంకా మూడు స్థానాలు పెండిగ్ లో ఉన్నాయి. అంటే పన్నెండు స్థానాల్లో మూడు మాత్రమే ఇతురలకు ఇచ్చి ఆరింటిలో రెడ్డి సామాజికవర్గ అభ్యర్థులను పెట్టారు. సికింద్రాబాద్ నుంచి దానం నాగేందర్, మెదక్ నుంచి నీలం మధు, జహీరాబాద్ నుంచి సురేష్ షెట్కార్ మాత్రమే ఇతర వర్గాలకు చెందిన అభ్యర్థులు. పెండింగ్ లో ఉన్న మూడు స్థానాల్లో ఖమ్మం స్థానానికి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు ప్రసాద్ రెడ్డి పేరును ఖరారు చేసినట్లుగా ప్రచారం జరుగుతోంది. కరీంనగర్‌కు వెలమ వర్గ అభ్యర్థి.. హైదరాబాద్ సీటుకు ముస్లిం అభ్యర్థిని ఖరారు చేయనున్నారు. అంటే జనరల్ కోటా పన్నెండు సీట్లలో ఏడు రెడ్డి వర్గానికి మూడు బీసీలకు కేటాయిస్తున్నారు. ఒకటి వెలమ, ఒకటి ముస్లింలకు కేటాయిస్తున్నారు. రిజర్వుడు సీట్ల సంగతి పక్కన పెడితే బీసీలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని రేవంత్ రెడ్డి చెబుతూ వస్తున్నారు. కానీ అసెంబ్లీ ఎన్నికల్లో నిలబెట్టుకోలేకపోయారు. పార్లమెంట్ ఎన్నికల్లో జనరల్ సీట్లలో సగం ఇస్తామన్నారు.చివరికి సగంలో సగం కూడా ఇవ్వలేకపోతున్నారు. సహజంగానే బీసీ వర్గాల్లో ఇది అసంతృప్తి కలిగిస్తుంది. అలాగే గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన వర్గాలకు న్యాయం చేయడంలో విఫలమయ్యారు. ఖమ్మం నియోజకవర్గం సంప్రదాయంగా కమ్మ సామాజికవర్గానికి కేటాయిస్తారు. అయితే ఈ సారి అక్కడ రెడ్డి వర్గానికి ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. గత ఎన్నికల్లో ఆ సామాజికర్గం కూడా కాంగ్రెస్ అండగా నిలబడింది.

మరో వైపు బీఆర్ఎస్ తరపున నామా నాగేశ్వరరావు పోటీ చేస్తున్నారు. ఆ వర్గం అంతా ఆయనకు పని చేస్తే.. ఖమ్మంలో కాంగ్రెస్ కు గడ్డు పరిస్థితులు ఎదురయ్యే ప్రమాదం ఉంది.ఎస్సీలకు మూడు స్థానాలు రిజర్వ్ అయ్యాయి. ఈ మూడింటిలోనూ రెండు మాల వర్గానికి ఒకటి బైండ్ల వర్గానికి కేటాయించారు. మాదిగలకు ఒక్క సీటు కేటాయించలేదని కాంగ్రెస్ లో తీవ్ర అసంతృప్తి కనిపిస్తోంది. మల్లు రవికి నాగర్‌కర్నూల్ , గడ్డం వంశీకి పెద్దపల్లి ఖరారు చేశారు. వీరిద్దరూ మాల సామాజికవర్గానికి చెందినవారు. వరంగ్ల కు కడియం కావ్యను ఖరారు చేశారు. ఆమె తండ్రి కడియం శ్రీహరి మాదిగ ఉపకులం అయిన బైండ్ల వర్గానికి చెందిన వారు. కావ్య ఓ ముస్లింను పెళ్లి చేసుకున్నారు. దీంతో ఆమె మాదిగవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తారని ఆ వర్గం వారు కూడా అనుకోవడం లేదు. ఫలితంగా మాదిగ నేతల్లో అసంతృప్తి పెరుగుతోంది. ఓట్ల శాతంలో అధికంగా ఉన్నా, జనాభా ప్రాతిపదికగా తమ మాదిగ వర్గానికి టికెట్లు కేటాయించక పోవడంతో కాంగ్రెస్ పార్టీలోని మాదిగ నేతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాల కావడం వల్లే మాదిగలకు అన్యాయం జరుగుతుందని ఆ పార్టీలోని కొందరు కాంగ్రెస్ నేతలు ఆరోపించారు.పెద్దపల్లి, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గాల్లో మాదిగ ఓటర్లు అధికంగా ఉన్నా, మాలవర్గాల నేతలకు కాంగ్రెస్ టికెట్లు కేటాయించడంపై మాదిగలు మండిపడుతున్నారు. పార్లమెంట్ టికెట్ల కేటాయింపులో తమ మాదిగ వర్గానికి జరిగిన అన్యాయంపై మాదిగ దండోరా, మాదిగ ప్రజాసంఘాల జేఏసీ, మాదిగ హక్కుల పోరాట సమితి, మాదిగ రాజకీయ పోరాట వేదిక సంఘాల ప్రతినిధులు పోరుబాట పట్టారు. ఢిల్లీలో గతంలో బీఆర్ఎస్ అధికార ప్రతినిధిగా ఉన్న మందా జగన్నాథం రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కానీ మాదిగలకు జరిగిన అన్యాయంతో మందా జగన్నాథం కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పి బీఎస్పీ పార్టీలో చేరి నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బీఎస్పీ అభ్యర్థిగా బరిలోకి దిగాలని నిర్ణయించుకున్నారు. మోత్కుపల్లి నరసింహులు గురువారం దీక్ష చేయాలని నిర్ణయించుకున్నారు. తెలంగాణలోని మూడు ఎస్సీ రిజర్వుడు స్థానాల్లో బీజేపీ టికెట్లు ఇద్దరు మాదిగలకు, మాల ఉపకులమైన ఒక నేతకాని వర్గానికి కేటాయించింది. బీఆర్ఎస్ పార్టీ ఎస్సీల్లోని రెండు వర్గాల నేతలకు టికెట్లు కేటాయించి, సమన్యాయం చేసింది. మూడు స్థానాల్లో ఇద్దరు మాదిగ, ఒకరు మాల సామాజికవర్గం నుంచి అభ్యర్థిని ఎంపిక చేశారు. మాదిగ వర్గానికి చెందిన డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ వరంగల్ లోక్ సభకు గులాబీ బాస్ కేసీఆర్ ప్రకటించారు.

బీఆర్ఎస్ నాగర్ కర్నూల్ అభ్యర్థిగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను అభ్యర్థిత్వాన్ని కేసీఆర్ ప్రకటించారు. పెద్దపల్లి నుంచి మాల సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు గులాబీ బాస్ టికెట్ ఇచ్చారు. మాదిగల్ని ఆకట్టుకోవడానికి బీజేపీ ప్రయత్నిస్తోంది.

ఎస్సీ వర్గీకరణ చేస్తామంటున్నారు. మందకృష్ణ మాదిగ.. కాంగ్రెస్ పై మండిపడుతున్నారు. ఇలాంటి సమయంలో మాదిగల ఓట్లన్నీ.. విపక్షాలకు వెళ్లిపోయాలా చేయడం ఆ పార్టీకి ఇబ్బందికరంగానే ఉంది. ఒక్క మాదిగలే కాదు.. బీసీ వర్గాలకూ సముచిత ప్రాధాన్యం ఇవ్వకపోవడం ఇబ్బందికరమే. రెడ్డి వర్గం ఓట్లన్నీ వస్తే గెలిచేస్తారా అన్న సందేహాలు వస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన విజయాల మత్తులో ఉన్న కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చే ఫలితాలు కనువిప్పు అయ్యే అవకాశం ఉందని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి.

# సెక్రటేరియట్ లో ఎలుకల బెడద

హైదరాబాద్, ఏప్రిల్ 19 తెలంగాణలో కొత్తగా నిర్మించిన సచివాలయంలో ఎలుకల సంచారం పెరిగిపోయింది. దీంతో అక్కడ పని చేసే అధికారులు? ఇబ్బందులు పడుతున్నట్లు తెలిసింది. వీటి నివారణకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.తెలంగాణ సచివాలయంలో ఎలుకలు సంచరిస్తున్నాయి.చైర్స్, టేబుళ్ళు,సోఫాలు కింద,బీరువాలు, ర్యాక్ లలో ఎలుకలు తిరుగుతున్నాయట...! దీంతో సెక్రటేరియట్ సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బీరువాలో, ర్యాకుల్లో ఉన్న ఫైల్స్ ను అవి ఎక్కడ కొరికి వేస్తాయోనని అధికారులు టెన్షన్ పడుతున్నారు. కొత్తగా నిర్మించిన భవనంలోకి ఎలుకలు ఎలా వస్తున్నాయో అర్థం గాక అధికారులు తలలు పట్టుకుంటున్నారు.ఈ నేపథ్యంలోనే వాటిని నివారించేందుకు పలు క్యాబిన్ లలో,గదుల్లో ఎలుకల బోన్ తో పాటు వాటిని చంపే మందును ఏర్పాటు చేశారు.బయటకు మాత్రం అద్దాల మేడలా ఆకట్టుకునే విధంగా ఉన్న.....లోపల మాత్రం కొన్ని లోపాలు ఉన్నాయని పలువురు అధికారులు అభిప్రాయపడుతున్నారు.ఇరుకైన గదులు,కొన్ని గదుల్లో వెంటిలేషన్ సమస్య,ఫైల్స్ ను భద్రపరిచేందుకు సరిపడా ర్యాక్స్ లెకోవడం వంటి సమస్యలు ఉన్నాయని సెక్రటేరియట్ సిబ్బంది అంటున్నారు. ఎటు చూసినా ఎలుకలే కనిపిస్తున్నాయి.ఫైళ్లను కోరుకుతాయని భయంగా ఉంది. కొత్తగా ర్యాక్స్ ఇవ్వడం లేదు. బీఆర్కే భవన్ నుంచి తెచ్చుకున్న బీరువాలోనే ఫైళ్ళను పెడుతున్నాం. అందులోకి కూడా ఎలుకలు దూరుతున్నాయి " అని జాయింట్ సెక్రెటరీ స్థాయి అధికారి ఒకరు సెక్రటేరియట్ పరిస్థితులను వివరించారు.మా ఛాంబర్ లో ఉదయం నుంచి మేం తిరిగి ఇంటికి వెళ్ళేంత వరకు ఎలుకలు అటు ఇటు తిరుగుతూ....చాలా సార్లు మా కాళ్ళ మధ్య నుంచి కూడా పోతుంటాయి. అవి ఎక్కడ కరుస్తాయో అని భయంగా ఉంటుంది " అని ఓ లేడీ సెక్షన్ ఆఫీసర్ తన ఆవేదన వ్యక్తం చేశారు. వీటి బెడతను తగ్గించేందుకు కొందరు ఉద్యోగులు తమ సొంత డబ్బుతో ఎలుకల బోన్లను తెచ్చుకొని తమ గదుల్లో,తమ ఛాంబర్ లో పెట్టుకున్నారట?!ప్రతి రోజూ అయిదారు ఎలుకలు బోనులో పడుతున్నాయి. ఈ సమస్య పైన ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా ఉంఅ వాళ్ళు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు " అంటూ సెక్రటేరియట్ మూడో అంతస్తులో పని చేసే ఓ అటెండేర్ వివరించారు. అద్దాల మేడ లాంటి కొత్త భవనంలోకి ఈ ఎలుకలు ఎలా వస్తున్నాయో అసలు అర్థం కావడం లేదని సెక్రటేరియట్ హౌస్ కీపింగ్ సిబ్బంది చెబుతున్నారు.గత ఏడాది ఏప్రిల్ 30 తేదీన తెలంగాణ నూతన సచివాలయాన్ని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారు. అప్పటి నుంచి ఈ భవనం నుంచే ప్రభుత్వ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. అయితే సెక్రటేరియట్ నిర్మాణం మాత్రం ఇప్పటికీ పూర్తి అవ్వలేదు. గ్లోబ్ కింద నిర్మించిన 10,11,12 అంతస్తులో పనులు ఇంకా నడుస్తూనే ఉన్నాయి. దీంతో పాటు సచివాలయం బయట నిర్మించిన క్యాంటీన్ లో కిచెన్ నిర్మాణ పనులు కూడా ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. అయితే ఎలుకుల బెడద సమస్య పై పలు మార్లు ప్రస్తుత ప్రభుత్వ పెద్దలకు వివరించినా.....నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అధికారులు వాపోతున్నారు. ఇలా ఉంటే తమ విధులకు ఆటంకం కలుగుతుందని,తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని సెక్రటేరియట్ లో పని చేసే ఉద్యోగులు,ఇతర సిబ్బంది వేసుకుంటున్నారు.

# మూడు పార్టీలు... బిగ్ ఫైట్

హైదరాబాద్, ఏప్రిల్ 19 3 ప్రధాన పార్టీలు.. 17 సీట్లు.. తెలంగాణలో టఫ్ ఫైట్ నడుస్తోంది. పరస్పర ఆరోపణలు, వాగ్దానాలతో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. మళ్లీ సత్తా చాటాలని కాంగ్రెస్.. ఈసారి గెలిచి చూపిస్తామని బీఆర్ఎస్.. 10 సీట్లు పక్కా అంటూ బీజేపీ..ఇలా ఎవరికి వారు గెలుపుపై ధీమా ఉన్నారు.ప్రచార ఘట్టం తారస్థాయికి చేరుకుంది. కమలం పార్టీ కొత్త వ్యూహాన్ని రచిస్తే.. కారు పార్టీ స్పీడ్ పెంచింది. మళ్లీ అసెంబ్లీ రిజల్ట్ రిపీట్ చేయాలని అటు కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేస్తోంది.మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో జెండా ఎగరేసిన కాంగ్రెస్ పార్టీ.. పార్లమెంట్ ఎన్నికల్లోనూ సత్తా చాటాలని పట్టుదలగా ఉంది. 14 ఎంపీ సీట్లను కైవసం చేసుకుని బీఆర్ఎస్ ను భూస్థాపితం చేస్తామంటూ సవాల్ విసురుతోంది. ప్రచారాన్ని హోరెత్తించేందుకు కాంగ్రెస్ ప్రణాళికలు సిద్ధం చేసింది. శుక్రవారం నుంచి సీఎం రేవంత్ సుడిగాలి పర్యటనలు చేయనున్నారు. తెలంగాణ వ్యాప్తంగా 50 సభలు, 15 రోడ్ షో లు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ ప్లాన్ చేస్తోంది. మరోవైపు అభ్యర్థుల నామినేషన్ల ర్యాలీలోనూ సీఎం రేవంత్ పాల్గొననున్నారు.మెదక్, వరంగల్, భువనగిరి, మహబూబ్ నగర్, మహబూబాబాద్ అభ్యర్థుల నామినేషన్ల కార్యక్రమాలకు సీఎం రేవంత్ హాజరుకానున్నారు. అలాగే ఒక్కో లోక్ సభ నియోజకవర్గంలో కనీసం 3 చోట్ల సీఎం సభలు నిర్వహించేలా కాంగ్రెస్ వ్యూహ రచన చేస్తోంది.లోక్ సభ ఎన్నికల ప్రచారం కోసం బీజేపీ కొత్త వ్యూహం రచించింది. ప్రతి అభ్యర్థి నామినేషన్ ను భారీ ఈవెంట్ లా ప్లాన్ చేస్తోంది. ఒక్కో అభ్యర్థి నామినేషన్ కు ఒక్కో జాతీయ నేత వచ్చేలా షెడ్యూల్ ప్రిపేర్ చేశారు. నామినేషన్ల కార్యక్రమాలకు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, డిప్యూటీ సీఎంలకు తెలంగాణ బీజేపీ ఆహ్వానం పంపింది.సికింద్రాబాద్ ఎంపీ స్థానానికి బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేయనున్నారు. కిషన్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ హాజరుకానున్నారు. 18న మెదక్ ఎంపీ స్థానానికి రఘునందన్ రావు బీజేపీ తరుపున నామినేషన్ వేయనున్నారు. దీనికి గోవా సీఎం ప్రమోద్ సావంత్ చీఫ్ గెస్ట్ గా హాజరుకానున్నారు. ఈ నెల 18న ఈటల రాజేందర్ మల్కాజ్ బీజేపీ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈటల నామినేషన్ కార్యక్రమానికి కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరీ ముఖ్య అతిథిగా రానున్నారు. అలాగే కరీంనగర్ ఎంపీ అభ్యర్థిగా బండి సంజయ్ ఈ నెల 25న నామినేషన్ వేయనున్నారు. దీనికి గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, కిషన్ రెడ్డి చీఫ్ గెస్టులుగా హాజరుకానున్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్.. పార్లమెంటు ఎన్నికల్లో సత్తా చాటాలని పట్టుదలగా ఉంది. గురువారం కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ నేతలు సమావేశం కానున్నారు. ప్రతిపక్ష పార్టీగా అవతరించిన తర్వాత తొలిసారి కేసీఆర్ రాష్ట్ర స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సమావేశం ద్వారా నేతలను పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధం చేయనున్నారు.

# మెజార్టీ సీట్లపై కమలం గురి



హైదరాబాద్, ఏప్రిల్ 19లోక్ సభ ఎన్నికల వేళ తెలంగాణ రాజకీయాలు రసవత్తరంగా సాగుతున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావటంతో?. గత కొద్దిరోజులుగా రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోతున్నాయి. పదేళ్ల నుంచి తిరుగులేని శక్తిగా ఉన్న బీఆర్ఎస్ ప్రస్తుతం ప్రతిపక్షానికి పరిమితమైంది. కీలకమైన ఎన్నికల వేళ చాలా మంది నేతలు ఇతర పార్టీలోకి వెళు న్నారు. మరోవైపు బీజేపీ ఈసారి మెజార్టీ సీట్లలో పాగా వేయాలని చూస్తోంది. కాంగ్రెస్ కూడా ఇదే లక్ష్యంతో ఉండటంతో ఈసారి ఎవరికి ఎన్ని సీట్లు దక్కుతాయనేది ఆసక్తికరంగా మారింది. 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ నుంచి నాలుగు స్థానాలను గెలుచుకుంది బీజేపీ. ఈ పరిణామం తెలంగాణ రాజకీయాల్లో ఓ సంచలనం అని చెప్పొచ్చు. బీఆర్ఎస్ అడ్డాగా చెప్పుకునే కరీంనగర్, నిజా?మాబాద్ లో బీజేపీ విక్టరీ కొట్టింది. వీటితో పాటు ఆదిలాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానాల్లో విజయం సాధించింది. ఆయా స్థానాల్లో ఒక్క ఎమ్మెల్యే కూడా లేని బీజేపీ?. ఏకంగా నాలుగు స్థానాలను ఖాతాలో వేసుకుంది. ఈ విజయంతో?. తెలంగాణపై భారీగా ఆశలు పెట్టుకుంటూ వస్తోంది కాషాయదళం. ఆ తర్వాత జరిగిన దుబ్బాక, హుజురాబాద్ ఉపఎన్నికతో పాటు జీహెచ్ఎంసీ)లోనూ ఆధిపత్యాన్ని ప్రదర్శించి? ప్రధాన పార్టీలకు గట్టి సవాల్ విసిరింది. ఓ దశలో తెలంగాణలో తామే ప్రత్యామ్నాయం అనే పరిస్థితికి వచ్చింది. అయితే తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలపై ఆశలు పెట్టుకున్నప్పటికీ?.. కేవలం 8 స్థానాల్లో విజయం సాధించింది. ఉత్తర తెలంగాణలోని పలు స్థానాల్లో జెండాను ఎగరవేసింది. ఇక హైదరాబాద్ పరిధిలో మాత్రం రాజాసింగ్ మాత్రమే గెలిచారు. ఇక దక్షిణ తెలంగాణలో డీలా పడిపోయింది.

6 ఎంపీ సీట్లపై కన్ను?.

అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించిన సీట్లు దక్కకపోయినప్పటికీ? పార్లమెంట్ ఎన్నికలను సవాల్ గా తీసుకుంది బీజేపీ. ఆపరేషన్ ఆకర్ష్ తో బీఆర్ఎస్ కు చెందిన చాలా మంది నేతలను పార్టీలోకి తీసుకుంది. ఇప్పటికే 17 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. పోటీ చేసే వారిలో కీలకమైన నేతలు ఉన్నారు. గత ఎన్నికల్లో 4 ఎంపీ సీట్లను గెలవగా? ఈసారి మాత్రం రెండంకెల సంఖ్యను దాటడమే టార్గెట్ గా పెట్టుకుంది. మోదీ మోనియాతో పాటు పలు కీలకమైన అంశాలను తమకు అనుకూలంగా మార్చుకుంటూ ప్రచారం సాగిస్తోంది తెలంగాణలోని బీజేపీ నాయకత్వం. అయితే ఈసారి కొన్ని స్థానాల విషయంలో భారీగా ఆశలు పెట్టుకుంది. ఇక్కడ ఎలాగైనా జెండా ఎగరవేయాలని చూస్తోంది. ఇందులో మాల్కాజ్ గిరి, సికింద్రాబాద్, కరీంనగర్, చేవెళ్ల, నిజామాబాద్, ఆదిలాబాద్, జహీరాబాద్, మహబూబ్ నగర్, భువనగిరి, మెదక్ తో పాటు వరంగల్, చేవెళ్ల స్థానాలు ఉన్నాయి. ఆయా స్థానాల్లో పార్టీకి చెందిన కీలక నేతలు పోటీ చేస్తున్నారు. మల్కాజ్ గిరి నుంచి ఈటల, సికింద్రాబాద్ నుంచి కిషన్ రెడ్డి, మెదక్ నుంచి రఘునందన్, నిజామాబాద్ నుంచి అర్వింద్, మహబూబ్ నగర్ నుంచి డీకే అరుణ, కరీంనగర్ నుంచి సంజయ్ ఉన్నారు. చేవెళ్ల నుంచి మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి బరిలో ఉన్నారు. హైదరాబాద్ తో పాటు మిగిలిన స్థానాల్లోనూ బీజేపీ గట్టి ప్రభావం చూపే అవకాశం ఉంది. ఎలాగైనా ఈ ఎన్నికల్లో పదికి పైగా ఎంపీ స్థానాలను గెలిచి? తెలంగాణలోనూ తిరుగులేని శక్తిగా మారాలని కమలదళం పావులు కదుపుతోంది. ఆ దిశగా గ్రౌండ్ లోనూ కష్టపడుతోంది. త్వరలోనే మోదీతో పాటు ఆ పార్టీ అగ్రనేతలు? ప్రచారానికి రానున్నారు. ఇప్పటికే ఏపీలో కూటమిగా పోటీ చేస్తున్న బీజేపీ? ఈసారి అక్కడ మళ్లీ ఖాతా తెరిచే అవకాశం ఉంది. పొత్తులో భాగంగా ఆరు ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తోంస్థానాల్లో కొన్నింటిని గెలిచే అవకాశం ఉంది. మొత్తంగా ఈసారి సౌత్ లో బీజేపీ బలపడే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే తుది ఫలితాలు ఎలా ఉంటాయనేది చూడాలి?!

తెలంగాణ బీజేపీ ఎంపీ అభ్యర్థులు :

ఈటల రాజేందర్– మల్కాజిగిరి
అరవింద్ ధర్మపురి– నిజామాబాద్
బండి సంజయ్– కరీంనగర్
బీబీ పాటిల్– జహీరాబాద్
కిషన్ రెడ్డి– సికింద్రాబాద్
కొండా విశ్వేశ్వర్ రెడ్డి– చేవెళ్ల
మాధవి లత– హైద్రాబాద్
పోతుగంటి భరత్ – నాగర్ కర్నూల్
బూర నర్సయ్య గౌడ్– భువనగిరి
మహబూబ్ నగర్ – డీకే అరుణ
నల్గొండ – సైదిరెడ్డి
ఆదిలాబాద్ – గోడెం నగేశ్
వరంగల్ – ఆరూరి రమేశ్
పెద్దపల్లి – గోమాస శ్రీనివాస్
ఖమ్మం – తాండ్ర వినోద్‌రావు
మహబూబాబాద్ – సీతారామ్ నాయక్

# దేశం సురక్షితంగా వుండాలంటే మోదీ సర్కార్ రావాలి

సికింద్రాబాద దేశం సురక్షితంగా ఉండాలంటే మరొక్క సారి మోదీ సర్కార్ రావాలని యావత్ భారత దేశ ప్రజలు అంటున్నారని మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు..కంటోన్మెంట్ ఇంపీరియల్ గార్డెన్ లో ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్, కంటోన్మెంట్ అసెంబ్లీ అభ్యర్థి వంశ తిలక్ కు మద్దతుగా ఏర్పాటు చేసిన రక్షణ శాఖ మంత్రితో విశ్రాంత సైనికుల ఆత్మీయ సమ్మేళనానికి రాజనాధ్ సింగ్ అనివార్య కారణాలతో రాలేక పోయారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఆర్మీకి అధిక ప్రాధాన్యత ఇచ్చి రిటైర్డ్ సైనికులకు వన్ నేషన్ వన్ ఫెన్షన్ తీసుకు వచ్చారని తెలిపారు. గతంలో ప్రపంచంలో 11వ స్థానంలో ఉన్న భారతదేశం ఇప్పుడు ఐదో స్థానంలోకి వచ్చిందంటే అది నరేంద్రమోదీ చేసిన కృషి పలితమేనని అన్నారు..ఈ సారి నరేంద్రమోదీ ప్రభుత్వం వస్తే ప్రపంచంలో మూడో స్థానంలోకి వస్తుందని స్పష్టం చేశారు. గతంలో భారత దేశాన్ని పట్టించేకునే వారే లేరు. కానీ నేడు ప్రపంచమంతా మోడీ వైపు చూస్తుంది, దేశాల మధ్య యుద్ధాల నివారణ కోసం సైతం మన మోడీని ఆశ్రయిస్తున్నారంటే ఇది మన భారతీయులందరికీ గర్వకారణమని వెల్లడించారు.

# వివాదంలో మాధవీలత వీడియో క్షమాపణ

హైదరాబాద్, ఏప్రిల్ 19 హైదరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి కొంపెల్ల మాధవీ లత ఎన్నికల ప్రచారంలో తనదైన శైలిలో ముందుకు పోతున్న సంగతి తెలిసిందే. ఆమె వ్యాఖ్యలకు, ప్రచార తీరుకు సోషల్ మీడియాలో మాధవీ లతకు ఎనలేని ఆదరణ దక్కుతోంది. ఒకే ఒక్క జాతీయ స్థాయి ఇంటర్వ్యూతో ఆమె ఇటీవల ప్రధాని మోదీ దృష్టిని కూడా ఆకర్షించారు. అయితే, ఆమెకు చెందిన ఓ వీడియో ప్రస్తుతం వివాదాస్పదంగా మారి విపరీతంగా వైరల్ అవుతోంది.పాతబస్తీలో మాధవీ లత ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సందర్భంగా రోడ్ షో నిర్వహించారు. అదే సమయంలో ఆమె విల్లుతో బాణం వదిలినట్లుగా అభినయించారు. ఎదురుగానే మసీదు ఉండడంతో ఆమె అలా బాణం వదలడం వివాదాలకు దారి తీసింది. మాధవీ లత మసీదు మీదకి బాణం వదులుతున్నట్లు చేస్తున్నారంటూ నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆమె మత విద్వేషాలు రెచ్చగొడుతున్నారంటూ కామెంట్లు చేస్తున్నారు. రామ నవమి ఊరేగింపులో మాధవి లత ఏప్రిల్ 17న పాల్గొన్నారు. అప్పుడు, మాధవి అక్కడ ఉన్న మసీదు వైపు బాణం వేస్తున్నట్లు అభినయించారు.ఈ వ్యవహారంపై హైదరాబాద్ సిట్టింగ్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కూడా స్పందించారు. “హైదరాబాద్ ప్రజలు బీజేపీ ఉద్దేశాలు ఏంటో చూస్తున్నారు. బీజేపీ – ఆరెస్సెస్ కు చెందిన అసభ్యకరమైన, రెచ్చగొట్టే చర్యలను తిప్పికొడతారు. తరచూ బీజేపీ మాట్లాడే వికసిత్ భారత్ అంటే ఇదేనా? హైదరాబాద్ లో ప్రస్తుతం నెలకొన్న శాంతి భద్రతలు ఎన్నికల కంటే ఎక్కువా? తెలంగాణ ప్రజలు మరోసారి బీజేపీకి వ్యతిరేకంగా ఓటు వేస్తారని నేను విశ్వాసంతో ఉన్నాను” అని అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. గిటివిటీని సృష్టించేందుకు నా వీడియో ఒకటి సోషల్ మీడియాలో ప్రచారంలో ఉందని నా దృష్టికి వచ్చింది. ఇది ఒక అసంపూర్ణమైన వీడియో. అలాంటి ఈ వీడియో వల్ల మీలో ఎవరి మనోభావాలు అయినా దెబ్బతింటే క్షమాపణలు కోరుతున్నాను. నేను అందరినీ గౌరవిస్తాను కాబట్టి క్షమాపణలు చెప్పాలనుకుంటున్నాను” అని మాధవీ లత ఎక్స్‌లో ఓ పోస్టు చేశారు.

# రాజా సింగ్ పై కేసు నమోదు

హైదరాబాద్, ఏప్రిల్ 19 గోషామహల్ ఎమ్మెల్యే, బీజేపీ నేత టి. రాజాసింగ్ పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆయన ఎన్నికల కోడ్ ఉల్లంఘించారనే ఆరోపణలపై అఫ్జల్ గంజ్ పోలీసులు ఈ కేసు పెట్టారు. శ్రీరామనవమి సందర్భంగా హైదరాబాద్ లో జరిగిన శ్రీరాముడి శోభాయాత్ర సందర్భంగా రాజాసింగ్ ఎన్నికల నిబంధనలు ఉల్లంగించారంటూ కేసు నమోదైంది.దీనిపై రాజాసింగ్ కూడా క్లారిటీ ఇచ్చారు. “రామ నవమి శోభా యాత్ర సందర్భంగా పలువురు సనాతన ప్రేమికులు.. యాత్రలో వచ్చిన రామభక్తులకు నీరు, భోజన ఏర్పాట్లు చేసి ఊరేగింపునకు సహకరించారు. ఇలా సాయం చేసిన వారిపై పోలీసు శాఖ బలవంతంగా కేసులు బుక్ చేసింది. రంజాన్ మాసంలో రాత్రంతా దుకాణాలు తెరిచి ఉంటాయని, హోటళ్లు తెరిచి ఉంటాయని తెలుసు. అలాంటప్పుడు రంజాన్ మాసంలో ఎన్నికల కోడ్ గుర్తుకు రాలేదా? ముస్లిం సమాజంపై ఎందుకు చర్యలు తీసుకోలేదు? రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రతిసారీ వాళ్ల ప్రభుత్వం ఉన్నప్పుడల్లా హిందూ మతాన్ని, హిందువులను అణచివేస్తోంది. హిందువులకు ప్రత్యేక చట్టాలు ఉన్నాయా, ముస్లింలకు ప్రత్యేక చట్టాలు ఉన్నాయా అని నేను మీ నుంచి తెలుసుకోవాలనుకుంటున్నాను” అని రాజాసింగ్ ఓ ప్రకటన విడుదల చేశారు.

# కరీంనగర్ పార్లమెంటు కిసాన్ కాంగ్రెస్ ఇన్చార్జిగా యాట మల్లారెడ్డి

పెద్దపల్లి కరీంనగర్ పార్లమెంటు కిసాన్ కాంగ్రెస్ ఇన్చార్జిగా యాట మల్లారెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షులు అన్వేష్ రెడ్డి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు కృతజ్ఞతలు తెలిపారు. సందర్భంగా యాట మల్లారెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎలాంటి పథకాలను ప్రవేశపెట్టిందో వాటిని వివరిస్తూ కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థిని గెలుపు కొరకు కృషి చేస్తానని వారన్నారు. అలాగే ఆయన నియామకం పట్ల పెద్దపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణ వేణి సురేష్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్, పెద్దపల్లి మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నేతట్ల కుమార్ యాదవ్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ కొండి సతీష్, కాంగ్రెస్ నాయకులు యాట సంగీత్ రెడ్డిలు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

# సమాజ్ వాది పార్టీకి మారం తిరుపతి యాదవ్ రాజీనామా

పెద్దపల్లి సమాజ్ వాది పార్టీకి మారం తిరుపతి యాదవ్ రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. స్థానిక పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో పెద్దపల్లి నియోజకవర్గానికి సంబంధించిన సుల్తానాబాద్ మండల అధ్యక్షులు సదానందం యాదవ్, పెద్దపల్లి మండల అధ్యక్షులు బత్తిని లక్ష్మణ్ యాదవ్, జూలపల్లి మండల అధ్యక్షుడు మారం వెంకటరమణ యాదవ్, ఎలిగేడు మండల అధ్యక్షులు తంగేళ్ల శ్రీనివాస్ యాదవ్, కాల్వ శ్రీరాంపూర్ మండల అధ్యక్షులు తాత రాజు యాదవ్, ఓదెల మండల అధ్యక్షులు ఐలయ్య యాదవ్ లతో కలిసి పత్రికా ముఖంగా సమాజ్ వాది పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, పదవులకు రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యక్తిగత కారణాలతో పార్టీ సిద్ధాంతాలకు, ఎజెండా అంశాలకు పనిచేయలేకపోతున్నానని ఆవేదన చెందారు. సమాజ్ వాది పార్టీ జాతీయ అధ్యక్షులు అఖిలేష్ యాదవ్ తమ రాజీనామాలను ఆమోదించాలని కోరారు.

## బెల్లూరిలో ఘనంగా విఠలేశ్వర విగ్రహ ప్రతిష్ఠాపన

అదిలాబాద్ పట్టణంలోని వార్డ్ నెంబర్ 3 పరిధిలో గల బెల్లూరి లో విఠలేశ్వర విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాయల్ శంకర్ గారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు ఈ సందర్భంగా ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంత లభిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామాలలో గ్రామస్తులందరూ కలిసి ఆలయ నిర్మాణాలను చేపట్టడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. హిందూ సంస్కృతి సాంప్రదాయాలు ఎంతో గొప్పవని పేర్కొన్నారు.

# అనకాపల్లి లో జబర్దస్త్ హైపర్ ఆది ప్రచారం

అనకాపల్లి జనసేనకు ఓటు వేసి గెలిపించాలని అనకాపల్లి నియోజకవర్గంలో జబర్దస్త్ ఆర్టిస్ట్ హైపర్ ఆది ప్రచారం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో జనసేన మార్పు తీసుకొస్తుందని జనసేన, కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని హైపర్ ఆది అన్నారు. అనకాపల్లి నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలను హైపర్ ఆది కలిసి జనసేన అభ్యర్థి కొణతాల రామకృష్ణ ఓటేయాలని కోరారు

# ఓటమి భయంతో టీడీపీ నేతలు గుడికి తాళాలు వేసారు

విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ భారీ ర్యాలీ నిర్వహించారు. నూకాలమ్మవారికి పూజలు చేసి ర్యాలీగా నామినేషన్ అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్, రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి బయలుదేరారు. సుబ్బారెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థిగా ఆడారి ఆనంద్ కుమార్ నామినేషన్ జరుగుతుంది. నియోజకవర్గంలో అత్యంత ప్రసిద్ధి చెందిన నూకాలమ్మ వారి ఆశీస్సులు తీసుకోవడం ఎంతో శుభకరం. ఆడారి ఆనంద్ కుమార్ మంచి మెజార్టీతో గెలవాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసామన్నారు. విశాఖ పార్లమెంట్ అభ్యర్థిగా బొత్స ఝాన్సీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ ఓటమి భయంతోనే గుడికి తాళాలేశారని సుబ్బారెడ్డి మండిపడ్డారు.

# సంతాన ప్రసాదం... క్యూ కట్టిన భక్తజనం

హైదరాబాద్, ఏప్రిల్ 19హైదరాబాద్ శివారులోని చిలుకూరు బాలాజీ ఆలయం వైపు వెళ్లే మార్గంలో శుక్రవారం ఉదయం భారీగా ట్రాఫిక్ జాం నెలకొంది. సంతానం లేని వారికి గరుడ ప్రసాదం వితరణపై ప్రచారం నేపథ్యంలో ఉదయం నుంచే భారీగా భక్తులు ఆలయానికి పోటెత్తారు. ఈ క్రమంలో దాదాపు 30 కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోగా.. వాహనాదారులు, భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మాసబ్ ట్యాంక్ నుంచి మెహదీపట్నం, నానల్ నగర్, లంగర్ హౌస్, సన్ సిటీ, అప్పా జంక్షన్ మీదుగా చిలుకూరు ఆలయం వరకూ ట్రాఫిక్ స్తంభించిపోయింది. గచ్చిబౌలిలోని ఔటర్ రింగ్ సర్వీస్ రోడ్డు కూడా వాహనాలతో నిండిపోయింది. దాదాపు లక్ష మంది వరకూ వాహనాల్లో వెళ్లినట్లు అంచనా వేస్తుండగా.. పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని చక్కదిద్దేందుకు యత్నిస్తున్నారు.హైదరాబాద్ లోని ప్రసిద్ధ చిలుకూరు బాలాజీ ఆలయంలో కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వరుడు కొలువై ఉన్నాడు. ఈ ఆలయంలో 108 ప్రదక్షిణలు చేస్తే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల నమ్మకం. ఈ ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ప్రతి ఏటా శ్రీరామనవమి తర్వాత దశమి రోజు నుంచి ఘనంగా నిర్వహిస్తారు. తొలి రోజు వేద పండితులు పుట్టమన్నుతో హోమ గుండాలు ఏర్పాటు చేసి బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు. శుక్రవారం ధ్వజారోహణం, శేషవాహన సేవలు నిర్వహించనున్నారు. శుక్రవారం గరుత్మంతునికి నైవేద్యం సమర్పించారు. అనంతరం సంతానం లేని మహిళలకు గరుడ ప్రసాదం పంచనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్ ఇటీవల ప్రకటించారు. ఇది సోషల్ మీడియాలో వైరల్ గా మారడంతో ఒక్కసారిగా ఆలయానికి భక్తులు పోటెత్తారు. శుక్రవారం తెల్లవారుజామున 5 గంటల నుంచే భాగ్యనగరంతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా భక్తులు భారీగా తరలివచ్చారు. కార్లు, ఇతర వాహనాల్లో తరలి రావడంతో భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. ఈ క్రమంలో భక్తులు తమ బైక్స్, కార్లు పార్క్ చేసి కిలోమీటర్ల మేర కాలినడకన ఆలయానికి వస్తున్నారు.శుక్రవారం తెల్లవారుజాము నుంచి ఉదయం 10:30 గంటల వరకూ 60 వేలకు పైగా భక్తులు ఆలయానికి వచ్చారని.. ఇంకా వస్తూనే ఉన్నారని మొయినాబాద్ సీఐ పవన్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆలయం వద్ద గరుడ ప్రసాదం పంచేందుకు ఉదయం కొంత సమయం ఇచ్చారని.. ఆ తర్వాత ఆపేశారని చెప్పారు. దేవస్థానం నిర్వాహకులు తెలిపిన వివరాల మేరకు అంచనా ప్రకారమే బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వివరించారు. 5 వేల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తే.. ఊహించిన దాని కంటే ఎక్కువ మంది తరలి వచ్చారని అన్నారు. అందుకే ట్రాఫిక్ సమస్యలు తలెత్తినట్లు పేర్కొన్నారు. రద్దీ దృష్ట్యా ఈ మార్గంలో ప్రయాణికులు రావొద్దని సూచిస్తున్నారు

# ప్రచారంలోకి రేవంత్

హైదరాబాద్, ఏప్రిల్ 19 లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణలో ప్రచారం ఊపందుకుంది. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం నుంచి జిల్లాల పర్యటన చేపట్టనున్నారు. సీఎం 2 రోజుల కేరళ పర్యటన గురువారంతో పూర్తైంది. శుక్రవారం మహబూబ్ నగర్లో కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి నామినేషన్ ర్యాలీలో పాల్గొని, అనంతరం కార్నర్ మీటింగ్ లో మాట్లా?రు. సాయంత్రం మహబూబాబాద్ లో జరిగే సభకి హాజరు కానున్నారు. ఈ నెల 20న మెదక్ అభ్యర్థి నీలం మధు నామినేషన్ కార్యక్రమానికి హాజరవుతారు. అదే రోజు సాయంత్రం కర్ణాటకలో ప్రచారంలో పాల్గొంటారు. ఈ నెల 21న భువనగిరిలో పార్టీ అభ్యర్థి చామల కిరణ్ నామినేషన్ కార్యక్రమానికి హాజరవుతారు. 22న ఉదయం ఆదిలాబాద్ లో నిర్వహించే సభలో పాల్గొననున్నారు. ఈ నెల 23న నాగర్ కర్నూల్ లో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. 24న ఉదయం జహీరాబాద్, సాయంత్రం వరంగల్ లో నిర్వహించే సభల్లో సీఎం పాల్గొంటారు.సీఎం రేవంత్ రెడ్డి 2 రోజుల కేరళ పర్యటనలో భాగంగా.. వయనాడ్ లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బహిరంగ సభల్లో సీఎం పినరయి విజయన్ పై విమర్శలు గుప్పించారు. కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ అని.. వచ్చే 20 ఏళ్లు రాహుల్ భారత ప్రధానిగా ఉంటారని అన్నారు. పినరయి విజయన్ కమ్యూనిస్టు నాయకుడు కాదని.. మోదీకి మద్దతు ఇచ్చే నాయకుడని విమర్శించారు. అటు, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పోటీ చేస్తోన్న అలప్పుజ పార్లమెంట్ సెగ్మెంట్ లోనూ రేవంత్ రెడ్డి క్యాంపెయిన్ చేశారు.ఈ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో నేషనల్ స్టార్ క్యాంపెయినర్ గా సీఎం రేవంత్ కు అధిష్టానం కీలక బాధ్యతలు అప్పగించింది. అటు తెలంగాణ వ్యాప్తంగా 50 సభలు, 15 రోడ్ షోలకు హస్తం పార్టీ ప్లాన్ చేస్తోంది. పలువురు అభ్యర్థుల నామినేషన్ల దాఖలు సందర్భంగా సీఎం రేవంత్ ర్యాలీలో పాల్గొనడమే కాకుండా.. బహిరంగ సభల్లోనూ ప్రసంగించనున్నారు. ఒక్కో లోక్ సభ నియోజకవర్గంలోనూ కనీసం మూడు చోట్ల సీఎం సభలు నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.

# పెరిగిన ఈటల ఆస్తులు

హైదరాబాద్, ఏప్రిల్ 19 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ తరఫున మల్కాజ్‌గిరి నుంచి పోటీ చేస్తున్నారు సీనియర్ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు ఈటల రాజేందర్. ఈమేరకు గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా తన ఆస్తులకు సంబంధించిన అఫిడవిట్‌ను కూడా సమర్పించారు. ఇందులో తన ఆస్తులు రూ. 54.01 కోట్లుగా పేర్కొన్నారు. రూ. 20.43 కోట్ల అప్పులు ఉన్నట్లు తెలిపారు. తనపై 54 కేసులు ఉన్నట్లు వెల్లడించారు. తన భార్య జమున పేరిట 1.5 కిలోల బంగారు ఆభరణాలు ఉన్నట్లు తెలిపారు. వివిధ కంపెనీల్లో పెట్టుబడులు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. ఇక తన కుటుంబం పేరిట 72.25 ఎకరాల భూమి, పౌల్ట్రీ ఫాంలు, నివాస, వాణిజ్య భవనాలు ఉన్నట్లు వివరించారు.ఇక ఈటల రాజేందర్ ఆస్తులు గడిచిన ఐదు నెలల్లో రూ. 7 లక్షలు పెరిగింది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో అంటే 2023 నవంబర్‌లో హుజూరాబాద్, గజ్వేల్ నుంచి ఈటల నామినేషన్ వేశారు. ఆ సమయంలో సమర్పించిన అఫిడవిట్‌లో తన ఆస్తులను 53.94 కోట్లుగా పేర్కొన్నారు. ప్రస్తుతం ఎంపీగా నామినేషన్‌తోపాటు సమర్పించిన అఫిడవిట్‌లో ఆస్తి రూ. 54.01గా పేర్కొన్నారు. అంటే ఐదు నెలల్లో రూ. 7 లక్షల ఆదాయం పెరిగింది.

# సినిమా





## మిరాయ్ గ్లింప్స్ వైరల్..



టాలీవుడ్ యంగ్ హీరోతేజ సజ్జ హనుమాన్ మూవీతో తన రేంజ్ ని అమాంతం పెంచుకున్నాడు. సంక్రాంతికి విడుదలైన ఆ సినిమా పాన్ ఇండియా లెవెల్ లో భారీ బ్లాక్ బస్టర్ హిట్ అయిన విషయం తెలిసిందే.బాక్సాఫీస్ వద్ద ఎన్నో రికార్డులు బద్దలు కొడుతూ కొత్త రికార్డులు కూడా క్రియేట్ చేసింది.ఈ సినిమా మేకర్స్ కు భారీ లాభాలు తెచ్చి పెట్టడమే కాకుండా.. తేజ క్రేజ్ ను కూడా నేషనల్ వైడ్ గా పెంచేసింది. దీంతో ఈ యువహీరో నటించే కొత్త సినిమాలపై అందరి దృష్టి పడింది.అలాగే హనుమాన్ మూవీ సీక్వెల్ లో కూడా తేజ సజ్జా నటించనున్నారు. అయితే ఆ సినిమాలో హనుమంతుడిదే ముఖ్యపాత్ర అని ఇప్పటికే డైరెక్టర్ ప్రశాంత్ వర్మ ప్రకటించడం జరిగింది. ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్ కంప్లీట్ కాగా, త్వరలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. అయితే హనుమాన్ కన్నా ముందే సైన్ చేసిన మిరాయ్ మూవీని ఇప్పుడు కంప్లీట్ చేస్తున్నారు తేజ. ఈ హిస్టారికల్ మూవీ టైటిల్ గ్లింప్స్ ను మేకర్స్ గురువారం ఉదయం రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే.మిరాయ్ మూవీ మేకింగ్ వేరే లెవెల్ లో ఉండబోతుందని గ్లింప్స్ చూస్తేనే చాలా ఈజీగా తెలిసిపోతోంది. ముఖ్యంగా ఈ సినిమాలో గ్రాఫిక్స్ ప్రేక్షకులను వేరే లోకంలోకి తీసుకెళ్లడం పక్కాగా కనిపిస్తోంది. గ్లింప్స్ లో పోరాటాలు ఆడియన్స్ ను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ప్రస్తుతం సోషల్ మీడియాలో బాగా వైరల్ గా మారిన మిరాయ్ గ్లింప్స్.. నేషనల్ వైడ్ గా అన్ని భాషల్లో కూడా ట్రెండింగ్ నెం.1 గా నిలిచింది. అన్ని వర్గాల సినీ ఆడియన్స్ నుంచి ఈ గ్లింప్స్ కు మంచి రెస్పాన్స్ వస్తోంది.ఈ గ్లింప్స్ లోని విజువల్స్ కు సినీ ప్రియులు బాగా ఫిదా అయిపోతున్నారు.

## లిమిట్స్ దాటి ప్రవర్తించకు..



సినిమాను తేలిగ్గా జనాల్లోకి తీసుకెళ్లడానికి వినూత్నంగా ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఊహించని విధంగా వీధుల్లో కొచ్చేసి అల్లరి చేసేయడం, లైవ్ నడుస్తుంటే యాంకర్‌తో గొడవ పెట్టేసుకోవడం..ఇలా అన్నమాట. ఇది ముందుగా ప్లాన్ చేసుకొని చేస్తున్న నాటకాలని తెలియని జనం ఆ గొడవని రిపీట్ చేసి చూడటం.. దీంతో సదరు చిత్రానికి ఆటోమేటిగ్గా ప్రచారం లభించడం.. ఇదో కొత్త స్ట్రాటజీ. ఈ పోకడ శృతిమించడంతో.. సాంఘిక మాధ్యమం వేదికగా ఇద్దరు వ్యక్తులకు నిజంగానే గొడవ జరిగినా.. అది కూడా పబ్లిసిటీ స్టంటే అంటున్నారు. రీసెంట్‌గా నభా నటేష్‌కీ, నటుడు ప్రియదర్శికీ ఎక్స్(ట్విటర్) వేదికగా మాటల యుద్ధం జరిగింది. ఈ గొడవ ఇప్పుడు ఓ రేంజ్‌లో వైరల్ అవుతున్నది. వివరాల్లోకెళ్తే.. హీరో ప్రభాస్ వాయిస్‌తో డబ్‌స్మాష్ వీడియోను నభా ఇటీవలే పోస్ట్ చేసింది. ఆ పోస్ట్‌పై స్పందించిన ప్రియదర్శి 'వావ్.. సూపర్ డార్లింగ్.. కిర్రాక్' అంటూ రిట్కప్లై ఇచ్చాడు. దీంతో 'ఐపీసీ సెక్షన్ 354ఏ ప్రకారం పరిచయం లేని ఒక స్త్రీని డార్లింగ్ అని సంభోదించడం లైంగిక వేధింపులతో సమానం' అని రాసి ఉన్న ఒక మెసేజ్‌తో ప్రియదర్శికి రిట్కప్లై ఇచ్చి, 'మిస్టర్.. కామెంట్ చేసే ముందు మాటలు జాగ్రత్త' అని కూడా రాసింది నభా. 'మనకు పరిచయం లేదన్న విషయం నాకు తెలీదు.. మీరైతే డార్లింగ్ అనేయొచ్చు.. మేమంటే సెక్షన్లా?' అంటూ ప్రియదర్శి ఎదురు ప్రశ్నిస్తూ.. లైట్ తీస్కో డార్లింగ్..' అని మరో రిట్కప్లై ఇచ్చాడు. దాంతో నభా కోపం నషాళానికి అంటి.. 'లిమిట్స్ దాటి ప్రవర్తించకు.. తర్వాత చూసుకుందాం' అంటూ సీరియస్‌గా రిట్కప్లై ఇచ్చింది.

## ఎందుకంత సీరియస్ అయ్యింది..?



బాలీవుడ్ ఇండస్ట్రీలో 'కబీర్ సింగ్' సినిమాను తీసి తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్న దర్శకుడు సందీప్ రెడ్డి వంగ..నిజానికి ఈ దర్శకుడు తెలుగు వాడే అయినప్పటికీ తను తీసిన మొదటి సినిమా అయిన 'అర్జున్ రెడ్డి' సినిమాని బాలీవుడ్ లో కబీర్ సింగ్ పేరుతో రీమేక్ చేశాడు. అయితే ఈ సినిమా అక్కడ కలెక్షన్ల వర్షం కురిపించింది. ఇక ఈ సినిమా రిలీజ్ అయి దాదాపు 5 సంవత్సరాలు అవుతున్నప్పటికి ఈ సినిమాలో నటించిన ఒక నటుడు ఇప్పుడు ఈ సినిమాలో తను చేసిన క్యారెక్టర్ మీద కొన్ని ఘాటైన కామెంట్లైతే చేశాడు. ఆ కామెంట్స్ ఏంటి? ఇంతకీ ఆ నటుడు ఎవరు? అనేది మనం ఒకసారి తెలుసుకుందాం.. షాహిద్ కపూర్ హీరోగా, సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో వచ్చిన కబీర్ సింగ్ సినిమాలో 'కాలేజీ డీన్' పాత్రలో 'అదిల్ హుస్సేన్' అనే ఒక సీనియర్ నటుడు నటించాడు. అయితే రీసెంట్ గా ఒక ఇంటర్వ్యూ లో ఆయన మాట్లాడుతూ 'ఈ సినిమాలో నేను చేయను అని ఎంత చెప్పిన వినకుండా ఒక్కరోజు క్యారెక్టర్ ఉంది అని డైరెక్టర్, ప్రొడ్యూసర్స్ నన్ను ఫోర్స్ చేయడం తో నేను ఈ సినిమాలో నటించాను. దానికి పెద్ద మొత్తంలో కూడా నాకు పారితోషికం చెల్లిస్తాము అని చెప్పి ఒప్పుకున్న పారితోషికం ఇచ్చారు. మొత్తానికైతే నన్ను ఒప్పించి నాతో ఆ ఒక్క రోజు క్యారెక్టర్ ని చేయించారు. ఇక ఈ సినిమా డీసెంట్ గా కాలేజీ లవ్ స్టోరీ లాగా ఉంటుందేమో అనుకున్నాను. కానీ తీరా థియేటర్ కి వెళ్లి ఈ సినిమా చూస్తే అది ఇంకో రకంగా ఉంది. ఇక అప్పుడు నేను ఈ సినిమాని ఎందుకు చేశానా అని చాలా బాధ పడ్డాను. ఎందుకంటే నా స్నేహితుడిని పక్కన కూర్చోబెట్టుకొని ఈ సినిమా నేను చూడలేను.

## విలువలకు కట్టుబడే సినిమాలు తీస్తా



'ఈ మధ్యే 'హ్యాపీడేస్' చూశాను. ఇప్పటికీ ఫ్రెష్‌గా అనిపించింది. ఈ సినిమాకు అన్నీ కుదిరాయి. రీరిలీజ్ చేస్తే ప్రజెంట్ యూత్ బాగా ఎంజాయ్ చేస్తారు.టైసన్ పాత్ర చాలా మేజిక్‌గా ఉంటుంది' అన్నారు శేఖర్ కమ్ముల. 17ఏళ్ల క్రితం ఆయన దర్శకత్వంలో వచ్చిన సినిమా 'హ్యాపీడేస్'. 2017లో విడుదలైన ఈ సినిమా భారీ విజయాన్ని నమోదు చేసుకోవడమేకాక, అప్పటి యువతరాన్ని ఉర్రూతలూగించింది. శుక్రవారం ఈ సినిమా రీరిలీజ్ కానుండటం, దర్శకుడిగా శేఖర్ కమ్ముల కూడా ఇండస్ట్రీలో 24ఏళ్లు పూర్తి చేసుకోబోతుండటం.. ఈ సందర్భాలను పురస్కరించుకొని ఆయన మీడియాతో ముచ్చటించారు. రెండు దశాబ్దాల పైచిలుకుగా సాగిన తన సినీ ప్రయాణాన్ని చూస్తే గర్వంగా అనిపిస్తుందని, ఏ సినిమా చేసినా చెడు చెప్పకుండా విలువలు, సిద్ధాంతాలకు కట్టుబడి సినిమాలు చేశాననీ, డబ్బు, పేరుకోసం తాను ఈ రంగంలోకి రాలేదని శేఖర్ కమ్ముల పేర్కొన్నారు. కథ విషయంలో ఆలోచన రావడానికి, కార్యరూపం దాల్చడానికి సమయం పడుతుందనీ, వేగంగా సినిమాలు తీయడం కంటే గుర్తుండిపోయే సినిమాలు తీయడం తన అభిమతమని శేఖర్ కమ్ముల చెప్పారు. ధనుష్ సినిమా గురించి మాట్లాడుతూ 'అది పెద్ద స్కేల్ సినిమా. పెద్ద ఐడియాతో ఉండే సినిమా. నాగార్జున, ధనుష్ ఈ కథకు యాప్ట్. ఇంతకంటే ఈ సినిమా గురించి ఎక్కువ చెప్పకూడదు' అన్నారు శేఖర్‌కమ్ముల. 'లీడర్' సీక్వెల్ తీయాలనే ఆలోచన ఉందని, ఆ సినిమా చేస్తే మాత్రం తప్పకుండా రానాతోనే చేస్తానని అన్నారు.

## భిన్న కాన్సెప్ట్‌తో మై డియర్ దొంగ



భిన్న కాన్సెప్ట్‌తో మై డియర్ దొంగఅభినవ్ గోమటం టైటిల్ పాత్రలో నటించిన చిత్రం 'మై డియర్ దొంగ'. శాలినీ కొండెపూడి, దివ్య శ్రీపాద, నిఖిల్ గాజుల, వంశీధర్ గౌడ్, శశాంక్ మండూరి కీలక పాత్రలు పోషించారు. క్యామ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై గోజల మహేశ్వర్‌రెడ్డి నిర్మించిన ఈ చిత్రం తెలుగు ఓటీటీ మాధ్యమం 'ఆహా'లో విడుదల కాబోతోంది. ఈ నేపథ్యంలో ప్రసాద్స్ ల్యాబ్‌లో ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రియదర్శి ముఖ్య అతిథిగా హాజరై ట్రైలర్‌ను లాంచ్ చేశారు. నిర్మాత మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ, 'మై డియర్ దొంగ అంటే ఈ టీమ్‌లో శాలిని. ఆమె ఒక స్టోరీ రాసి, అందులో నటించడం అంటే చాలా గొప్ప విషయం. ఆమె ఒక డైరెక్టర్‌ను సెలెక్ట్ చేసుకుని ఈ ప్రాజెక్ట్‌ను ఇంత సక్సెస్ చేయడంలో ఆమే కీలకం. తర్వాత ఆహా ఈ ప్రాజెక్ట్‌లో కీలకంగా వ్యవహరించింది. మ్యూజిక్ ఈ సినిమాకు గ్రేట్ ఎసెట్. శాలిని, అభినవ్ మధ్య వచ్చే సన్నివేశాలు బాగా పండాయి' అని తెలిపారు. 'నా స్క్రిప్ట్‌ను, నా యాక్టింగ్‌ను ఆహా టీమ్ ఎంతగానో నమ్మారు. నాకు ఫస్ట్ కాన్ఫిడెన్స్ ఇచ్చింది వాళ్లే. సినిమా రిలీజ్ అయ్యాక ఎలాంటి టాక్ వస్తుందో అని భయపడ్డా. కానీ ఇప్పుడే సక్సెస్ వైబ్స్ వస్తున్నాయి' అని హీరోయిన్, రైటర్ శాలినీ చెప్పారు. ఆహా కంటెంట్ హెడ్ వాసు మాట్లాడుతూ, 'డైరెక్టర్ సర్వాంగ పని తీరు చాలా బాగుంది. అభినవ్ క్రేజీనెస్ గురించి చెప్పాల్సిన పని లేదు. దొంగగా ఎవరు చేస్తే బాగుంటుందని శాలినీ, నేను అనుకున్నప్పుడు అభినవ్ పేరే వచ్చింది.

## మలుపులతో మెప్పించే... తెప్పసముద్రం




స'బిగ్ బాస్' ఫేం అర్జున్ అంబటి, కిశోరి దాత్రక్ జంటగా నటించిన చిత్రం 'తెప్పసముద్రం'. ఇందులో వరుసగా సినిమాలు చేస్తున్న యువ హీరో చైతన్యరావుది ఇందులో కీలకమైన పాత్ర.ఈ చిత్రానికి సతీష్ రాపోలు దర్శకత్వం వహించారు. బేబీ వైష్ణవి సమర్పణలో శ్రీమణి ఎంటర్టైన్మెంట్స్ పతాకంపై నీరుకంటి మంజులా రాఘవేందర్ గౌడ్ నిర్మించారు. ఈ చిత్రానికి పి.ఆర్ సంగీతం అందించారు. ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఏప్రిల్ 19న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తెలంగాణాలోని తెప్పసముద్రం అనే ఊళ్లో చిన్న పిల్లలు మాయం అవుతూ ఉంటారు. వారి ఆచూకీ కోసం తల్లిదండ్రులు తల్లడిల్లిపోతుంటారు. వారితోపాటు ఎస్.ఐ.గణేష్ (చైతన్యరావు) కూడా వారి ఆచూకీ కోసం ఇన్వెస్టిగేషన్ చేస్తుంటారు. నేత్ర ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ఇందు (కిశోరి ధాత్రిక్) కూడా తన ఫౌండేషన్ లో తప్పి పోయిన పిల్లల కోసం వెదకుతుంటుంది. అలాగే ఇందును ప్రాణంగా ప్రేమించే విజయ్(అర్జున్ అంబటి) కూడా తప్పిపోయిన చిన్నారుల కోసం ప్రయత్నిస్తూ ఉంటారు. అలాగే ఎస్.ఐ.గణేష్ తండ్రి లాయర్ విశ్వనాథ్ ( సాయికుమార్ సోదరుడు రవిశంకర్) కూడా తన వద్దకు వచ్చే ట్యూషన్ పిల్లలు తప్పి పోవడంతో వారి కోసం వెదుకుతుంటారు. ఎవరికి వారు తప్పిపోయిన చిన్నారులకోసం తమ వంతు ప్రయత్నాలు చేసే క్రమంలో అందరూ విస్తుపోయే నిజం ఒకటి బయటకు వస్తుంది. అది ఏమిటి? తప్పి పోయిన చిన్నారులు ఏమయ్యారు? తదితర ఆసక్తికర విషయాలు తెలియాలంటే... ఈ సినిమాని చూడాల్సిందే. ఇందులో ఆటోడ్రైవర్ గా, హీరోయిన్ అవర్ గా విజయ్ పాత్రలో నటించిన అర్జున్ అంబటి తన నటనతో ఆకట్టుకున్నారు. డ్యాన్సులు కూడా బాగానే చేశారు. అతనికి జోడీగా నటించిన కిశోరి దాత్రిక్ కూడా తన పరిధిమేరకు నటించి మెప్పించింది. విలన్ పాత్రలో గజాగా నటించిన చైతన్య దాత్రిక్ కూతురే ఈ అమ్మాయి.తండ్రీకూతుళ్లు ఇందులో నటించారు.

## 'కృష్ణ ఫ్రమ్ బృందావనం'తో ఆది సాయికుమార్

ఆది సాయి కుమార్ హీరోగా వీరభద్రమ్ చౌదరి దర్శకత్వంలో 'కృష్ణ ఫ్రమ్ బృందావనం' టైటిల్‌తో ఓ సినిమా తెరకెక్కుతోంది. లక్ష్మీ ప్రసన్న ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తూము నరసింహా, జామి శ్రీనివాసరావు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గురువారం ఈ చిత్ర ప్రారంభకార్యక్రమాన్ని నిర్వహించారు. దిల్ రాజు, అనిల్ రావిపూడి, సాయి కుమార్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముహూర్తపు షాట్‌కు దిల్ రాజు క్లాప్ కొట్టగా.. ఫస్ట్ షాట్‌కు అనిల్ రావిపూడి గౌరవ దర్శకత్వం వహించారు. స్క్రిప్ట్ అందజేస్తూ సాయి కుమార్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. 'ఇన్ని రోజులకు మంచి కథ, స్క్రిప్ట్ దొరికింది. కుటుంబమంతా కలిసి చూసి నవ్వుకునే మంచి ఎంటర్‌టైన్‌మెంట్ చిత్రమిది. జూన్ నుంచి షూటింగ్ స్టార్ట్ చేయబోతున్నాం. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను వెల్లడిస్తామ'ని ఆది సాయికుమార్ తెలిపారు.



# క్రీడలు



## గెలుపు ముంగిట పంజాబ్ బోల్తా



ఇండియన్ ప్రిమియర్ లీగ్(ఐపిఎల్)లో మరో ఉత్కంఠ మ్యాచ్ జరిగింది. ముల్లన్‌పూర్ వేదికగా ముంబయి ఇండియన్స్‌తో గురువారం జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ జట్టు 9 పరుగుల తేడాతో అనూహ్యంగా ఓటమిపాలైంది. ముంబయి నిర్దేశించిన 193పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ముంబయి చివరి నాలుగు ఓవర్ల 28పరుగుల చేయాల్సిన దశలో పంజాబ్ వరుసగా వికెట్లను చేజార్చుకొని మరో ఉత్కంఠ పోటీలో పరాజయాన్ని చవిచూసింది. ముంబయి నిర్దేశించిన 193పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో పంజాబ్ 14పరుగులకే 4వికెట్లు కోల్పోయి ఓటమికోరల్లో నిలిచింది. ఆ తర్వాత జట్టుస్కోర్ 111పరుగులకు చేరేసరికి మరో మూడు వికెట్లు కోల్పోయింది. ఆ దశలో అశుతోష్ శర్మ(61బీ 28బంతుల్లో 2ఫోర్లు, 7సిక్సర్లు), హర్‌ప్రీత్ బ్రార్(20) ఆకాశమే హద్దుగా చెలరేగి ఆడారు. వీరిద్దరూ ఔటయ్యాక పంజాబ్ గెలుపుపై ఆశలు వదులుకుంది. చివర్లో రబడా సిక్సర్ కొట్టి మ్యాచ్ ముగించేలా కనిపించినా.. రనౌట్ కావడంతో ఫలితం తారుమారైంది. ముంబయి బౌలర్లు కోర్జే, బుమ్రాకు మూడేసి, మధ్వాల్, హార్దిక్, శ్రేయస్‌లకు ఒక్కో వికెట్ దక్కాయి. అంతకుముందు ముంబయి ఇండియన్స్ బ్యాటర్, మిస్టర్ 360 డిగ్రీస్ సూర్యకుమార్ యాదవ్ ఒంటరి పోరాటం చేశాడు. సూర్యకుమార్ అర్ధసెంచరీకి తోడు మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, హైదరాబాద్ బ్యాటర్ తిలక్ వర్మ కూడా చెలరేగడంతో ముంబయి జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 192పరుగులు చేసింది. జరుగుతున్న మ్యాచ్‌లో సూర్య కుమార్ యాదవ్(78బీ 53బంతుల్లో 7ఫోరుఓల, 3సిక్సర్లు) అర్ధసెంచరీతో రాణించాడు. ముంబయి ఓపెనర్ ఇషాన్ కిషన్(8) రబడా బౌలింగ్‌లో ఔటయ్యాడు. భారీ షాట్ ఆడి.. బౌండరీ వద్ద హర్‌ప్రీత్ బ్రార్ చేతికి చిక్కాడు. దాంతో, 18 పరుగుల వద్ద ముంబయి తొలి వికెట్ కోల్పోయింది. ఇషాన్ ఔటైనా గత మ్యాచ్‌లో సీఎస్కేపై సెంచరీ బాదిన రోహిత్ శర్మ(36) దంచాడు. చివర్లో పంజాబ్ కింగ్స్ బౌలర్ హర్షల్ పటేల్ కట్టడి బౌలింగ్ చేయడంతో ముంబయి భారీస్కోర్‌పై ఆశలు వదులుకుంది.

## సునీల్ నరైన్ సంచలన నిర్ణయం..



గత కొంతకాలం నుంచి ఐపిఎల్ టోర్నీలో బాగా మారు మోగిపోతున్న పేరు ఏదైనా ఉంది అంటే అది సునీల్నరైన్ పేరు అని చెప్పాలి. ఎందుకంటే మొన్నటి వరకు అతను ఒక బౌలర్ గా మాత్రమే అందరికీ తెలుసు.ఇక అప్పుడప్పుడు పార్ట్ టైం బ్యాటర్ గా కూడా కనిపిస్తూ ఉంటాడు. కానీ అతను స్పెషలిస్ట్ బ్యాట్స్మెన్ల కంటే విధ్వంసం సృష్టించగలడు అన్న విషయం ఇక ఈ ఐపీఎల్ సీజన్లో ప్రతి ఒక్కరికి కూడా అర్థమవుతుంది. ఎందుకంటే కోల్కతా నైట్ రైడర్స్ జట్టు తరపున ప్రాతినిథ్యం వహిస్తూ వరుసగా శతకాలతో చెలరేగిపోతున్నాడు. మెరుపు ఇన్నింగ్స్ లు ఆడుతూ అందరిని ఆశ్చర్యపరుస్తున్నాడు. గౌతమ్ గంభీర్ ఏకంగా ఈ బౌలర్ ని ఓపెనర్ గా బరిలోకి దింపడం ఇక బౌలర్ అయిన సునీల్నరైన్ స్పెషలిస్ట్ బ్యాట్స్మెన్ గా మెరుపు ఓపెనింగ్స్ లతో అదరగొడుతూ ఉండడం ఇక ప్రేక్షకులు అసలు నమ్మలేకపోతున్నారు. ఏకంగా తన కెరీర్లో మొదటి టీ20 శతకాన్ని కూడా నమోదు చేశాడు సునీల్ నరైన్. దీంతో ఇది నిజమా కల అన్న విషయం కూడా కొంతమంది అభిమానులకు అనిపిస్తూ ఉంటుంది అయితే ఐపీఎల్ ప్రారంభానికి ముందే సునీల్నరైన్ తన కెరీర్ కు రిటైర్మెంట్ ప్రకటించాడు అన్న విషయం తెలిసిందే. ఇక ఇప్పుడు ఐపీఎల్ లో ఫామ్ చూసిన తర్వాత ఇక నరైన్ ఒక సంచలన నిర్ణయం తీసుకోవడానికి రెడీ అయ్యాడట. తన రిటైర్మెంట్ విషయంలో యు టర్న్ తీసుకోబోతున్నాడట ఈ స్టార్ ప్లేయర్. అంతర్జాతీయ క్రికెట్ కెరియర్ రిటైర్మెంట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని భావిస్తున్నట్లు సమాచారం తిరిగి జాతీయ జట్టుకు ఆడేందుకు సిద్ధమవుతున్నాడట నరైన్. ఈ క్రమంలోనే జూన్ నెలలో ప్రారంభం కాబోయే %%20 వరల్డ్ కప్ జట్టుకు ప్రాతినిధ్యం వహించాలని అనుకుంటున్నాడట. కాగా నరైన్ ఐపీఎల్ 276 పరుగులతో పాటు ఏడు వికెట్లు కూడా పడగొట్టాడు.

## ఆటకు మొమోటో అల్విదా



జపాన్ బ్యాడ్మింటన్ స్టార్ కెంటో మెమొటా ఆటకు వీడ్కోలు పలికాడు. పారిస్ ఒలింపిక్స్ బెర్త్ సాధించడంలో విఫలమైన మెమొటా గురువారం బ్యాడ్మింటన్‌లో తన సుదీర్ఘ ప్రస్థానానికి ముగింపు పలుతున్నట్లు వెల్లడించాడు. 'తాను ఎంతగా ప్రయత్నించినా మానసికంగా, శారీరకంగా ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నానని, భవిష్యత్తులో మళ్లీ వరల్డ్ నంబర్‌వన్ కాలేనని తెలిపాడు. ఇటీవల కంటికి సర్జరీ కూడా జరిగిందని, గతంలో మాదిరిగా కోర్టులో హుషారుగా కదలేకపోతున్నా. ఈ పరిస్థితులనుంచి బయటపడేందుకు ఎన్నో రకాలుగా ప్రయత్నించినా ప్రయోజనం లేకపోయిందన్నాడు. ఈ క్రమంలో తాను భవిష్యత్తులో బ్యాడ్మింటన్ ఆడలేననే విషయాన్ని గ్రహించాను' అని వీడ్కోలు ప్రకటనలో పేర్కొన్నాడు. జపాన్ తరఫున బ్యాడ్మింటన్‌లో రికార్డులు బద్ధలు కొట్టిన మెమొటా 2018-19లో ఎన్నో టైటిళ్లు సాధించాడు. వరల్డ్ చాంపియన్‌షిప్ టైటిల్‌తో పాటు ఏకంగా 11 ట్రోఫీలు సాధించాడు. 2020 జనవరిలో కారు ప్రమాదం అతడి కెరీర్‌పై ప్రభావం చూపలేకపోయింది. అనంతరం మూడు టైటిళ్లు తన ఖాతాలో వేసుకున్నాడు. దీంతో జపాన్ జట్టు థామస్‌కప్‌లో మెమొటా లేకుండానే బరిలోకి దిగుతోంది.

## శివమ్ దూబే: ఆట అదుర్స్..

ఇక ఐపీఎల్ 2024 సీజన్ ముగిసిన వెంటనే.. యూఎస్‌ఏ, వెస్టిండీస్ వేదికలుగా టీ20 ప్రపంచకప్ స్టార్ట్ కానుంది. ఈ క్రమంలోనే వచ్చే మే నెల మొదటి వారంలో మెగా టోర్నమెంట్‌కు టీమిండియా ప్రాబబుల్స్‌ను సెలెక్ట్ చేయనుంది బీసీసీఐ.ఈ క్రమంలో కోల్‌కతా నైట్ రైడర్స్ ఫినిషర్ రింకూ సింగ్..ప్రపంచకప్ జట్టులో ఫినిషర్ పాత్ర పోషిస్తాడని అందరూ కూడా భావించారు. అయితే ఇప్పుడు అది చాలా కష్టంగా కనిపిస్తోంది.జూన్ 2 నుంచి వెస్టిండీస్, అమెరికాలలో టీ20 ప్రపంచకప్ 2024 స్టార్ట్ కానుంది. ఈ ప్రపంచకప్ కోసం, మొత్తం 20 జట్లు మే 1 వ తేదీ నాటికి తమ జట్టులను ప్రకటించి, ఐసీసీకి లిస్టులు పంపనున్నాయి. ఆ తర్వాత అవసరమైతే టీంలలో పలు మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉంది. అయితే మే 1 వ తేదీన పంపే స్క్వాడ్‌లు దాదాపుగా ఫైనల్ అని తెలుస్తోంది. ఇలాంటి తరుణంలో



టీమిండియా జట్టుకు ఫినిషర్ పాత్ర రింకూ సింగ్ పోషిస్తాడని అందరూ అనుకున్నారు. అయితే ఇప్పుడు కొత్త ఆల్‌రౌండర్ వచ్చేశాడు. ఇప్పటికే బీసీసీఐ సెలక్షన్ కమిటీ 20 మంది ఆటగాళ్లను షార్ట్‌లిస్ట్ చేసిందని సమాచారం తెలిసింది. అందులో నుంచి 15 మంది ప్రాబబుల్స్‌తో కూడిన జట్టును రెడీ చేస్తోందట బోర్డు. ఇక జట్టులో ఫినిషర్ రోల్ అనేది ఖచ్చితంగా చాలా ముఖ్యం. ఆల్‌రౌండర్ స్థానంలో హార్దిక్ పాండ్యా జట్టులో ఉన్నా కానీ అతడికి బ్యాకప్‌గా శివమ్ దూబేను తీసుకోవాలని సెలెక్టర్లు చూస్తున్నారట.ఐపీఎల్ 2024లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున శివమ్ దూబే నిలకడైన ఆటతీరుతో బాగా అదరగొడుతున్నాడు. ముఖ్యంగా స్పిన్నర్లపై అతడి దూకుడైన బ్యాటింగ్.. వెస్టిండీస్ పిచ్‌లపై సరిగ్గా సరిపోతుందని సెలెక్టర్ల అంచనా వేస్తున్నారు. శివమ్ దూబే ఇప్పటి దాకా 6 ఇన్నింగ్స్‌లలో 163 స్ట్రైక్ రేట్‌తో 242 పరుగులు చేశాడు. ఇందులో 20 ఫోర్లు ఇంకా 15 సిక్సర్లు ఉన్నాయి. అలాగే మరోవైపు రింకూ సింగ్‌కు సరైన అవకాశాలు రావట్లేదు. కేవలం 5 ఇన్నింగ్స్‌లో 51 బంతులని ఎదుర్కొని 83 పరుగులు మాత్రమే చేశాడు రింకూ.. ఇందులో కేవలం 5 ఫోర్లు, 5 సిక్సర్లు ఉన్నాయి.

## ఇదంతా ఫేక్ న్యూస్ : రోహిత్



గత కొంతకాలం నుంచి టీమిండియా కు వరల్డ్ కప్ టైటిల్ గెలవడం అనేది అందని ద్రాక్ష లాగే మారిపోయింది అన్న విషయం తెలిసిందే. ఎందుకంటే కెప్టెన్లు మారిన అటు టీమిండియా కు వరల్డ్ కప్ మాత్రం దక్కడం లేదు.గత ఏడాది ఇండియా వేదికగా జరిగిన వన్డే వరల్డ్ కప్ టోర్నీలో భారత జట్టు వరల్డ్ కప్ గెలిచినంత పని చేసింది. ఇక మొదటి మ్యాచ్ నుండి సెమీఫైనల్ మ్యాచ్ వరకు కూడా ఒక్క ఓటమి లేకుండా దూసుకుపోయింది టీమిండియా. ఫైనల్ లో కూడా ఆస్ట్రేలియాను చిత్తుగా ఓడించడం ఖాయమని అందరూ అనుకున్నారు. కానీ ఊహించిన రీతిలో ఫైనల్ మ్యాచ్లో ఓడిపోయి అభిమానులందరికీ కూడా నిరాశపరిచింది భారత జట్టు. దీంతో మరోసారి వరల్డ్ కప్ టైటిల్ కలగానే మిగిలిపోయింది. అయితే గత ఏడాది లాగా కాకుండా ఈసారి మాత్రం తప్పకుండా వరల్డ్ కప్ గెలవాలని పట్టుదలతో బరిలోకి దిగేందుకు సిద్ధమవుతోంది. ఇక జూన్ నెలలో ప్రారంభం కాబోయే టి20 వరల్డ్ కప్ లో అత్యుత్తమ టీం తో బరిలోకి దిగబోతుంది. ఈ క్రమంలోనే ప్రస్తుతం ఐపీఎల్ లో రాణించిన ఎంతోమంది ఆటగాళ్లకు వరల్డ్ కప్ జట్టులో చోటు దక్కే అవకాశం ఉందని ప్రచారం కూడా జరుగుతుంది. అయితే ఇలా వరల్డ్ కప్ టీం సెలక్షన్ కోసం ఇప్పటికే కెప్టెన్ రోహిత్ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగర్కర్, కోచ్ రాహుల్ సమావేశం అయ్యారు అంటూ వార్తలు వస్తున్నాయ్. అయితే ఇదే విషయం గురించి అటు కెప్టెన్ రోహిత్ శర్మ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. వరల్డ్ కప్ టీం సెలక్షన్ కోసం కోచ్, చీఫ్ సెలెక్టర్ సహ తాను సమావేశమైనట్లు వస్తున్న వార్తలు లో నిజం లేదని అదంతా ఫేక్ న్యూస్ ఏంటో చెప్పుకొచ్చాడు. నేను ఎవరిని కలవలేదు. అగర్కార్ గోల్ఫ్ ఆడేందుకు దుబాయ్ వెళ్లారు. ఇక ద్రవిడ్ బెంగళూరులో పిల్లలతో గడుపుతున్నారు. మేము కలుసుకోలేదు. ఏదైనా కీలక సమాచారం ఉంటే మా ముగ్గురిలో ఎవరు ఒకరం అందరికీ తెలియజేస్తాం అంటూ రోహిత్ శర్మ చెప్పుకొచ్చారు.

## పంజాబ్ పై బుమ్రా పంజా..
## ఐపీఎల్ లోనే అరుదైన రికార్డ్



చెన్నై జట్టుతో ఓటమి తర్వాత ముంబై గట్టి గుణపాఠం నేర్చుకున్నట్టు ఉంది. సోషల్ మీడియాలో విమర్శలు.. అభిమానుల ట్రోల్స్.. దిగ్గజ ఆటగాళ్ల చురకల సెగ బాగానే తగిలినట్టుంది.మొత్తానికి ఆ జట్టు గెలుపు బాట పట్టింది. గురువారం రాత్రి పంజాబ్ జట్టుతో జరిగిన మ్యాచ్లో 9 పరుగుల తేడాతో విజయం నమోదు చేసింది. వాస్తవానికి ఈ మ్యాచ్ ఏకపక్షంగా సాగుతుందని అందరూ అనుకున్నారు.. కానీ ప్రేక్షకులను సీట్ చివర కూర్చోబెట్టింది. ఈ మ్యాచ్లో జస్ ప్రీత్ బుమ్రా తన యార్కర్ లతో పంజాబ్ ఆటగాళ్ల పై పంజా విసిరాడు. ఐపీఎల్ చరిత్రలోనే సరికొత్త చరిత్రను సృష్టించాడు. ఈ టోర్నీ హిస్టరీలోనే ఈ ఘనత సాధించిన తొలి పేస్ బౌలర్ గా వినతికెక్కాడు. ముంబై జుట్టు తరపున వికెట్లు తీయడంతోపాటు పొదుపుగా బౌలింగ్ వేస్తున్నాడు బుమ్రా. ఆ జట్టు సాధించిన మూడు విజయాలలో తన వంతు పాత్ర పోషించాడు. పంజాబ్ జట్టుతో జరిగిన మ్యాచ్లో 9 పరుగుల తేడాతో ముంబై విజయం సాధించడం వెనక తను కూడా ఉన్నాడు. బుమ్రా వేసిన తొలి ఓవర్లో రొసో(1), కెప్టెన్ సామ్ కరణ్(6) ను వెనక్కి పంపించాడు. ఫలితంగా పంజాబ్ జట్టును ఇబ్బందుల్లోకి నెట్టాడు. ఈ దశలో పంజాబ్ జట్టు భారాన్ని శశాంక్ సింగ్ తనమీద వేసుకున్నాడు. 25 బంతుల్లో రెండు ఫోర్లు, మూడు సిక్స్ లతో 41 పరుగులు చేశాడు. ఈ దశలో ప్రమాదకరంగా మారిన అతన్ని బుమ్రా అవుట్ చేశాడు. దీంతో పంజాబ్ ఆశలపై నీళ్లు చల్లాడు. ఇలా కీలక మూడు వికెట్లు తీసిన బుమ్రా కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ పురస్కారం దక్కింది. ఈ పురస్కారంతో బుమ్రా ఐపీఎల్ లో సరికొత్త అధ్యాయం లిఖించాడు. అత్యధిక ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ పురస్కారాలు అందుకున్న ఉమేష్ యాదవ్ (10) సరసన చేరాడు. పంజాబ్ జట్టుతో జరిగిన మ్యాచ్లో ముంబై సాధించిన విజయంలో కీలక పాత్ర పోషించడం ద్వారా బుమ్రా కు ప్లేయర్ ఆఫ్ ది పురస్కారం వచ్చింది. ఇది బుమ్రా కు పదవ పురస్కారం. ఇప్పటివరకు ఏడు మ్యాచ్లు ఆడిన బుమ్రా.. 13 వికెట్లు పడగొట్టాడు. పర్పుల్ క్యాప్ హోల్డర్ గా ముందు వరుసలో ఉన్నాడు... ఈ మ్యాచ్లో ముంబై జట్టు 20 ఓవర్ లో ఏడు వికెట్లకు 192 పరుగులు చేసింది. సూర్య కుమార్ యాదవ్ 57 బంతుల్లో 78 పరుగులు చేసి సత్తా చాటాడు. అనంతరం పంజాబ్ జట్టు 19.1 ఓవర్లలో 183 పరుగులకు ఆల్ అవుట్ అయింది. అషుతోష్ శర్మ 61 పరుగులు చేసి దూకుడుగా ఆడినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది.

## ఎన్నికల వేళ కానుపు చేసిన దర్శి టీడీపీ అభ్యర్ధి గొట్టిపాటి లక్ష్మి

దర్శి నిండు నెలలతో పురిటి నప్పులతో బాదపడుతూ డెలివరి కష్టంగా ఉన్న ఓ నిరుపేద కుటుంభ మహిళకు తానున్నాంటు దర్శి టీడీపీ అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ముందుకు వచ్చి సర్జరీ చేసి అటుతల్లి ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు పండంటీ బిడ్డకు ప్రాణంపోసింది.స్థానిక కురిచేడు మండలం అబ్బాయి పాలెంకు చెందిన దర్శి వెంకట రమణ నిండు గర్భిణీ కావడంతో స్థానిక దర్శిలోని ఎస్ఎస్ఆర్ నర్సింగ్ హోం డాక్టర్లను ఆమె కుటుంబ సభ్యులు సంప్రదించారు. గర్భిణి పరిస్థితిని పరిశీలించిన డాక్టర్లు గర్భంలో బిడ్డ ఉమ్మనీరు తాగి అడ్డంతిరిగిందని సురక్షితంగా డెలివరీ కావాలంటే వెంటనే మెరుగైన వైద్యం కోసం గుంటూరు లోని హాస్పిటల్ ను సంప్రదించాలనీ సూచించారు. దీంతో దిక్కుతోచని పరిస్థితి లో పడ్డ భాదితులు డాక్టర్లతో తప పేద ధీన పరిస్థితి ని విన్నవించుకోవడంతో కడియాల హాస్పిటల్ కు చెందిన డాక్టర్ లక్ష్మి దర్శిలోనే ఉందనీ ఆమెను సంప్రదించాలంటూ భాదిత కుటుంబ సభ్యులకు ఎస్ఎస్ఆర్ హాస్పిటల్ వైద్యులు సూచించారు. దీంతో ఆపదలో ఉన్న గర్భిణి బిడ్డను కాపాడాలంటూ ప్రాచరంలో ఉన్న దర్శి టీడీపీ అభ్యర్థి లక్ష్మి నీ భాదితులు వేడుకున్నారు. పరిస్థితి నీ అర్ధం చేసుకున్న డాక్టర్ లక్ష్మి వెంటనే ఎస్ఎస్ఆర్ హాస్పిటల్ వద్దకు చేరుకొని గర్భిణి ని సురక్షితంగా డెలివరీ చేసింది. తల్లితో పాటు పుట్టిన పండంటీ బిడ్డ ఇద్దరు సురక్షితంగా ఉండటంతో ఆ కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆపదలో ఆదుకున్న దేవత అంటూ భాదిత కుటుంబ సభ్యులు చేతులెత్తి దండం పెట్టారు. ఒక వైద్యురాలిగా ఆ తల్లి పడే భాద అంటే ఏమిటో నాఉ తెలుసుననీ అందుకే తాను ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నా విషయం తెలిసిన వెంటనే బాదిత థల్లి వ్యద తీర్చడానికి వచ్చాననీ డాక్టర్ లక్ష్మి తెలిపారు..

## అవినీతి రహిత పారిపాలనకు ఓటు వేయండి

హైదరాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో... అవినీతి రహిత పరిపాలనకు ఓటు వేయాలని... జన్ సేవా సంఘ్ ప్రజలకు విజ్ఞప్తి చేసింది. 17 ఏళ్ల సామాజిక సంస్థ జన్ సేవా సంఘ్ తెలంగాణలో... ముఖ్యంగా హైదరాబాద్ లోని లక్షలాది మంది ప్రవాసీ ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తోందని... సంఘ్ ప్రతినిధి బినిత్ కుమార్ సింగ్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలిపారు. నైజాం కాలం నుంచి నేటి వరకు హైదరాబాద్ కు ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చేందుకు ప్రవాసులు ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు. హైదరాబాద్ లో నిర్మాణ, కార్మిక, కర్షక, రవాణా, ప్రవాసీ కూలీలు, చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పీడిత ప్రవాసీలకు ప్రత్యేకంగా ఏ కమిషన్ లేదని... ప్రవాసీ భవన్, పాఠశాలలు లేవన్నారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వలస పేదలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రవాసీల సంక్షేమం కోసం, అవినీతిని తొలగిస్తామని హామీ ఇచ్చే పార్టీలకు ఓటు వేయాలని కోరారు.

## కడప సిట్టింగ్ ఎంపీ వై.ఎస్. అవినాశ్ రెడ్డి నామినేషన్ దాఖలు



అమరావతి ఏప్రిల్ 19 ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో నామినేషన్ల దాఖలు ఊపందుకున్నాయి. ఈ నేపథ్యంలో కడప సిట్టింగ్ ఎంపీ వై.ఎస్. అవినాశ్ రెడ్డి తన నామినేషన్ దాఖలు చేశారు. కడప మేయర్ సురేశ్ బాబు, ఇతర వైసిపి నాయకులతో వెళ్లి ఆర్ వో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు.కీశే. రాజశేఖర్ రెడ్డి కూతురు షర్మిల కూడా కడప ఎంపీ స్థానానికి పోటీపడుతున్నారు. ఈ నేపథ్యంలో పోటీ తీవ్రంగా ఉండబోతున్నదనిపిస్తోంది. అయితే అవినాశ్ రెడ్డి ఈసారి కూడా గెలుపొందితే హ్యాట్రిక్ కొట్టినట్టే.

## అది విష నాగుల కూటమి మంత్రి కొట్టు

**-వాళ్లంతాపేకాటరాయుళ్లే--ఊరు బాగు కోసమే రాజకీయాల్లో కొనసాగుతున్నా**

**---ఏడోసారి పోటీలో ఉన్నా...**

**నాకు ఏదీ కొత్త కాదు**



తాడేపల్లిగూడెం అది కాలకూట విషం కక్కే విష నాగుల కూటమి అంటూ టిడిపి జనసేన బిజెపి కూటమిపై డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ విరుచుకుపడ్డారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇక్కడ కూటమిలో ఉన్న వారంతా పేకాటరాయుల్లేనని ఘాటుగా విమర్శించారు. తాను రాజకీయాల్లో కొనసాగేది తన కోసం కాదని, ఊరు బాగు కోసమేనని స్పష్టం చేశారు. ఏడవ సారి పోటీలో ఉన్నానని తనకేది కొత్త కాదని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో పార్టీలు మారడం, చేరడం సహజమేనన్నారు. తాను ఎవరిని ద్వేషించలేదని, దూరంగా పెట్టలేదని స్పష్టం చేశారు. అయినా కొంతమంది స్వార్థపరులు ములక్కాడ నమిలి చప్పరించి పిప్పి పిప్పి చేసి వదిలేసినట్లుగా చేస్తున్నారని తప్పు పట్టారు. 2014 ఎన్నికల్లో కొంతమంది సీనియర్లు తప్పుడు రాజకీయాలు చేసే తనకు టిక్కట్టు రాకుండా అడ్డుకున్నారన్నారు. అయినా తాను వెనక్కు తగ్గకుండా ఊరు చెడిపోకూడదు అనే ఉద్దేశంతో ఇండిపెండెంట్ గా నిలబడి త్యాగం చేశానన్నారు. ఆనాడు తాను ఆ త్యాగం చేయకపోతే పట్టణం ఎప్పుడో పాడైపోయేది అన్నారు. రౌడీలు, గుండాలు, సెటిల్మెంట్ గ్యాంగులు, పేకాటరాయుళ్లు కలుషితం చేసేవారన్నారు. నాడు తాను ఇండిపెండెంట్ గా పోటీ చేసి ఓడించాననే కక్షతో నేడు ఆ విష నాగులన్నీ మళ్లీ ఒకచోటకు చేరాయి అన్నారు. వాళ్లలో వాళ్లకు అనేక గొడవలు ఉన్నాయని, తన దగ్గరకు వస్తే పరిష్కరించి పంపించానని ఇది నిజం కాదా చెప్పాలని సవాల్ విసిరారు. ప్రధాన వాణిజ్య కేంద్రంగా ఉన్న తాడేపల్లిగూడెంలో ఎలాంటి ఒత్తిళ్లు లేకుండా వ్యాపారం చేసుకోవడానికి తాను కాపాడుతానని నమ్మకం వ్యాపారులకు ఉందన్నారు. శాంతి భద్రతలను కాపాడి మహిళలకు రక్షణ కల్పిస్తానని అక్క చెల్లెమ్మలకు కొట్టన్న ఉన్నాడనే ధైర్యం ఉందన్నారు. తాను రాజకీయాల్లో ఉన్నంతకాలం అసాంఘిక శక్తులు ఆటలు చెల్లుబాటు కావని హెచ్చరించారు. రాజన్న కుమారుడు జగనన్న తండ్రిని మించిన తనయుడుగా సంక్షేమ పాలన అందిస్తున్నారు అన్నారు. ప్రజలంతా తిరిగి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి, జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి చేయడానికి సంసిద్ధులుగా ఉన్నారన్నారు. ఇది చూసి తట్టుకోలేక కాలకూట నాగులన్నీ ఒకచోట చేరి విషాన్ని చిమ్ముతున్నాయన్నారు. మే 13వ తేదీన జరిగే పోలింగ్ లో ఓటు అనే వజ్రాయుధంతో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ హెచ్చరించారు.

## కోలహాలంగా బొలిశెట్టి శ్రీనివాస్ నామినేషన్

తాడేపల్లిగూడెం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ నామినేషన్ శుక్రవారం కోలాహలంగా సాగింది. నియోజవర్గం నలుమూలల నుంచి భారీగా యువత, మహిళలు తరలివచ్చారు. ముందుగా బొలిశెట్టి నివాసం నుంచి బయలుదేరి కే పెంటపాడు వేణుగోపాలస్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ ర్యాలీగా కే పెంటపాడు నుంచి తాడేపల్లిగూడెం చేరుకున్నారు. కేరళ నృత్యాలు, తీన్మార్ డప్పులతో ర్యాలీ సాగింది. ఈ ర్యాలీలో బొలిశెట్టి శ్రీనివాస్ తో పాటు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ముల్లపూడి బాపిరాజు, నాయకులు తోట గోపి, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ, రెండు జిల్లాల కూటమి అబ్జర్వర్ రవి తోపాటు నియోజవర్గ స్థాయి నాయకులు తరలివచ్చారు. అనంతరం రిటర్నింగ్ అధికారికి బొలిశెట్టి తన నామినేషన్ పత్రాలను కూటమి నాయకులతో కలిసి అందించారు.

## బుట్టమ్మ ఆస్తులు రూ.161.21 కోట్లు



కర్నూలువైకాపా అభ్యర్థి బుట్టా రేణుక ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రమేనని సీఎం జగన్ ఇటీవల సిద్ధం సభలో చేసిన వ్యాఖ్యలు..ఆమె అఫిడవిట్లో పేర్కొన్న వివరాలతో మరోసారి చర్చనీయాంశమయ్యాయి. అఫిడవిట్ ప్రకారం.. రేణుక, ఆమె భర్త శివనీలకంఠ పేరిట ఉన్న ఆస్తుల విలువ రూ.161.21 కోట్లు. చరాస్తులు రూ.142.46 కోట్లు, స్థిరాస్తులు రూ.18.75 కోట్లు. అప్పులు రూ.7.82 కోట్లు. 2014లో వీరి ఆస్తులు రూ.242.60 కోట్లు.ఆమె ఆటోమొబైల్స్, హోటళ్లు, విద్యాసంస్థలు నిర్వహిస్తున్నారు. హోండా, టాటా మోటార్స్ వాహనాల డీలర్‌షిప్ కలిగి ఉన్నారు. బుట్టా కన్వెన్షన్ హాలు నడుపుతున్నారు. హైదరాబాద్ మాదాపూర్, ఇజ్జత్‌నగర్‌లలో ప్లాట్లు, భవనాలున్నాయి. 2,375 గ్రాముల బంగారం, వజ్రాల హారాలు, విలువైన రాళ్లతో కూడిన ఆభరణాలున్నాయి. వీటి విలువ రూ.2.54 కోట్లు. రేణుక భర్త పేరిట 435 గ్రాముల బంగారు నగలున్నాయి.

బుట్టా దంపతులకు తేజస్వి జ్యువెలర్స్‌లో రూ.11.10 కోట్లు, తేజస్వి మోటార్స్‌లో రూ.24 కోట్లు, బుట్టా హాస్పిటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్‌లో రూ.17.46 కోట్లు, బుట్టా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్‌లో రూ.59.68 కోట్ల విలువైన షేర్లు ఉన్నాయి.ఐటీ నిబంధనలు ఉల్లంఘించినందుకు రేణుకపై హైదరాబాద్‌లోని ఆర్థిక నేరాల న్యాయస్థానంలో మూడు కేసులు నడుస్తున్నాయి. కర్నూలులో ఒక కేసు ఉంది.

## వటపత్రశాయి అలంకారంలో కోదండరాముని వైభవం

తిరుపతి, ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు శుక్రవారం ఉదయం వటపత్రశాయి అలంకారంలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు.ఉదయం 8 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. పురాణాల ప్రకారం.. జలప్రళయం సంభవించినపుడు శ్రీమహావిష్ణువు మర్రి ఆకుపై తేలియాడుతూ చిన్న శిశువుగా దర్శనమిస్తారు. కుడికాలి బొటనవేలిని నోటిలో పెట్టుకుని ఆస్వాదిస్తుంటారు. ఈ ఘట్టాన్ని గుర్తుచేస్తూ శ్రీమహావిష్ణువు అవతారమైన శ్రీరాముడు భక్తులకు కనువిందు చేశారు. భక్తుల కష్టాలను కడతేర్చేందుకు ఎప్పుడూ ముందుంటానని స్వామివారు ఈ అలంకారం ద్వారా తెలియజేస్తున్నారు. వటపత్రశాయి మహిమను అన్నమయ్య తన సంకీర్తనల్లో చక్కగా వర్ణించారు.

## శ్రీశైలం, నందికొట్కూరు, నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గాలకు అభ్యర్థుల నామినేషన్లు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు

నంద్యాల, ఏప్రిల్ 19నామినేషన్ల ప్రక్రియలో భాగంగా రెండో రోజైన శుక్రవారం నాడు నంద్యాల జిల్లాలోని శ్రీశైలం, నందికొట్కూరు, నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గాలకు ఆరు మంది అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులకు సమర్పించారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గానికి, ఆళ్లగడ్డ, డోన్, బనగానపల్లె అసెంబ్లీ నియోజకవర్గాలకు అభ్యర్థులు ఎవరు తమ నామినేషన్లు దాఖలు చేయలేదని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## టిడిపిలోకి చేరిన 40 కుటుంబాలు







తుగ్గలి మండల పరిధిలోని గల మారేళ్ల గ్రామం మరియు లింగనేని దొడ్డి గ్రామాలకు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ,సిపిఐ పార్టీకి చెందిన నాయకులు శుక్రవారం రోజున నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గం ఆధ్వర్యంలో టిడిపిలోకి చేరారు.దాదాపు సుమారు 40 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి చేరినట్లు మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు తెలియజేశారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడంలో విఫలమయిందని,అదేవిధంగా రైతాంగాన్ని, వ్యవసాయ కార్మికుల్ని,నిరుద్యోగుల్ని విస్మరించడం జరిగిందని,తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించడంలో విఫలమైనందుకే పత్తికొండ నియోజకవర్గం సమర్థవంతమైన నాయకత్వం ప్రజాసమస్యలు పరిష్కరించగల శక్తి సామర్థ్యం గల వ్యక్తి కెఈ శ్యామ్ కుమార్ అని నమ్మి తెలుగుదేశం పార్టీలో చేరినట్లు సభ్యులు తెలియజేశారు.ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించ గల సమర్థుడు అని కేఈ శ్యాంబాబు అని, అందుకే తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందని వారు తెలియజేశారు.ఈరోజు చేరిన వారిలో మారెళ్ళ గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ నాయకుడు ప్రజానాట్య మండలి గౌరవ జిల్లా అధ్యక్షుడు ఎరుకులప్ప గారి కురువ ధనుంజయ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మారెళ్ళ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ రామదుర్గం రామాంజనేయులు, మారెళ్ళ గ్రామపంచాయతీ నాలుగవ వార్డ్ మెంబర్ మైకు యశోదమ్మ,ఇరుకులప్ప గారి నరసప్ప,ఇరుకులప్ప గారి చిన్న నరసప్ప, నాగరాజు, ఇరుకులప్ప గారు నరసింహులు, ఇరుకులప్ప గారి భరత్,బత్తిన సుదర్శన్,బత్తిన దేవేంద్ర,దేవేంద్ర,మంకీ లింగన్న,కురువ రామకృష్ణ,కూతల నెట్టికంటయ్య,కూతల రామాంజనేయులు,వీరాంజనేయులు,మైకు పవన్ కుమార్,హరి,నరేష్,పొండికూర సంజన, గోసి రాముడు,కురువ గోపి,మొట్టి రంగన్న అదేవిధంగా లింగనేని దొడ్డి గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి బోయ రామకృష్ణ,బోయ వెంకటేష్,దాసరి బోయ పెద్దయ్య,పెద్ద వెంకట రాముడు,చిన్న వెంకటరాముడు ఆంజనేయులు,దాసరి మద్దిలేటి,దాసరి రవి,దాసరి పెద్దయ్య,చిన్న చిన్నప్ప గారి ఆంజనేయులు,కొత్త బురుజు అంజనేయ,కొత్త బురుజు చంద్రన్న,కొత్త బురుజు మహేష్,మండగిరి రమేష్ తదితరులు సుమారు 40 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ పత్తికొండ కార్యాలయంలో కేఈ శ్యామ్ కుమార్ వారికి పార్టీ కండువాను కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు,రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోహర్ చౌదరి, మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు,ఎద్దుల దొడ్డి శ్రీనివాసులు,కొత్తూరు శివరాముడు తదితర మండల టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### పెందుర్తి అసెంబ్లీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన అన్నంరెడ్డి అదీప్ రాజ్

పరవాడ పెందుర్తి నియోజకవర్గం వైస్సార్సీపీ అభ్యర్థిగా అన్నంరెడ్డి అదీప్ రాజ్ శుక్రవారం పెందుర్తి మండలం రాంపురం గ్రామం నుండి భారీ ర్యాలీ గా వెళ్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెందుర్తి అసెంబ్లీ అభ్యర్థిగా శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ప్రతిపదకులు గా రాష్ట్ర సిఈసి సభ్యులు పైల శ్రీనివాసరావు, 96 వార్డ్ దాడి రమణ చిట్టి, 95 వ వార్డ్ కార్పొరేటర్ ముమ్మాన దేముడు , రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బైల పూడి భగవాన్ జై రాం పాల్గొని రిటర్నింగ్ అధికారి శేష శైలజ కు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

# ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా షేక్ లాల్ జాన్ పాషా



ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 19 (ప్రజాబలం) ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ కు 2024-25 సంవత్సరంనకు ఇటీవల న్యాయవాదులకు ఎన్నికలు జరిగిన నేపథ్యంలో ప్రధాన కమిటీ ఎన్నిక జరిగింది. అనంతరం ప్రధాన కమిటీకి అనుబంధంగా న్యాయవాదుల ఎగ్జిక్యూటివ్ కమిటీని ప్రకటించారు. ఈ కమిటీ నందు 19 మంది న్యాయవాదులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ గా ఖమ్మం నగరానికి చేందిన షేక్ లాల్ జాన్ పాషా ఎన్నికైనారు. ఆయనతో పాటు ఎ తిరుపతిరావు ఎస్ వెంకటేశ్వరరావు గుప్తా తన్నీరు పాపయ్య పులి నరసింహారావు పాలడుగు వెంకయ్య చౌదరి ఎల్ కృష్ణ మోహన్ కొప్పుల రవికుమార్ సంపత్ కుమార్ కంచర్ల విజయ్ కుమార్ దారావత్ ప్రసాద్ జడ సురేష్ ఆవుల అనురాధ వెంకటరమణాచారి వేల్పుల సురేష్ దుర్గా రాణి రామానుజం మహేష్ స్పందనా రెడ్డి ముమ్మాడి సతీష్ లకు స్థానం కల్పించారు. ఈ సందర్భంగా ఈసి మెంబర్ లాల్ జాన్ పాషా మాట్లాడుతూ జిల్లా బార్ అసోసియేషన్ తో కలిసి న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తామని జిల్లా కోర్ట్ నందు దీర్ఘకాలంగా పెండింగ్ ఉన్నా సమస్యలను పరిష్కరించటానికి జూనియర్ న్యాయవాదుల సమస్యల పరిస్కారానకు కృషి చేస్తామని తెలిపారు. తనకు కమిటీ నందు అవకాశం కల్పించిన జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేరెళ్ళ శ్రీనివాస్ కి జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతనిప్పు వెంకటేశ్వర రావుకి బార్ అసోసియేషన్ కమిటీకి సీనియర్ న్యాయవాది మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొండపల్లి జగన్ మోహన్ రావు కి సీనియర్ న్యాయవాది షేక్ లతీఫ్ కి సీనియర్ న్యాయవాదులకు ధన్యవాదములు తెలిపారు.

# వేసవి క్రీడా శిబిరాల నిర్వహణ కొరకు వివరాలు సమర్పించాలి

## జిల్లా క్రీడా యువజన సర్వీసుల శాఖ అధికారి కీర్తి రాజ్వీరు



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19 : మంచిర్యాల జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో వేసవి క్రీడా శిబిరాల నిర్వహణ కొరకు ఆసక్తి గల సీనియర్ క్రీడాకారులు,పి.ఈ.టి.లు, పి.డి.లు వివరాలు సమర్పించాలని జిల్లా క్రీడా యువజన సర్వీసుల శాఖ అధికారి కీర్తి రాజ్వీరు ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడా అంశం,గ్రామం,మండలం ఇతరత్రా పూర్తి వివరాలను ఈ నెల 26వ తేదీన జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని 2వ అంతస్తులో గల జిల్లా క్రీడాధికార సంస్థ కార్యాలయంలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అందజేయాలని తెలిపారు. మే 1 నుండి 31వ తేదీ వరకు శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని,వివరాలకు 9963539234, 9866458725 లలో సంప్రదించవచ్చని తెలిపారు.

# పల్లా జాన్ రాములు జ్ఞాపకార్థం నిరుపేద ప్రజలకు నిత్యవసర వస్తువులు పంపిణీ

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 19 (ప్రజాబలం) ఖమ్మం ప్రముఖ సమాజ సేవకుడు పల్లా కిరణ్ కుమార్ తల్లి పల్లా సుశీల భర్త కీర్తిశేషులు పల్లా జాన్ రాములు జ్ఞాపకార్థం స్థానిక ఖమ్మం నగరంలో పల్లా కిరణ్ స్వగృహం (ఎస్పి ఆఫీస్ రోడ్డు) లో ఇటీవలే మరణించిన ప్రముఖ సమాజ సేవకుడు పల్లా కిరణ్ తల్లి పల్లా సుశీల పెద్దకర్మ సందర్భంగా పల్లా కిరణ్ ఆధ్వర్యంలో నిరుపేద అనాధ బాలబాలికలకు (సుమారు 100 మంది) వేసవికాలంలో చెప్పులు లేక ఇబ్బంది పడుతున్నారని తెలుసుకుని పిల్లలకు కొత్త చెప్పులు కొత్త బట్టలు మరియు బిస్కెట్లు, చాక్లెట్స్ పంపిణీ చేసి మరోసారి మానవత్వం ఉన్న నేతగా చాటుకున్నారు ఈ కార్యక్రమంలో బంధువులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు



# ఉపాధి హామీ పనులను పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19 : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా జిల్లాలోని కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు బి రాహుల్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్,జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పరిషత్ ముఖ్య నిర్వహణ అధికారి గణపతి లో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు,మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎం.పీ.ఓ తో ఉపాధి హామీ పనులను నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను నిర్వహణలో భాగంగా ఉపాధి కూలీల సంఖ్య పెంచాలని, వేసవిలో ఉష్ణోగ్రత దృష్ట్యా ప్రతి ప్రదేశాల్లో త్రాగునీరు, నీడ సౌకర్యంతో పాటు అవసరమైన మందులు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలని వడదెబ్బకు గురైన బాధితులకు ప్రథమ చికిత్స అందించి సమీప లోని ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించాలని తెలిపారు. ప్రతి ఉపాధి కూలీలకు 2 రూపాయల 50 పైసలు చొప్పున చాగంటి కొరకు కేటాయించడం జరిగిందని, పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పని ప్రదేశాలను తరచుగా సందర్శించాలని, అవసరమైన ఏర్పాట్లు ను చేయాలని,జాబ్ కార్డు వివరములను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని తెలిపారు. పనులకు హాజరయ్యే ఉపాధి కూలీల హాజరు పట్టిక సాంకేతిక సహాయకులు అందించాలని, నెల కు ఒకసారి క్లోజ్ గాని దివాస్ కార్యక్రమం నిర్వహించాలని, ఏడు రకాల రిజిస్ట్రేషన్ ను తప్పనిసరిగా నిర్వహించాలని, ప్రతి ప్రదేశంలో పని ప్రారంభించిన మొదటి వారంలోనే పని వివరములు తెలిపే బోర్డును ఏర్పాటు చేయాలని, అధిక డిమాండ్ కలిగిన మొక్కలను నర్సరీలో అభివృద్ధి చేసి, నాటి సురక్షించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి పనుల్లో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇంజనీరింగ్ విభాగం అధికారులు అభివృద్ధి పనుల సంబంధిత ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందని, పనులు నిరసనకు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ త్వరగా ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏకరూప దుస్తుల తయారీ కొరకు విద్యార్థిని,విద్యార్థుల కొలతలు ఇప్పటికే తీసుకోవడం జరిగిందని, మెటీరియల్ వచ్చిన వెంటనే తయారు చేయడం జరుగుతుందని, సకాలంలో నన్నితతో కూడిన ఏకరూప దుస్తుల అందించే విధంగా స్వయం సహాయక సంఘాల సభ్యులను ప్రోత్సహించాలని తెలిపారు. వేసవికాలం అయినందున జిల్లా లోని మారుమూల ప్రాంతాలకు సైతం త్రాగునీటి అందించడంలో పంచాయితీ కార్యదర్శుల పనితీరు బాగుందని,పని తీరును బాగుంటేనే,ఇదే విధంగా వేసవిలో పూర్తి అయ్యేవరకు కృషి చేయాలని తెలిపారు. గత శాసనసభ ఎన్నికల్లో పంచాయతీ శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు నిర్వహించిన ప్రాంత అభినందనీయమని, ఇదే తరహాలో లోక్ సభ ఎన్నికల నిర్వహణ ను బాధ్యత విధంగా నిర్వహించి,ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సమయంతో పని చేయాలని తెలిపారు. గ్రామంలోని పరిశుద్ధ నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సిబ్బంది తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. లోక్ సభ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ శాతాన్ని పెంపొందినందుకు జిల్లాలోని ఓటర్ అవగాహన కార్యక్రమంలో ఈనెల 15 నుంచి 21 తేదీ వరకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, వయసు హరిత ఉండి ఓటరు జాబితాలో వివరాలు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకొనేల అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం అందరిచే ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత వివిధ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వహిష్కరణలతో విద్యార్థులు ముందుకు రావాలని

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19 : విద్యార్థులు నూతన ఆవిష్కరణ లతో ముందుకు రావాలని, వేసవి సెలవుల్లో జిల్లా సైన్స్ కేంద్రంలో విజ్ఞాన శాస్త్రాలపై ఏర్పాటు చేసిన ఉచిత సైన్స్ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో వేసవి శిక్షణ శిబిరాల సంబంధించి గోడ పత్రాలు,కరపత్రాలను జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్య,ముఖ్య ప్రణాళిక అధికారి గుగ్గిళ్ళ సత్యం, జిల్లా సైన్స్ అధికారి మధుబాబు లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లా సైన్స్ కేంద్రం,జిజ్ఞాస సంచార ప్రయోగశాల ద్వారా జిల్లాలోని మారుమూల గ్రామీణ ప్రాంతాలకు కూడా విజ్ఞానాన్ని పంచుతూ, శాస్త్రీయ విజ్ఞానాన్ని ప్రయోగాత్మకంగా విద్యార్థులకు చేరువగా చేయడం జరుగుతుందని, వేసవి సెలవుల్లో విద్యార్థులు విజ్ఞాన తృష్టితో బావి ఆవిష్కరణగా తీర్చిదిందుకు గత 4 సంవత్సరాల గా సైన్స్ కేంద్రం ద్వారా వేసవిలో సైన్స్ శిక్షణ శిబిరాన్ని కొనసాగించడం జరుగుతుందని, ఈ క్రమంలో ఈనెల 26వ తేదీ నుండి శిక్షణ శిబిరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు గూగుల్ ఫారం ను ఈనెల 22వ తేదీ లోగా పూర్తిచేసి, శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని, సమాజంలో అనేక సమస్యలకు పరిష్కారం చేసే నూతన ఆవిష్కరణలను రూపొందించాలని అన్నారు. ఈ శిక్షణ శిబిరంలో 100 మంది విద్యార్థులకు అవకాశం కల్పించడం జరుగుతుందని,జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల ఆవరణలో గల జిల్లా సైన్స్ కేంద్రంలో ఈ కార్యక్రమం పూర్తి ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# బద్వేలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డాక్టర్ సుధా 22న నామినేషన్

## మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి

బద్వేల్ పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈనెల అనగా 22వ తేదీ జరగబోయే ఎమ్మెల్యే సుధమ్మ నామినేషన్ గురించి బద్వేల్ మున్సిపాలిటీ మరియు బికోడూర్, గోపవరం ,అట్లూరు నాయకులతో సమావేశం నిర్వహించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు నిమ్మకాయల సుధాకర్ రెడ్డి ,బద్వేల్ యువ నాయకులు దేవసాని ఆదిత్య రెడ్డి నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి వారితోపాటు మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ను డైరెక్టర్లు పలు మండల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు×

# నేడుకడపపార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా షర్మిలారెడ్డి నామినేషన్



బద్వేలుకడప పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వై.ఎస్. షర్మిలా రెడ్డి శనివారం నామినేషన్ దాఖలు చేస్తారు, ఈ సందర్భంగా ర్యాలీ తదనంతరం భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమం క్రింద తెలిపిన విధంగా జరుగును. ఉ. 8.00 గం.లకు : శ్రీమతి వై.ఎస్. షర్మిలా రెడ్డిగారు ఇడుపులపాయ నుండి బయలుదేరుతారు.

ఉ. 8.45 గం.లకు : శ్రీమతి వై.ఎస్. షర్మిలా రెడ్డిగారు వై.ఎస్.ఆర్. సర్కిల్ మీదుగా కడప చేరుకుంటారు. ఉ. 9.15 గం.లకు : ఎిఎ సర్కిల్ నుండి ర్యాలీ ప్రారంభం.

ఉ. 9.40 గం.లకు : ర్యాలీ సంధ్యా సర్కిల్ చేరుకుంటుంది.

ఉ. 10.00 గం.లకు : ర్యాలీ కోటి రెడ్డి సర్కిల్ చేరుకుంటుంది.

ఉ. 10.30 గం.లకు : ర్యాలీ అంబేద్కర్ సర్కిల్ చేరుకుంటుంది.

ఉ. 11.00 గం.లకు : ర్యాలీ ఆఅఅ ఆఫీస్ వద్ద ముగుస్తుంది.

ఉ. 11.10 గం.లకు : శ్రీమతి వై.ఎస్. షర్మిలా రెడ్డిగారి నామినేషన్ కార్యక్రమం.

ఉ. 11.45 గం.లకు : భారీ బహిరంగ సభ

మ. 12.30 గం.లకు ముగింపు కార్యక్రమం ఉంటుందని కాంగ్రెస్ పార్టీ పరిపాలన ప్రధాన కార్యదర్శి ఎస్ ఎస్ రాజు తెలిపారు

## ప్రజాబలం హైదర్ నగర్ డివిజన్ డివిజన్ అధ్యక్షుని సమక్షంలో నూతన యువమోర్చా కమిటి




123 హైదర్ నగర్ డివిజన్ లో యువమోర్చా అధ్యక్షుడు కృష్ణ సంగని సమక్షంలో నూతన యువమోర్చా కమిటిని ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఉపాధ్యక్షుడిగా ఆకాశ్, ప్రధాన కార్యదర్శులు గా సాయి తేజ మరియు ప్రసాద్, కార్యదర్శులుగా శామ్యూల్ మరియు సందీప్ సింగ్ లను నియమించటం జరిగింది. ఈ కారిక్రమంలో డివిజన్ అధ్యక్షులు నవీన్ గౌడ్ ,ఓబీసీ అధ్యక్షులు శేషయ్య,కోశాధికారి బాలాజీ ,ఉపదక్షులు మల్లేష్, కొడాలి ప్రసాద్,అభి తదితరులు పాల్గొన్నారు..

## టీ టైమ్ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రేమ్‌కూమార్




ప్రజాబలం కూకట్పల్లి-ఈరోజు కూకట్ పల్లి నియోజకవర్గంలోని JNTU నుండి హైటెక్ సిటీ రోడ్డు 3వ పేస్ (KS బేకర్ ) ఎదురుగా భవిరెడ్డి భూశంకర్ దంపతులు నూతనముగా ఏర్పాటుచేసిన TEA-TIME పాయింట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా కూకట్పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కంటెస్టెడ్ MLA శ్రీ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ విచ్చేసి TEA-TIME షాపుని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ .. యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా వ్యాపార రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అలాగే మరికొందరికి ఉపాధి కల్పించాలని , యువత యొక్క స్వయం ఉపాధి ద్వారా దేశాభివృద్ధి తోడ్పడుతుందని , రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు యువత స్వయం ఉపాధికై రుణాల రూపేనా సహాయం చేయాలని అన్నారు .

ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన పార్టీ కోఆర్డినేటర్ కొల్లా శంకర్ , కలిగినిడి ప్రసాద్ ,అంజి ,పులగం సుబ్బు, షణ్ముఖ ,సామన రాజు,వెంకటేశ్వరరావు, బాల కోటేశ్వరరావు ,శేఖర్ , అనిల్ , చిన్నం దేవ సహాయం , సుబ్బారావు (సుబ్బు ),తోట మురళి మరియు భూశంకర్ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు .

## ఎన్నికల వ్యయ పరిశీలన బృందాలు అభ్యర్థుల ఖర్చుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలి

### జిల్లా వ్యయ పరిశీలకులు మనోజ్ అలోయిస్ లక్రా, ధృవ్ భోళా



ప్రజాబలం ప్రతినిధి. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఏప్రిల్ 19: పార్లమెంట్ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ లు వేసిన నాటి నుండి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల వ్యయ పరిశీలన బృందాలు అభ్యర్థుల ఖర్చుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలనీ జిల్లా వ్యయ పరిశీలకులైన మనోజ్ అలోయిస్ లక్రా, ధృవ్ భోళా లు అన్నారు.

శుక్రవారం వ్యయ పరిశీలకులు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు , స్టాటిక్ సర్వేలెన్సు బృందాలు, వీడియో సర్వేలెన్సు బృందాలు, వీడియో వ్యూయింగ్ బృందాలు, అకౌంటింగ్ బృందాలు, షాడో టీమ్ లతో కలెక్టరేట్ లోని సమావేశ మందిరములో టీం సభ్యులతో సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో అన్ని టీంలు సమన్వయంతోఎన్నికల విధులు నిర్వహించాలని, అనుమానాస్పద ఖాతాలను చెక్ చేయాలనీ ఇన్ కమ్ టాక్స్ , బ్యాంకు అధికారులను ఆదేశించారు. పరిశీలకులు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు , స్టాటిక్ సర్వేలెన్సు బృందాలు, వీడియో సర్వేలెన్సు బృందాలు, వీడియో వ్యూయింగ్ బృందాలు, అకౌంటింగ్ బృందాలు, షాడో టీమ్, అకౌంటింగ్ టీం సభ్యులు సమర్థవంతంగా బాధ్యతలను నిర్వహించాలని ఆదేశించారు. అకౌంటింగ్ టీం సభ్యులు వివరాలను షాడో అబ్జర్వేషన్ రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. ర్యాలీ లు, సమావేశాలు నిర్వహించిన పార్టీ ప్రచార ఖర్చులు నిర్ణయించిన రేట్ల ప్రకారం నమోదు చేయాలన్నారు. కరపత్రాలు పోస్టర్లు, ఫ్లెక్సీలు ముద్రించినట్లు, ప్రింటర్ మరియు ప్రచురణ కర్తలు ఎన్నికల ప్రాతినిధ్యం చట్టం 127 ఏ ప్రకారం నిబంధలను పాటించాలని అన్నారు. ఎం సి ఎం సి ద్వారా ఎన్నికలలో ప్రకటనలు జిల్లా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ సర్టిఫికేషన్ చేయనున్నట్లు ఎన్నికల సంఘం విడుదల చేసిన రేట్ల ప్రకారం ఎన్నికల వ్యయం నమోదు చేయాలన్నారు. ఎం సి ఎం సి కమిటీ ద్వారా రోజువారీ దినపత్రికలలో వచ్చే పెయిడ్ న్యూస్ పై దృష్టి సారించాలని, సోషల్ మీడియా పై పటిష్ట నిఘా ఉండాలన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టేలా డబ్బు, మద్యం పంపిణి పై ఫ్లైయింగ్ స్క్వాడ్స్, ఎస్ ఎస్ టి తనిఖీలు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. లావాదేవీల పై పర్యవేక్షణ చేయాలనీ అన్నారు. అన్ని టీం లు జాగ్రత్తగా ఉండి పర్మిషన్స్ సరిగా ఉందా లేదా అని చెక్ చేయాలన్నారు. ఎన్ ఓ సి గ్రీవెన్స్ టీం ద్వారా సీజ్ చేసిన డబ్బు, మద్యం ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు వివరించారు. సువిధ పోర్టల్ లో నమోదు పై రాజకీయ పార్టీల వారికీ అవగాహన కల్పించమని, ఎం సి సి నియమ నిబంధనలు పాటించేల చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. జిల్లాలో చెక్ పోస్టుల ద్వారా నిఘా ఏర్పాటు చేశామని పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, తనిఖీలు ముమ్మరం చేయడం తో పాటు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి అక్రమంగా తరలించే మద్యం, నగదు పై దృష్టి పెట్టామని తెలిపారు.

అనంతరం సి విజిల్ యాప్, టోల్ ఫ్రీ నెంబర్ 1950 కాల్ సెంటర్, గ్రీవెన్స్ కమిటీ సెంటర్ మరియు ఎం సి ఎం సి మరియు మీడియా సెంటర్ లను వ్యయ పరిశీలకులు తనిఖీ చేసి వివరాలు అడిగి తెలుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఎం సి సి నోడల్ అధికారి కృష్ణ రెడ్డి, ఎక్స్ పెండిచార్ మానిటరింగ్ నోడల్ అధికారి రాజేందర్ రెడ్డి, నోడల్ అధికారులు, ఇతర టీం సభ్యులు పాల్గొన్నారు.

## నేను పక్కా లోకల్ గెలిచేది నేనే...సునీత మహేందర్ రెడ్డి మల్కాజిగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి



(కూకట్‌పల్లి, ప్రజాబలం న్యూస్, 19 ఏప్రిల్) కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కె.పి.హెచ్.బి. కాలనీలో శుక్రవారం ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. మల్కాజిగిరి పార్లమెంట్ స్థానంలో తన గెలుపు తధ్యమని, కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ముందుగా వరసిద్ధి వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్.ఐ.జి ఫ్లాట్స్ లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సునీత మహేందర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం హౌసింగ్ బోర్డ్ ఫంక్షన్ హాల్ లో జరిగిన బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చసిన కార్యకర్తలకు గుర్తింపు ఉంటుంది అని, భవిష్యత్తులో ఇందిరమ్మ కమిటీల ద్వారా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు న్యాయం జరుగుతుందన్నారు. తనను నాన్ లోకల్ అంటున్నారని అసలు సిసలైన లోకల్ అభ్యర్థిని తానేనని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు.

## జిల్లాలో 5 మంది స్వతంత్ర అభ్యర్థులు ఆరు నామినేషన్లు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్



ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఏప్రిల్ 19:మేడ్చల్ మల్కాజిగిరి - 7 పార్లమెంట్ స్థానాలకు నామినేషన్ల ప్రక్రియ లో భాగంగా రెండవ రోజు శుక్రవారం జిల్లాలో ( 5)మంది స్వతంత్ర అభ్యర్థులు ఆరు నామినేషన్లు వేసినట్లు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు.

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పార్లమెంట్ స్థానానికి స్వతంత్ర అభ్యర్థులుగా ఓరుగంటి వెంకటేశ్వర్లు, పెండ్యాల సాయి వరప్రసాద్ , రాజేష్ మిశ్రా శివ్, చలిక చంద్ర శేఖర్, ఒక్కొక్క సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేయగా, కుడుపూడి వి వి ఎస్ నారాయణ రెండు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేయడం జరిగిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

## రాయి దాడి కేసులో కొత్త అంశాలు

విజయవాడ, ఏప్రిల్ 19 సీఎం జగన్ పై రాయి దాడి ఘటనకు సంబంధించి పోలీసులు రిమాండ్ రిపోర్టులో కీలక విషయాలు వెల్లడించారు. ఈ కేసులో ఏ1 గా ఉన్న నిందితుడు సతీష్ ను విజయవాడ సెషన్స్ కోర్టులో హాజరు పరచగా.. కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో సతీష్ ను నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు. సీసీ ఫుటేజీ, వీడియోల ఆధారంగా సతీష్ ను నిందితుడిగా గుర్తించి అరెస్ట్ చేసినట్లు పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. అతని ఫోన్ కూడా సీజ్ చేశామన్నారు. సీఎం జగన్ ను అంతమొందించాలనే ఉద్దేశంతోనే దాడి చేసినట్లు తెలిపారు. అదును చూసి సున్నితమైన తల భాగంలోనే కుట్ర ప్రకారం రాయితో దాడి చేసినట్లు చెప్పారు. సీఎం జగన్ కు ఒకసారి రాయి తగలకపోవడంతో రెండోసారి మిస్ కాకుండా దాడికి పాల్పడ్డాడు. డాబా కోట్ల సెంటర్ లో దాడి చేసేందుకు యత్నించాడు. వివేకానంద స్కూల్ పక్కన ఉన్న బెంచ్ దగ్గరకు వెళ్లి సతీష్ రాయితో దాడి చేశాడు. అక్కడ తోపులాట ఉండడంతో అక్కడి నుంచి వెళ్లిపోయాడు. ఈ కేసులో ఏ2 ప్రోద్బలంతోనే సతీష్ దాడి చేశాడు.' అని రిమాండ్ రిపోర్టులో పోలీసులు స్పష్టం చేశారు.అయితే, ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి మైనర్ అని నిందితుడి తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. పోలీసులు ఇచ్చిన పుట్టిన తేదీ వివరాలు.. ఆధార్ లో తేదీకి తేడా ఉందని కోర్టు దృష్టికి తెచ్చారు. నిందితుడి ఆధార్ కార్డులో పుట్టిన తేదీని పరిగణలోకి తీసుకోవాలని అన్నారు. అతను నేర చరిత్ర కలిగిన వ్యక్తి కాదని.. రాయి విసిరితే హత్యాయత్నం కేసు పెడతారా అని వాదించారు. కాగా, దురుద్దేశపూర్వకంగానే నిందితుడు సీఎంపై రాయితో దాడి చేశాడని పోలీసుల తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీనికి హత్యాయత్నం సెక్షన్ వర్తిస్తుందని వాదించారు. ఇరువైపులా వాదనలు విన్న న్యాయస్థానం.. మున్సిపల్ అధికారుల ధ్రువపత్రాన్ని పరిగణలోకి తీసుకుంటామని స్పష్టం చేసింది. సతీష్ కు రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.కాగా, విజయవాడలో ఈ నెల 13న 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర చేస్తుండగా.. సీఎం జగన్ పై సింగ్ నగర్ వద్ద రాయి దాడి జరిగింది. దీనిపై విచారించేందుకు విజయవాడ నగర పోలీస్ కమిషనర్ కాంతి రాణా ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు. సీసీ ఫుటేజీ, వీడియోల ఆధారంగా అనుమానితులను ప్రశ్నించిన పోలీసులు.. ఐదుగురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం సతీష్ అనే యువకుడే సీఎం జగన్ పై రాయి దాడికి పాల్పడ్డాడని గుర్తించారు. అటు, సీఎంపై రాయి దాడి ఘటన రాజకీయంగానూ హీట్ పెంచింది. ఇది ఆకతాయిల పని కాదని.. పక్కా ప్రణాళికతో చేసిందే అని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు.

## ఇన్సూరెన్స్ ద్వారానే ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత

### బాధిత కుటుంబానికి10లక్షలచెక్కునుఅందజేసినమల్లిబాబు యాదవ్



ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 19 (ప్రజాబలం) ఖమ్మం జిల్లా రఘునాధపాలెం లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత భరోసా లభిస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని పంగిడి గ్రామానికి చెందిన భుక్యా కబీర్ రెండు సంవత్సరాల క్రితం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో 50 రూపాయల పాలసీ తీసుకున్నారు. ఇటీవల కాలంలో ఆయన అనారోగ్యంతోమృతి చెందడంతో నామిని అయిన భుక్యా శశికి 10 లక్షల రూపాయల చెక్కును మల్లి బాబు యాదవ్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజీఎం అట్లా సురేష్ శుక్రవారం ఆ గ్రామంలో అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో సంపాదించే వ్యక్తి చనిపోతే ఆ కుటుంబం వీధిన పడకుండా ఆర్థికంగా ఇన్సూరెన్స్ కాపాడుతుందని వెల్లడించారు. తమ తమ భద్రతతో పాటు కుటుంబ భద్రత కోసం ప్రతి కుటుంబం ఇన్సూరెన్స్ చేయించు కోవాలని విజ్ఞప్తి చేశారు. ఇన్సూరెన్స్ పాలసీ కట్టిన వ్యక్తికి ఎలాంటి ప్రమాదం జరగకుండా ఉంటే వడ్డీ బోనస్ తో కలిపి ఇన్సూరెన్స్ కంపెనీలు డబ్బులు చెల్లిస్తాయని వెల్లడించారు. ప్రతి ఒక్కరు తాము సంపాదించిన దాంట్లో కొంత మొత్తం ఇన్సూరెన్స్ చేయించు కోవాలని సూచించారు. ప్రజలు రైతులు తమ తమ వాహనాలకు, పంటలకు, పశువులకు, ఇతర జంతువులకు ఇన్సూరెన్స్ చేయించు కుంటారని కానీ తమకు తాము మాత్రం ఇన్సూరెన్స్ చేయించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ పాలసీలు చేయించు కోవాలని అది భవిష్యత్ తరాలకు బంగారు బాటలో వేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఖమ్మం డివిజనల్ మేనేజర్ కుంచాల చిరంజీవి , ఖమ్మం బ్రాంచ్ మేనేజర్ పిన్ని సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భానోత్ నరసింహ నాయక్, మేకల మల్లికార్జున్ రావు, ఎగ్జిక్యూటివ్ మేనేజర్లు రాంబాబు, వెంకటకృష్ణ నాగరాజు కోటేశ్వరరావు డివో శివ పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన రోజా

నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా జగనన్న నన్ను నిలబెట్టడం నాకు ఎంతో సంతోషాన్నిచ్చిందని మంత్రి రోజా అన్నారు. జగనన్న ఆశీర్వాదంతో నగరి ఎమ్మెల్యే అభ్యర్థిగా మూడోసారి నామినేషన్ వేస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఆ భగవంతుని ఆశీస్సులు , జగనన్న ఆశీస్సులతో ఆశీస్సులతో నేను మంత్రిని అయ్యానని చెప్పారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com